జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 05 అక్టోబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 209 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , భాద్రపద మాసము , తిథి: షష్టి - 10:17:05 వరకు నక్షత్రంమృగశిర - 26:55:46 వరకు కరణంవణిజ - 10:17:05 వరకు, విష్టి - 21:08:34 వరకు పక్షంకృష్ణ యోగంవ్యతీపాత - 18:17:27 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## చిన్నారులపై 46% పెరిగిన సైబర్ నేరాలు

**దేశంలో చిన్నారులపై పెరుగుతున్న నేరాల సంఖ్య కేంద్ర న్యాయశాఖ కార్యదర్శి నీరజ్‌వర్మ వెల్లడి**

దేశంలో నేరాల సంఖ్య క్రమంగా తగ్గుతున్నప్పటికీ చిన్నారులపై జరుగుతున్న నేరాలు పెరుగుతున్నాయని కేంద్ర న్యాయశాఖ కార్యదర్శి నీరజ్‌వర్మ ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారుల భద్రతకు సంబంధించిన మిగతా 2లో..

## తెలంగాణలో బార్లు బంద్..

నేటి నుంచి సమ్మెకు పిలుపు!

నేటినుండి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బార్లు, రెస్టారెంట్లు మూతపడనున్నట్లు అసోసియేషన్ ఆదివారం ప్రకటించింది. ప్రభుత్వం విధించతలపెట్టిన ఈ కొత్త పన్ను కారణంగా ఇప్పటికే నష్టాల్లో ఉన్న వ్యాపారాలు మరింత కుదేలవుతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ స్టేట్ బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ తెలిపిన వివరాల మిగతా 2లో..



# నేను చావుకు భయపడలేదు

## విమానాన్ని కూల్చడమే నా లక్ష్యం..

## ఫ్లైదుబాయ్ నిందితుడి వాంగ్మూలం!

దుబాయ్ నుంచి ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్ వెళ్తున్న ఫ్లైదుబాయ్ విమానంలో భారత కెప్టెన్ స్మిత్ మచ్చార్‌పై అత్యవసర గొడ్డలితో దాడి చేసిన ఒమన్ కో-పైలట్ హమామ్ అల్ హమ్మామి దర్యాప్తు అధికారుల ఎదుట సంచలన నిజాలు వెల్లడించాడు. 170 మందికి పైగా ప్రయాణికులు ఉన్న విమానాన్ని ఉద్దేశపూర్వకంగా నేలకేసి కూల్చివేయడమే తన ప్రధాన లక్ష్యమని, చావుకు తాను ఎంతమాత్రం భయపడనని అతడు స్పష్టం చేశాడు. సౌదీ దర్యాప్తు బృందాల విచారణలో ఈ విషయాలు బయటకు మిగతా 2లో..

## నమాజ్ చేసుకుంటానని లేచాడు

### వెనుక నుంచి గొడ్డలితో దాడిచేసాడు

### విమాన ఘటనపై స్మిత్ మచ్చర్ వెల్లడి

ఫ్లైదుబాయ్ విమానం ఫ్లీ1073లో కో పైలట్ చేసిన దాడి ఘటనలో విచారణ జరిగే కొద్ది షాకింగ్ విషయాలు బయటపడుతున్నాయి. కో పైలట్ హమామ్ అల్-హమామి విమానాన్ని కూల్చివేయాలని చూశాడని విచారణలో వెల్లడైంది. మరోవైపు పైలట్ స్మిత్ మచ్చర్ సైతం అసలేం జరిగిందో తెలిపారు. తాను నమాజ్ చేసుకుంటానని చెప్పి లేచిన హమామ్ అల్ హమామి.. వెనుక నుంచి గొడ్డలితో దాడి చేసి ఒక్కసారిగా రక్తపాతం సృష్టించాడని స్మిత్ మచ్చర్ చెప్పడం హాట్ టాపిక్‌గా మారింది. సెప్టెంబర్ 30న ఫ్లైదుబాయ్ విమానం టేకాఫ్ అయిన మిగతా 12లో..

## భూవిలువ ఆధారిత ఆస్తిపన్ను

### అమల్లోకి క్యూఆర్-2026 చట్టం..

### మూడు కార్పొరేషన్లలో కొత్త ఆస్తిపన్ను

### ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ




మూడు కార్పొరేషన్లలో ఏకరూప పాలనకు ఉద్దేశించిన క్యూఆర్-2026 చట్టం అమల్లోకి వచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి, సైబరాబాద్ నగరపాలక సంస్థల్లో ఆస్తిపన్ను విధానంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఇకపై భూవిలువ ఆధారంగా ఆస్తిపన్ను మదింపు చేసే విధానం అమల్లోకి రానుంది. శనివారం సీఎంసీ కమిషనర్ జి.సృజన భూవిలువ ఆధారిత ఆస్తిపన్ను విధానానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. మూడు కార్పొరేషన్లలో పన్ను మదింపు విధానం ఏకరూపంగా ఉండేలా నూతన నిబంధనలు మిగతా 2లో..



# ఏంటి 'సర్' ఇదీ?

## నిబంధనలకు విరుద్ధంగా ఓట్ల తొలగింపు!

### సర్ లో బయటపడుతున్న అక్రమాలు

### కారణం లేకుండానే 2 లక్షల నోటీసులు!!

### ఫారం-7పై రేకెత్తిస్తున్న అనుమానాలు!!

**రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఫారం-6 దరఖాస్తులు వస్తాయని ఎదురు చూస్తున్న తరుణంలో మరో కొత్త సమస్య ఎదురైంది. అనేక ప్రాంతాల్లో ఓటర్ల జాబితాలో వివిధ వ్యక్తుల పేర్లు తొలగించాలంటూ దరఖాస్తులు వస్తుండటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సర్ లో భాగంగా రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ఎవరి పేర్లు తొలగించాలో పేర్కొంటూ ప్రింటెడ్ ఫారం-7 పత్రాలు లభించడం చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్ పరిధిలోని ముషీరాబాద్ నియోజకవర్గంలోని పోలింగ్ బూత్ పరిధిలో మూడు రోజుల కిందట ఈ పత్రాలు లభించాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల విభాగం నేతలు ఫిర్యాదు చేశారు.**

దేశవ్యాప్తంగా కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియ పై విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ ఒక్కొక్కటిగా ఇందులో అక్రమాలు బయటపడుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఎస్ఐఆర్ లో చేసిన పనులు ఒక్కో రాష్ట్రంలో వెలుగులోకి వస్తున్నాయి. ఇందులో భాగంగా తెలంగాణలోనూ ఎస్ఐఆర్ ప్రక్రియలో జారీ చేసిన 2 లక్షలకు పైగా నోటీసుల్లో ఎలాంటి కారణం పేర్కొనలేదని తాజాగా ఓ అధ్యయనం బయటపెట్టింది. తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ సందర్భంగా వ్యత్యాసాలు ఉన్నాయంటూ ఓటర్లకు జారీ చేసిన నోటీసులపై సబర్ ఇన్‌స్టిట్యూట్ , కాన్‌స్టిట్యూషనల్ గార్డియన్స్ ఫోరమ్ ఎన్నికల డేటా విశ్లేషణ నిర్వహించాయి. ఇందులో 2,01,249 మంది ఓటర్లకు జారీ చేసిన నోటీసులలో వ్యత్యాసానికి గల కారణం ఏదీ చెప్పకుండా నోటీసులో ఖాళీగా వదిలేసినట్లు తేలింది. ఇందులో రాష్ట్రంలో మొత్తం 92.85 లక్షల వ్యత్యాస నోటీసులను పరిశీలించారు. వీటిలో అత్యధిక సంఖ్యలో గత ఎస్ఐఆర్ తో అనుసంధానించబడనివే ఉన్నాయి. ఇలాంటివి 32.37 లక్షల నోటీసులు ఉండగా.. మరో 25.97 లక్షల నోటీసులు తల్లిదండ్రుల పేర్లలోని వ్యత్యాసాలకు సంబంధించినవి ఉన్నాయి. ఓటర్ల సొంత పేర్లలోని వ్యత్యాసాలకు మిగతా 2లో..

## ఓట్ల తొలగింపు రాజ్యాంగంపై దాడే..

**ఓటు హక్కును తొలగించడం అంటే ఆత్మను తీసేయడమే..**

**సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ భుయాన్ సంచలన వ్యాఖ్యలు**

**కోట్లాది మందిని ఓటుకు దూరం చేయడంపై అభ్యంతరం**

దేశంలో కోట్లాది మంది పౌరులను ఓటు హక్కుకు దూరం చేసే ఏ ప్రక్రియ అయినా రాజ్యాంగ విరుద్ధమేనని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలు పౌరులను సొంత దేశంలోనే ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చడమేనని, ఇది రాజ్యాంగంపై నేరుగా దాడి చేయడమేనని తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఎంతటి కారణాలు చూపినా ఇలాంటి చర్యలను సమర్థించలేమని అన్నారు. హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో ఆదివారం జరిగిన 19వ జస్టిస్ బోధ్‌రాజ్ సావ్నీ స్మారక మూట్ కోర్టు పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశంలో పౌరులందరికీ ఓటు హక్కు ఉండాలని రాజ్యాంగం స్పష్టంగా చెబుతోందని గుర్తుచేశారు. ఓటు హక్కు ఉన్నవారు, లేనివారు అంటూ పౌరులను రెండు వర్గాలుగా విభజించడానికి రాజ్యాంగం అంగీకరించదని పేర్కొన్నారు. కోట్లాది మందిని ఓటు హక్కుకు దూరం చేసే ప్రక్రియ రాజ్యాంగంలోని 14వ అధికరణం కల్పించిన సమానత్వ హక్కును, 326వ అధికరణం నిర్దేశించిన మిగతా 2లో..

## 5 రాష్ట్రాలకు ప్రత్యేక బృందాలు..!

**కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం**

కేంద్ర ఎన్నికల సంఘంలో ఎస్ఐఆర్ విషయంలో తలెత్తిన విభేదాలు ఓవైపు, కేంద్రం మూడేళ్ల క్రితం తెచ్చిన ఎన్నికల కమిషనర్ల నియామకంపై సుప్రీంకోర్టు విచారణ మరోవైపు, సీఈసీ రాజీనామా చేయాలన్న డిమాండ్లతో ఢిల్లీ, ముంబైలో ఆందోళనలు ఇంకోవైపు కొనసాగుతున్న వేళ ఈసీ కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో ఎన్నికలు జరగబోయే ఐదు రాష్ట్రాలకు ఈసీ బృందాల్ని మిగతా 2లో..

## భూమి కోసం ఆగిన పేద గుండె..!

- అధికారుల నిర్లక్షానికి రైతు నిండు ప్రాణం బలి
- నాడు రికార్డులో ఉన్న భూమి నేడు రికార్డుల్లో కనిపించని వైనం
- రికార్డుల్లో కనిపించకపోవడంతో పలిగిన రైతన్న గుండె
- షాబాద్ మండల పరిధిలో చోటుచేసుకున్న విషాద ఘటన
- రైతులు చనిపోతున్నా పట్టించుకోని అధికారులు



షాబాద్ అక్టోబర్ 4 ( ప్రజా జ్యోతి ) షాబాద్ మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడ గ్రామంలో విషాద ఘటన చోటు చేసుకుంది బుడగ జంగం (ఎస్టి బిచ్చగాడు) కుటుంబానికి చెందిన వారణాసి యాదయ్య(50) శనివారం రాత్రి భోజనం చేసిన అనంతరం భూమి గురించి మాట్లాడి పడుకున్న తర్వాత అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. యాదయ్య మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల వివరాల ప్రకారం.. యాదయ్య తండ్రి పేరుపై సర్వే నంబర్ 483లో నాలుగు ఎకరాల ప్రభుత్వ (లావని) భూమి ఉన్నట్లు తెలిపారు. ఈ యొక్క భూమిని ప్రభుత్వం తీసుకోవడం జరిగింది . మిగతా 12లో..

# తెలంగాణకు బీసీనే సీఎం

- రేవంత్, రాహుల్ మద్దతిస్తారు
- అన్ని కులాల మద్దతుతో పోరాడతాం
- టీపీసీ చీఫ్ సంచలన వ్యాఖ్యలు



కేంద్రంలోని మోదీ ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ శంషాబాద్‌లో ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి అవుతారని, అందుకు తమ నాయకులు రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ మద్దతు ఇస్తారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు, బీసీల గురించి ఇంత గట్టిగా మాట్లాడుతున్నామంటే అందుకు రాహుల్ గాంధీ కారణమని ఆయన

## కేబీఆర్ పార్కు స్టీల్ బ్రిడ్జీల ప్రాజెక్టు రద్దు..

**1,090 కోట్లతో ప్రాజెక్టు పనులను జీహెచ్ఎంసీ రద్దు**

**పంజాగుట్ట- జూబ్లీ చెక్‌పోస్టు ఎలివేటెడ్ కారిడార్‌కు ఆమోదం**



హైదరాబాద్: నగరంలో రద్దీగా ఉండే జంక్షన్లలో ఒకటైన కాసు బ్రహ్మానందరెడ్డి పార్కు చుట్టూ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన నిర్మాణ పనులు రద్దయ్యాయి. కేబీఆర్ పార్కు చుట్టూ 7 జంక్షన్లలో రూ.1,090 కోట్ల అంచనా వ్యయంతో రెండు ప్యాకేజీలుగా చేపట్టిన స్టీలు బ్రిడ్జీలు, అండర్‌పాస్‌ల నిర్మాణ పనులు నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం చేపట్టిన నిర్మాణ పనుల కారణంగా అధికారులు నెల రోజుల కిందటే వాహనదారుల కోసం వన్ వే విధానాన్ని అమల్లోకి తెచ్చారు. రూట్లపై అవగాహన లేక రెండు, మూడు రోజులు ఇబ్బంది పడినప్పటికీ, ఆ తరువాత ఈ జంక్షన్ల సిగ్నళ్ల వద్ద వెయిటింగ్ లేకుండా ట్రాఫిక్ సాఫీగా సాగిపోతోందని తెలిసిందే. మిగతా 2లో..



# ఎస్ఎల్‌బీసీలో క్లిష్ట దశను దాటాం

**షియర్‌జోన్‌ను దాటి తవ్వకాలు జరుగుతున్నాయి**

**2028 నాటికి పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధం**

**టన్నెల్‌లో ఇప్పటి వరకు 79 శాతం పనులు**

**2028 జూన్ నాటికి నీటి సరఫరా లక్ష్యం పెట్టుకున్నాం**

**ఎస్ఎల్‌బీసీ పురోగతిపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో కీలక ముందడుగు పడిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రమాదకరమైన షియర్‌జోన్‌ను దాటి తవ్వకాలు ముందుకు సాగుతున్నాయని చెప్పారు. గత ఐదు నుంచి ఆరు నెలల్లో సుమారు 700 మీటర్ల మేర పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. ఎస్ఎల్ బీసీ పనులపై అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష నిర్వహించారు. 43.968 కిలోమీటర్ల ప్రధాన టన్నెల్‌లో ఇప్పటివరకు 79 శాతం పనులు పూర్తికాగా మరో 9.1 కిలోమీటర్ల తవ్వకాలు మిగిలి ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ప్రస్తుతం రోజుకు 7 నుంచి 7.5 మీటర్ల మేర పనులు జరుగుతున్నాయని, అదనపు డ్రిల్లింగ్ బూమర్, ఎలక్ట్రిక్ లోడర్లు, ఆధునిక ఎక్స్‌కవేటర్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. మిగతా 12లో..

## ఆందోళనలతో అట్టుడుకుతున్న ఢిల్లీ..!

**బ్యారికేడ్ల ధ్వంసం.. అక్రమ అరెస్టులు**

దేశ రాజధాని ఢిల్లీ ఆందోళనలతో అట్టుడుకుతోంది. ఎస్ఐఆర్ లో అక్రమాలకు కారణమైన సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ఢిల్లీని ముట్టడిస్తున్నాయి. ఓవైపు ముంబైలో కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళనలు మిగతా 2లో..

# సంపాదకీయం

## గ్రామీణ ప్రాంతాల్లో తీవ్ర ప్రతికూల ప్రభావం

నేటి పరిస్థితిల్లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మందగమనం దిశగా పయనిస్తుండానే చెప్పాలి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటిగా ప్రశంసలు అందుకున్న తెలంగాణ, నేడు ఆదాయ వృద్ధిలో ఆందోళనకరమైన మందగమనాన్ని చవిచూస్తున్నది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత తొమ్మిదిన్నరేండ్ల కొనసాగిన బలమైన ఆర్థిక విస్తరణ తర్వాత, 2023-24 అనంతర కాలంలో రాష్ట్ర ఆదాయ వృద్ధి తిరోగమిస్తున్నది. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. అందులో అస్థిరమైన బడ్జెట్ నిర్వహణ ప్రధానమైనది. ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాల్సిన భారీ ప్రాజెక్టులు పూర్తి కాలేదు, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోలేదు. ఆర్థిక వృద్ధిలో మందగమనం కేవలం అంకెల్లో కనిపించే తగ్గుదల మాత్రమే కాదు, పెట్టుబడికి- దాని ఫలితానికి మధ్య, ఖర్చుకు-ఉత్పాదకతకు మధ్య ఏర్పడిన లోతైన అగాధాన్ని ప్రతిబింబిస్తున్నది. 2014లో రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి 2023 వరకు తెలంగాణ ఆర్థిక ప్రస్థానం ఆశావహ వాతావరణంలో వేగవంతమైన విస్తరణతో ముందుకు సాగింది. రాష్ట్ర ఆదాయం ఏటేటా రెండంకెల స్థాయిలో పెరిగింది. 2021లో ఇది గరిష్ఠంగా 27.6 శాతానికి చేరుకున్నది. సాగునీరు, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. దీంతో రాష్ట్రం వేగవంతమైన అభివృద్ధిని సాధించింది. ముఖ్యంగా కాళేశ్వరం ఎత్తిపోతల పథకం, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ వంటి ప్రాజెక్టులు గేమ్ చేంజర్లుగా నిలిచాయి. లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించడం, వ్యవసాయాన్ని స్థిరీకరించడం, గ్రామీణ సౌభాగ్యానికి ఆసరాగా నిలువడం ప్రభుత్వ లక్ష్యాలుగా ఉన్నాయి. అదే సమయంలో హైదరాబాద్ ఫార్మాసిటీ, జహీరాబాద్ నిమ్జ్ వంటి పారిశ్రామిక కార్యక్రమాలు తెలంగాణను తయారీరంగ కేంద్రంగా నిలబెడుతాయనే విశ్వాసం సర్వత్రా నెలకొన్నది. 2022-23 నాటికి రాష్ట్రం రూ.5,994 కోట్ల రెవెన్యూ మిగులును నమోదు చేసింది. రాష్ట్ర రుణం-జీఎస్‌డీపీ నిష్పత్తి కూడా నిర్వహించదగిన స్థాయిలోనే ఉన్నది. ఆర్థికంగా రాష్ట్రంలో ఆశావహ వాతావరణం స్పష్టంగా కనిపించింది.తెలంగాణ సాగునీటి రంగంలో భారీ ఖర్చు చేయడం, అదే సమయంలో ప్రాజెక్టులు పూర్తిలో నిర్లక్ష్యం చేసిన పరిస్థితి స్పష్టంగా కనిపిస్తున్నది. 2023 మార్చి నాటికే అనేక ప్రాజెక్టులు నిర్మాణంలో చివరి దశకు చేరుకున్నాయి. మొత్తం 20 ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు ఇంకా పూర్తి కావాల్సి ఉండింది. వీటి మొత్తం అంచనా వ్యయం రూ.1.02 లక్షల కోట్ల నుంచి రూ.2.06 లక్షల కోట్లకు పెరిగింది. వీటిపై ఇప్పటికే రూ.1.73 లక్షల కోట్లు ఖర్చు అయింది. వీటిలో దాదాపు అన్నీ తుదిదశలోనే ఉన్నాయి. ఈ నిర్లక్ష్య ప్రభావం తీవ్రంగా కనిపిస్తున్నది. పెరిగిన వ్యయాలు రుణసేవల ప్రాధాన్యతను పెంచాయి. ప్రయోజనాలు ఆలస్యం కావడంతో సాగునీటి విస్తీర్ణం, వ్యవసాయ ఉత్పత్తి పెరుగలేదు. గ్రామీణ ప్రాంతాల్లో తీవ్ర ప్రతికూల ప్రభావం పడింది. మొత్తంగా సాగునీటి రంగం భారీ పెట్టుబడులను వినియోగించుకున్నది. కానీ పెట్టుబడిపై రాబడులు రావాల్సిన చివరి దశలో ప్రాజెక్టులు నిలిచిపోయాయి. పూర్తికాని మూలధన నిర్మాణం ద్వారా ఆర్థిక వనరులు వృథా కావడానికి ఇదొక స్పష్టమైన ఉదాహరణగా చెప్పవచ్చు. ఒకవేళ 2023 తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి ఉంటే, దాదాపు రూ.30,000-40,000 కోట్ల అదనపు ఆర్థిక వ్యయంతో చాలా ప్రధానమైన ప్రాజెక్టులు 2027-28 నాటికి పూర్తయ్యేవి. ప్రాజెక్టులు పూర్తయి ఉంటే లక్షలాది ఎకరాలకు సాగునీటి సామర్థ్యం అందుబాటులోకి వచ్చేది. వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, జీఎస్టీ ఆదాయ పెరుగుదల మునుపటి క్రమంలో ఉండేది. తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతం లభించేది. 2023 తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రాధాన్యత ఇచ్చి ఉంటే, 2027-28 నాటికి తెలంగాణ ఆర్థిక పరిస్థితిలో కీలక మలుపు కనిపించేది. ఆర్థిక వృద్ధికి సాగునీరు ప్రధాన కారణంగా నిలిచేది. కానీ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయడంలో ప్రభుత్వ తీవ్ర నిర్లక్ష్యం ఆర్థికంగా నష్టాలను కలిగించింది. ఏదేమైనా అన్ని విధాలుగా పుంజుకొని రాష్ట్రం ఆర్థికంగా బలపడాలని నిపుణులు భావిస్తున్నారు.

# ఏంటి 'సర్' ఇదీ?

మొదటిపేజీ తరువాయి..

సంబంధించి మరో 11.14 లక్షల నోటీసులు జారీ అయ్యాయి. హైదరాబాద్ సరిహద్దు నియోజకవర్గాలైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లలో 66.6% మందికి నోటీసులు అందగా, ఆ తర్వాతి స్థానాల్లో కూకట్‌పల్లి (65.4%), ఉప్పల్ (57%), మేడ్చల్ (56%), శేరిలింగంపల్లి (55.8%) ఉన్నాయి. అలాగే ముస్లిం ఓటర్లకు సంబంధించిన నోటీసులు 14.16% (అంటే 13.14 లక్షలు) ఉన్నాయి. బహదూర్‌పుర, చంద్రాయణగుట్ట, కార్వాన్ , యాకుత్‌పుర వంటి హైదరాబాద్‌లోని నియోజకవర్గాల్లో వీరి వాటా ఎక్కువగా ఉంది. బహదూర్‌పురలో నోటీసులలో ముస్లింల పేర్లు 85.18% ఉండగా, చంద్రాయణగుట్టలో 71.15%, కార్వాన్‌లో 54.56%, యాకుత్‌పురలో 61.16% ఉన్నాయి. ఈ నోటీసులలో పేర్కొన్న కారణాలు భిన్నంగా ఉన్నాయి. గత ఎస్ఐఆర్ తో లింక్ కాని ఓటర్లు, తల్లిదండ్రుల పేర్లలో వ్యత్యాసాలు, సొంత పేర్లలో వ్యత్యాసాలు, తల్లిదండ్రులు-పిల్లల మధ్య వయస్సు వ్యత్యాసాలు, సోదరులు, సోదరీమణుల మధ్య తొమ్మిది నెలల కంటే తక్కువ వయస్సు అంతరం ఉండటం వంటి



కారణాలున్నాయి. ఆరుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న సందర్భాల్లో కూడా నోటీసులు జారీ చేశారు. ఈ విభాగంలో జారీ అయిన నోటీసులలో 50.5% ముస్లిం పేర్లకు సంబంధించినవే ఉన్నాయని న్యూస్ మినిట్ పేర్కొంది.

# ఓట్ల తొలగింపు రాజ్యాంగంపై దాడే..

మొదటిపేజీ తరువాయి..

సార్వత్రిక వయోజన ఓటు హక్కును ఉల్లంఘించడమేనని జస్టిస్ భుయాన్ అన్నారు. రాజ్యాంగానికి మించిన వారు ఎవరూ లేరని, ఇలాంటి చర్యలను ఏ అధికార సంస్థ చేపట్టలేదని, ఏ న్యాయస్థానమూ సమర్థించలేదని స్పష్టం చేశారు. ఓటు హక్కు అనేది దేశ స్వాతంత్ర్య పోరాటంతో ముడిపడిన హక్కు అని ఆయన గుర్తుచేశారు. ఇది రాజ్యాంగ మౌలిక స్వరూపంలో భాగమని, 326వ అధికరణాన్ని ఏమాత్రం మార్చడానికి వీల్లేదని పేర్కొన్నారు. మరణించిన ఓటరు మినహా, మరే ఇతర వ్యక్తి పేరునైనా ఓటర్ల జాబితా నుంచి తొలగించే ముందు నోటీసు ఇవ్వాలని, తన వాదన వినిపించే అవకాశం కల్పించాలని స్పష్టం చేశారు. పౌరసత్వం నుంచి ఓటు హక్కును వేరు చేయడం శరీరం నుంచి ఆత్మను తీసివేయడంతో సమానమని వ్యాఖ్యానించారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భారీగా పేర్లు తొలగిస్తున్నారన్న వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో జస్టిస్ భుయాన్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ అంశంపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు కూడా విచారణలో ఉన్నాయి.

# 5 రాష్ట్రాలకు ప్రత్యేక బృందాలు..!

మొదటిపేజీ తరువాయి..

పంపాలని నిర్ణయించింది. దీంతో ఆయా బృందాలకు నిరసన సెగ తప్పేలా లేదు. ఓవైపు దేశవ్యాప్తంగా సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామాకు నిరసనలు పెరుగుతున్నా కేంద్ర ఎన్నికల సంఘం మాత్రం మౌనంగా తన పని తాను చేసుకుపోతోంది. ముఖ్యంగా 2027 అసెంబ్లీ ఎన్నికల సన్నాహాలను ఈసీ ముమ్మరం చేస్తోంది. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించేందుకు, డిప్యూటీ ఎన్నికల కమిషనర్ల నేతృత్వంలోని బృందాలు ఈ వారం నుంచే ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో పర్యటనలు ప్రారంభించనున్నాయి. ఇందులో ఓ బృందం ఈ వారం గోవాలోనూ, ఆ తర్వాతి వారం ఉత్తరాఖండ్‌లోనూ పర్యటించనుంది. రాబోయే వారాల్లో పంజాబ్, మణిపూర్‌లలో పర్యటనలు జరుగుతాయి. ఉత్తరప్రదేశ్‌లో కమిషన్ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదు. వచ్చే ఏడాది ఎన్నికలు జరిగే గోవా, మణిపూర్, పంజాబ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం చేపట్టిన సన్నాహక చర్యలలో భాగంగా ఈ పర్యటనలు జరుగుతున్నాయి. ఈ ఐదు రాష్ట్రాల్లో కలిపి మొత్తం 690 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. ఇందులో ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే 403 స్థానాలు ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ పదవీకాలం 2027 మే 22తో ముగుస్తుండగా, గోవా, మణిపూర్, పంజాబ్, ఉత్తరాఖండ్ అసెంబ్లీల పదవీకాలం 2027 మార్చిలో ముగుస్తుంది. ఎన్నికల చట్టం ప్రకారం ప్రస్తుత అసెంబ్లీ పదవీకాలం ముగియడానికి ఆరు నెలల ముందు నుండే ఎన్నికల సంఘం అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించవచ్చు.దీంతో ఈసీ క్షేత్రస్థాయిలో సన్నాహాలు చేసుకుంటోంది. మరోవైపు సీఈసీ రాజీనామా చేయాల్సిన పరిస్థితులు వస్తే ఏం జరుగుతుందనే దానిపై ఉత్కంఠ పెరుగుతోంది.

# తెలంగాణకు బీసీనే సీఎం

మొదటిపేజీ తరువాయి..

వ్యాఖ్యానించారు. మంత్రివర్గంలో బీసీల సంఖ్యను పెంచుతామని, ఎమ్మెల్యేల్లోనూ వాటా పెరుగుతుందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు."ఈ రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రి అయి తీరుతాడని ఘంటాపథంగా చెబుతున్నాను.. రాహుల్ గాంధీ, రేవంత్ బీసీల హక్కుల కోసం ఈ ధైర్యం రాహుల్ గాంధీ ఇచ్చింది.. మల్లికార్జున ఖర్గే ఇచ్చిన ధైర్యం.. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పార్టీ... ఒక కులానికో.. ఒక ప్రాంతానికో, ఒక వ్యక్తికో పరిమితమైన పార్టీ కాదు.. కాంగ్రెస్ పార్టీ ఓబీసీలను అక్కున చేర్చుకుంటుంది కాబట్టి అగ్రవర్ణాలు కూడా మద్దతు ఇస్తారనడానికి ఇక్కడ ఉన్న నాయకులే నిదర్శనం... అన్ని కులాల మద్దతుతోనే మాకు రావాల్సిన వాటా తీసుకుంటాం.. అవసరమైతే లాక్కుంటాం.." అని మహేష్ కుమార్ గౌడ అన్నారు. రాహుల్ గాంధీ తీసుకున్న నిర్ణయాన్ని.. రేవంత్ రెడ్డి సాకారం చేశారని అన్నారు. "పీవీ నరసింహారావు, మర్రి చెన్నారెడ్డిలాగే బీసీలకు న్యాయం చేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోవాలని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం పెట్టి, ఆమోదించి కేంద్రానికి పంపాం.. అసెంబ్లీలో బీజేపీ మద్దతు ఇచ్చింది.. కానీ, రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నారు.. వాళ్లు ప్రధాని మోదీ, అమిత్ షాలకు దగ్గరకు వెళ్లి తెలంగాణ ప్రభుత్వం ఓ గొప్ప కార్యక్రమం చేసింది.. కుల సర్వే దీనిని ఆమోదించండి అని చెప్పే ధైర్యం వీరికి లేదు.. బీజేపీ, బీఆర్ఎస్ మద్దతు ఇచ్చాయి.. కానీ, కేంద్రం ఆమోదించి ఉంటే యావత్తు దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా ఉండేది" అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# నేను చావుకు భయపడలేదు

మొదటిపేజీ తరువాయి..

వచ్చినట్లు ప్రముఖ అంతర్జాతీయ వార్తాసంస్థ వాల్ స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. తీవ్రవాద వెబ్‌సైట్లు వీక్షిస్తున్నాడనే కారణంతో గతంలోనే ఒమన్ ఎయిర్ సంస్థ ఇతడిని విధులనుంచి తప్పించింది. డీ-రాడికలైజేషన్ ప్రోగ్రామ్‌కు కూడా పంపించింది. అయినప్పటికీ ఇటువంటి తీవ్ర మానసిక స్థితి ఉన్న వ్యక్తి అంతర్జాతీయ విమానంలోకి ఎలా ప్రవేశించాడనేది ఇప్పుడు విమానయాన రంగంలో పెను కలకలం రేపుతోంది. సౌదీ అరేబియా గగనతలంలో విమానం ప్రయాణిస్తున్న సమయంలో కో-పైలట్ హమామ్ అత్యవసర గొడ్డలితో కెప్టెన్ స్మిత్ తలపై బలంగా దాడి చేశాడు. దాదాపు అర గంట పాటు విమానం ట్రాన్స్‌పాండర్‌ను ఆపివేశాడు. కంట్రోల్ ప్యానెల్‌ను ధ్వంసం చేస్తూ విమానాన్ని ఒక్కసారిగా కిందకు దించేశాడు. కేవలం 30 సెకన్లలోనే విమానం 16 వేల అడుగుల కిందకు పడిపోయింది. విమానంలోని ప్రయాణికులు హాహాకారాలు చేశారు. తీవ్ర రక్తస్రావం జరుగుతూ నేలపై పడిపోయిన భారత కెప్టెన్ స్మిత్ మచ్చార్ అసాధారణ ధైర్యం కనబరిచాడు. కాక్‌పిట్ డోర్ లాక్ తెరిచి సహాయం కోసం అరవడంతో సమీపంలో ఉన్న మహిళా ప్రయాణికురాలు చూసి కేకలు వేసింది. వెంటనే నలుగురు ప్రయాణికులు కాక్‌పిట్‌లోకి దూసుకెళ్లి హమామ్‌పై దాడి చేసి కంట్రోల్స్ నుంచి పక్కకు లాగేశారు. అనంతరం ఇయర్‌ఫోన్ కేబుల్స్‌తో అతడి చేతులు కట్టేసి బంధించారు. ఒక ప్రయాణికుడు గతంలో టీవీలో విమాన ప్రమాదాల డాక్యుమెంటరీలు చూసిన అనుభవంతో కంట్రోల్స్ పట్టుకుని విమానాన్ని నిలకడగా మార్చాడు. ఆ తర్వాత అదే విమానంలో ప్రయాణిస్తున్న మరో ఇద్దరు ఆఫ్-డ్యూటీ ఫ్లైదుబాయ్ పైలట్లు కాక్‌పిట్‌లోకి వచ్చి విమానాన్ని పూర్తిగా



ఆధీనంలోకి తీసుకున్నారు. అక్కడే ఉన్న ఒక డాక్టర్ గాయపడిన భారత కెప్టెన్‌కు ప్రథమ చికిత్స అందించారు. తీవ్ర గందరగోళం, అలజడి తర్వాత పైలట్లు విమానాన్ని దారి మళ్లించి సౌదీ అరేబియాలోని తబుక్ విమానాశ్రయంలో సురక్షితంగా దించారు. వెంటనే రంగంలోకి దిగిన సౌదీ భద్రతా సిబ్బంది నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. గాయపడిన కెప్టెన్ స్మిత్‌ను మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ప్రయాణికులు, సిబ్బంది సమయస్ఫూర్తి వల్ల పెను ఉగ్రవాద విమాన ప్రమాదం తృటిలో తప్పింది. హమామ్ గత సోషల్ మీడియా పోస్టులను పరిశీలిస్తే అతడిలోని విపరీతమైన మతోన్మాదం బయటపడింది. మహిళలు ఉద్యోగాలు చేయడాన్ని అతడు తీవ్రంగా వ్యతిరేకించాడు. దాడి జరిగిన రోజే మక్కా, మదీనా, జెరూసలేం మార్గాన్ని చూపుతూ, మరణం గురించి భయపడాల్సిన అవసరం లేదనే భావన ఉన్న అరబిక్ విప్లవ కవితను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. ఈ కుట్ర వెనుక ఇతర తీవ్రవాద సంస్థల హస్తంపై సమగ్ర విచారణ జరుగుతోంది.

# భూవిలువ ఆధారిత ఆస్తిపన్ను

మొదటిపేజీ తరువాయి..

రూపొందించినట్లు తెలిపారు. పన్ను విధానంలో మార్పుల కారణంగా పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడకుండా ప్రభుత్వం ప్రత్యేక రాయితీ కల్పించినట్లు పేర్కొన్నారు. ఇంటి నిర్మాణ విస్తీర్ణం 375 చదరపు అడుగుల్లోపు ఉన్న ఇళ్ల యజమానులు ఏడాదికి కేవలం రూ.101 ఆస్తిపన్ను చెల్లిస్తే సరిపోతుందని కమిషనర్ స్పష్టం చేశారు. గతంలో అమల్లో ఉన్న ఎర్లీబర్డ్ రాయితీని కూడా కొనసాగించనున్నట్లు తెలిపారు. చిన్న ఇళ్ల యజమానులకు కొత్త విధానం వల్ల ఇబ్బందులు తలెత్తకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం కొత్తగా పన్ను మదింపు చేయించుకునే ఆస్తులకు మాత్రమే భూవిలువ ఆధారిత విధానం వర్తించనుంది. రిజిస్ట్రేషన్ల శాఖ నిర్ణయించిన భూవిలువను ప్రాతిపదికగా తీసుకుని పన్నును మదింపు చేస్తారు. నివాస భవనాలకు 0.15 శాతం, నివాసేతర భవనాలకు 0.75 శాతం, ఖాళీ స్థలాలకు 0.5 శాతం చొప్పున ఆస్తిపన్ను విధించనున్నారు.ఇప్పటికే ఉన్న పాత భవనాల విషయంలో మాత్రం మార్పు దశలవారీగా అమలు కానుంది. ప్రస్తుతం వార్షిక విలువ ఆధారంగా ఉన్న పాత భవనాల ఆస్తిపన్నును భూవిలువ ఆధారిత విధానానికి మార్చే ప్రక్రియను కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభించనున్నారు. అంటే 2027 ఏప్రిల్ 1 నుంచి మూడు కార్పొరేషన్ల పరిధిలోని పాత భవనాలకు కూడా కొత్త విధానం ప్రకారం ఆస్తిపన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఈ మార్పుతో పాత జీహెచ్ఎంసీ పరిధిలోని కొన్ని నిర్మాణాల ఆస్తిపన్ను స్వల్పంగా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అదే సమయంలో అనధికారిక నిర్మాణాలపై కఠిన చర్యలకు నిబంధనలు తీసుకొచ్చారు. ఆయా భవనాల ఆస్తిపన్నుపై 25 శాతం నుంచి గరిష్ఠంగా 300 శాతం వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది.

కొత్తగా ఆస్తిపన్ను మదింపు చేసుకునే వారి కోసం ఆన్‌లైన్ సెల్ఫ్ అసెస్‌మెంట్ సదుపాయాన్ని కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. సంబంధిత కార్పొరేషన్ల వెబ్‌సైట్లతో పాటు మైక్యూర్ మొబైల్ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. దీంతో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఆస్తి వివరాలను ఆన్‌లైన్‌లో సమర్పించుకునే వెసులుబాటు కలగనుంది. ఇదే సమయంలో ఇంటింటి చెత్త సేకరణకు సంబంధించిన రుసుములోనూ మార్పు తీసుకురానున్నారు. ప్రస్తుతం ప్రజలు నెలవారీగా చెల్లిస్తున్న చెత్త రుసుమును త్వరలో ఆస్తిపన్నుతో కలిపి ఏడాదికోసారి వసూలు చేసే విధానం అమల్లోకి తీసుకురానున్నట్లు సీఎంసీ కమిషనర్ సృజన తెలిపారు. దీంతో ఆస్తిపన్ను, చెత్త రుసుము వసూళ్లలో ఒకే విధమైన వ్యవస్థ ఏర్పడనుంది. క్యూఆర్-2026 ద్వారా మూడు కార్పొరేషన్లలో పన్ను మదింపు, వసూళ్ల విధానాలను ఏకరీతిలోకి తీసుకురావడంతో పాటు ఆన్‌లైన్ సేవలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. పాత, కొత్త భవనాలకు నూతన విధానం వర్తించే క్రమంలో ఆస్తి యజమానులకు అవగాహన కల్పించడంపైనా అధికారులు దృష్టి పెట్టనున్నారు.




# కేబీఆర్ పార్కు స్టీల్ బ్రిడ్జీల ప్రాజెక్టు రద్దు..

మొదటిపేజీ తరువాయి..

ఈ వన్ వే విధానం ద్వారా వాహనదారులకు ట్రాఫిక్ సమస్య పరిష్కారం కావడంతో ప్రభుత్వం దీనిపై పునరాలోచించింది. ఈ క్రమంలో వందల కోట్లు ఖర్చు చేసి ఆ నిర్మాణాలు చేపట్టడం వృథా అని ప్రభుత్వం భావించింది. ఈ మేరకు ఇంజినీరింగ్ విభాగం రూపొందించిన ప్రాజెక్టు రద్దు తీర్మానాన్ని జీహెచ్ఎంసీ స్థాయీ సంఘం ఆమోదించింది. బల్దియా ప్రధాన కార్యాలయంలో శనివారం ప్రత్యేక అధికారి, పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ అధ్యక్షతన, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ భాగస్వామ్యంతో జరిగిన స్థాయీ సంఘం సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. జూబ్లీ చెక్‌పోస్టు, కేబీఆర్ పార్కు మెయిన్ గేట్, ముగ్గా జంక్షన్, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ సహా ఇతర జంక్షన్లు, చౌరస్తాలలో చేపట్టిన పనుల



రద్దుతో పాటు, ఈ ప్రాజెక్టు కాంట్రాక్టు పొందిన కేఎన్ఆర్, 'మేఘా' సంస్థలతో చేసుకున్న ఒప్పందాల రద్దుకు కూడా కమిటీ ఆమోదముద్ర వేసింది. పంజాగుట్ట నుంచి ఐటీ హబ్ అయిన హైటెక్‌సిటీకి వెళ్లే వాహనదారుల కోసం ట్రాఫిక్ సిగ్నళ్లు లేని సిగ్నల్-ఫ్రీ రహదారి వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా పంజాగుట్ట ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ నుంచి జూబ్లీ చెక్‌పోస్టు మెట్రో స్టేషన్ రోడ్డును (జూబ్లీహిల్స్ రోడ్డు నెం.36) కలుపుతూ 4 కిలోమీటర్ల పొడవునా 6 లైన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి స్థాయీ సంఘం మొగ్గు చూపింది. ఈ ప్రాజెక్టు ప్రాథమిక అంచనా ప్రకారం, బంజారాహిల్స్ రోడ్డు నెం.3లోని ముఫకంజా కాలేజీ వద్ద వాహనదారులు ఈ కారిడార్ ఎక్కితే నేరుగా జూబ్లీ చెక్‌పోస్టు మెట్రో స్టేషన్ వరకు చేరుకోవచ్చు. అదే విధంగా ఐటీ కారిడార్ నుంచి వచ్చే వాహనదారులు జూబ్లీ చెక్‌పోస్టు వద్ద ఎలివేటెడ్ కారిడార్ ఎక్కితే మధ్యలో ఎలాంటి సిగ్నల్స్, ట్రాఫిక్ సమస్య లేకుండా ముఫకంజా కాలేజీ వద్ద కిందకు దిగుతాయని అధికారులు పేర్కొన్నారు. మరోవైపు బంజారాహిల్స్ రోడ్డు నెం.1 వైపు వెళ్లే వాహనాల కోసం ఎలివేటెడ్ కారిడార్ నుంచి జలగం వెంగళరావు పార్కు వరకు ప్రత్యేకంగా ఒక ర్యాంపును నిర్మించాలని భావిస్తున్నారు. ఇంజినీరింగ్ డిజైన్లు సిద్ధం చేయాలని, దాంతో ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం, పూర్తి వివరాలపై క్లారిటీ వస్తుంది. ఇతర సమగ్ర వివరాలపై స్పష్టత రానుంది. కాగా, ప్రస్తుతం చేపట్టిన కేబీఆర్ పార్కు స్టీల్ బ్రిడ్జీల ప్రాజెక్టు రద్దు కావడంతో, కొత్తగా నిర్మించ తలపెట్టినే ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ బాధ్యతను మేఘా సంస్థకు అప్పగించడానికి జీహెచ్ఎంసీ నిర్ణయం తీసుకుంది.

## హైదరాబాద్‌లో జర్నలిస్టులకు త్వరలో ఇళ్ల స్థలాలు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్‌లో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను త్వరలో పరిష్కరిస్తామని, తన హయాంలోనే ఖచ్చితంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీఇచ్చారు. ఆదివారం కొత్తగూడెం జిల్లా రేగళ్ల గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశానికి విచ్చేసిన మంత్రి పొంగులేటిని కొత్తగూడెంకు చెందిన జర్నలిస్టులు కలిశారు.తమకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేశారు. గతంలో రామవరం ముర్రేడు బ్రిడ్జి సమీపంలో జర్నలిస్టులకు 10 ఎకరాల స్థలాన్ని కేటాయించారని, కొన్ని అనివార్య కారణాల వల్ల స్థల కేటాయింపు అర్ధాంతరంగా నిలిచిపోయిందని పాత్రికేయులు గుర్తు చేశారు. దీనికి మంత్రి స్పందిస్తూ.. హైదరాబాద్‌తో పాటు స్థానిక జర్నలిస్టుల స్థలాల కేటాయింపు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# చిన్నారులపై 46% పెరిగిన సైబర్ నేరాలు

మొదటిపేజీ తరువాయి..

సైబర్ నేరాల నియంత్రణలో చట్టపరమైన, వ్యవస్థాగత లోపాలను తొలగించాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. 'క్రైమ్ ఇన్ ఇండియా-2024' నివేదిక ప్రకారం దేశంలో మొత్తం నేరాలు 10.8% తగ్గినప్పటికీ చిన్నారులపై జరుగుతున్న సైబర్ నేరాలు 46% పెరిగాయని వెల్లడించారు. వీటిలో బాలలపై లైంగిక వేధింపులకు సంబంధించిన కంటెంట్ (సీఎస్ఏఎం) కేసులే 89% ఉన్నాయని, పోక్సో చట్టం కింద నమోదైన కేసుల్లో 96.6% మంది నిందితులు బాధితులకు తెలిసినవారేనని తెలిపారు. ఈ చట్టంలోని 4, 6 సెక్షన్ల కింద నమోదైన కేసుల బాధితుల్లో 98% మంది బాలికలేనని, వీరిలో 16-18 ఏండ్ల వయసువారు 53% మంది ఉన్నారని వివరించారు.సైబర్ స్పేస్‌లో చిన్నారుల భద్రత, లైంగిక దోపిడీ నివారణ, బాలల రక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడం లాంటి అంశాలపై హైదరాబాద్‌లో 2 రోజులపాటు జాతీయ న్యాయసేవాధికార సంస్థ (నల్సా), తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సంయుక్తంగా నిర్వహించిన దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ సదస్సు ఆదివారం ముగిసింది. చివరి రోజు నీరజ్‌వర్మతోపాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ఉన్న 800 జిల్లాల్లో ప్రస్తుతం 441 చోట్ల మాత్రమే ప్రత్యేక సైబర్ పోలీస్ స్టేషన్లు పనిచేస్తున్నాయని నీరజ్‌వర్మ పేర్కొంటూ.. దేశంలోని ప్రతి జిల్లాలో కనీసం ఒక సైబర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం జాతీయ ప్రాధాన్యతగా ఉండాలని అభిప్రాయపడ్డారు. సైబర్ నేరాల్లో 66.4% కేసులు 5 రాష్ట్రాల్లోనే నమోదవుతున్నాయని, దేశంలోని మొత్తం సైబర్ పోలీస్ స్టేషన్లలో 67% ఆ రాష్ట్రాల్లోనే ఉన్నాయని తెలిపారు. నిజమైన చిన్నారులు లేకుండా కృత్రిమ మేధస్సు (ఏఐ), డీప్ ఫేక్ సాంకేతికతతో నకిలీ లైంగిక చిత్రాలను రూపొందించడం కొత్త ముప్పుగా పరిణమించిందని పేర్కొంటూ.. ఇలాంటి చిత్రాలను కూడా సీఎస్ఏఎం నిర్వచనంలో చేర్చాలని, తద్వారా నిందితులను శిక్షించేందుకు స్పష్టమైన నిబంధనలు రూపొందించాల్సిన అవసరం ఉన్నదని ఉద్ఘాటించారు.

# తెలంగాణలో బార్లు బంద్..

మొదటిపేజీ తరువాయి..

ప్రకారం.. ప్రభుత్వం ప్రతి బార్‌పై వార్షికంగా 8% నుంచి 20% వరకు ప్రివిలేజ్ సెస్ విధించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే తాము ఏటా రూ.33 లక్షల నుంచి రూ.56 లక్షల వరకు భారీగా లైసెన్స్ ఫీజులను ప్రభుత్వానికి చెల్లిస్తున్నామని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ గౌడ్ తెలిపారు. ఇప్పుడు ప్రతిపాదించిన సెస్ అమల్లోకి వస్తే ప్రతి బార్‌పై ఏడాదికి అదనంగా మరో రూ.30 లక్షల ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వైన్ షాపుల వద్ద శాశ్వత పర్మిట్ రూమ్‌లకు అనుమతి ఇవ్వడం, రాష్ట్రవ్యాప్తంగా విచ్చలవిడిగా అనధికారిక బెల్ట్ షాపులు పుట్టుకురావడం వల్ల తమ వ్యాపారం ఇప్పటికే తీవ్ర నష్టాల్లో కూరుకుపోయిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఇలాంటి గడ్డు పరిస్థితుల్లో ప్రివిలేజ్ సెస్ పేరిట అదనపు భారాన్ని మోపడం అన్యాయమని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని దామోదర్ గౌడ్ డిమాండ్ చేశారు.ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించే వరకు ఈ సమ్మెను కొనసాగిస్తామని, తెలంగాణవ్యాప్తంగా 1,200కు పైగా బార్ అండ్ రెస్టారెంట్లు ఈ బంద్‌లో పాల్గొంటాయని అసోసియేషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు. తమ నిరసనలో భాగంగా ఈ నెల 5వ తేదీన ఎక్సైజ్ శాఖ కార్యాలయం ఎదుట భారీ ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం స్పందించకపోతే ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయం వద్ద నిరసనలతో పాటు భవిష్యత్తులో నిరాహార దీక్షలకు దిగుతామని, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సంఘం నాయకులు హెచ్చరించారు.

## ఆందోళనలతో అట్టుడుకుతున్న ఢిల్లీ..!

మొదటిపేజీ తరువాయి..

కొనసాగుతుండగా.. అంతే స్థాయిలో ఢిల్లీలోనూ విపక్షాలు, విద్యార్థి సంఘాలు నిరసనలు తీవ్రతరం చేశాయి. ఇవాళ ముఖ్యంగా ఆదివారం కావడంతో భారీ ఎత్తున తరలివచ్చిన విపక్ష పార్టీలు, విద్యార్థులతో జంతర్ మంతర్, ఇండియా గేట్ వంటి ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. ఆందోళనకారుల్ని అదుపుచేసేందుకు పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేసినా ఫలించలేదు. సీఈసీ రాజీనామా కోరుతూ గాంధీ జయంతి రోజు ఢిల్లీలో ప్రారంభమైన నిరసనలు తీవ్ర స్థాయికి చేరాయి. ముఖ్యంగా రెండు రోజులుగా



పోలీసుల నిర్బంధాలు, అడ్డంకులతో ఆగ్రహంగా ఉన్న ఆందోళనకారులు ఇవాళ భారీగా తరలివచ్చారు. దీంతో ఢిల్లీలో నిరసనలు ఉద్రిక్తంగా మారాయి. నిరసనకారులు బారికేడ్లను బద్దలుకొట్టడం, అదుపులోకి తీసుకున్న వారిని తీసుకువెళ్తున్న బస్సులను అడ్డుకోవడం, జంతర్ మంతర్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించడం వంటివి చేశారు. ఈ నిరసనల్లో ఆప్ కార్యకర్తలు, దాని విద్యార్థి విభాగం ఏఎస్ఏపీ సభ్యులు, కాంగ్రెస్ విద్యార్థి విభాగంకార్యకర్తలు, ఉద్యమకారులు, ఇతర సంస్థల సభ్యులు పాల్గొన్నారు. దీంతో సెంట్రల్ ఢిల్లీ అంతటా ఢిల్లీ పోలీసులు, పారామిలిటరీ సిబ్బందిని భారీగా మోహరించారు. అయినా నిరసనకారులు ఇవేవీ లెక్కచేయకుండా రోడ్లపై హల్ చల్ చేశారు. నిరసన సందర్భంగా అదుపులోకి తీసుకున్న వారిని తీసుకువెళు్తన్న బస్సులను ఆప్ కార్యకర్తలు అడ్డుకున్నారు. దీంతో భద్రతా సిబ్బంది రంగంలోకి దిగి ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించేందుకు ప్రయత్నించారు. ఆ తర్వాత నిరసనకారులు బారికేడ్లను బద్దలుకొట్టి జంతర్ మంతర్ వైపు వెళ్లడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. నిరసనకారులను ముందుకు వెళ్లకుండా ఆపేందుకు భద్రతా సిబ్బంది తీవ్రంగా కష్టపడాల్సి వచ్చింది. చివరికి ఢిల్లీ పోలీసులు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌ను రంగంలోకి దించారు. ఇండియా గేట్ వద్ద జరిగిన నిరసన ప్రదర్శన సందర్భంగా, ఆప్ ఢిల్లీ యూనిట్ చీఫ్ సౌరభ్ భరద్వాజ్, ఎమ్మెల్యే సంజీవ్ ఝూతో కార్యకర్తలు అరెస్టయ్యారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఆడే గజేందర్

**– రూ.2 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత**





**నేరడిగొండ అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి) :** మండలంలోని సవర్గం గ్రామంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల మృతిచెందిన జాదవ్ అనిల్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం, అనారోగ్యంతో బాధపడుతున్న చౌహాన్ గులాబ్‌సింగ్‌ని కలసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా, గ్రామానికి చెందిన రాథోడ్ ఇందాల్ నాయక్ కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.2 లక్షల చెక్కును ఆడే గజేందర్ చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాదవ్ గోపి, మద్దెల వినోద్, జాదవ్ అనిల్, జాదవ్ చందు, మహేందర్, సురేష్, బీబీ చాంద్, ఇందల్ నాయక్, ధనరాజ్, ప్రవీణ్, షేక్ మౌలానా, ఎంబీ సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నా.. పత్తి సాగులో విత్తన ఎంపికే కీలకం!

**– టీఎం సోలంకి జై కుమార్**



**నేరడిగొండ, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి) :** పత్తి సాగులో నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవడం ద్వారా అధిక దిగుబడులతో పాటు రైతులకు మెరుగైన లాభాలు పొందే అవకాశం ఉంటుందని నూజివీడు సీడ్స్ టీఎం సోలంకి జై కుమార్ అన్నారు. ఆదివారం నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామంలో రైతు పెంట వెంకటరమణ సాగు చేసిన 'ప్రియా' పత్తి పంట చేనులో నూజివీడు సీడ్స్ ఆధ్వర్యంలో మెగా క్షేత్ర ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా టీఎం సోలంకి జై కుమార్ మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా, రైతులకు లాభదాయకంగా ఉండేలా 'ప్రియా' పత్తి విత్తన రకాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఈ రకంతో పెద్ద పరిమాణంలో కాయలు ఏర్పడటంతో పాటు గొలుసుకట్టు కాత, అధిక రోగ నిరోధక శక్తి కలిగి పంట ఆరోగ్యవంతంగా పెరుగుతుందని వివరించారు. పూత, కాత అధికంగా రావడం వల్ల తక్కువ పెట్టుబడితోనే రైతులు మెరుగైన దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు.అనంతరం రైతులు మాట్లాడుతూ.. నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తీసుకువచ్చి క్షేత్రస్థాయిలో ప్రదర్శన నిర్వహించడం ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్న నూజివీడు సీడ్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సీడ్స్ ఎంఓ మహేందర్, గ్రామ ఉపసర్పంచ్ ఆడేపు రవి, గడ్డం భీమ్‌రెడ్డి, బద్దం రమణారెడ్డి, బుస రిషికేష్, వి. పోతారెడ్డి, బి. శ్రీనివాస్, సుమిత్‌రెడ్డి, పి. మహేందర్, ఏ. రాజేందర్‌తో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతి వార్తా కథనానికి స్పందన.. కదిలిన యంత్రాంగం

**– 18వ వార్డులో బోర్ మోటార్ సమస్యకు పరిష్కార చర్యలు**


ప్రజాజ్యోతి
04 Oct 2026 - Page 12

పది రోజులుగా బోర్ బంద్.. తాగునీటికి తిప్పలు

18వ వార్డులో పనిచేయని పబ్లిక్ బోర్ మోటార్
నీటి కోసం ఇతర ప్రాంతాలకు పరుగులు
కొత్త మోటార్ ఏర్పాటు చేయాలని స్థానికుల డిమాండ్

ఆసిఫాబాద్, అక్టోబర్ 3 ప్రజా జ్యోతి ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో తాగునీటి సమస్య తీవ్రంగా మారింది. వార్డులోని పబ్లిక్ బోర్‌వెల్ మోటార్ గత పది రోజులుగా పనిచేయకపోవడంతో నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో తాగునీటితోపాటు ఇంటి అవసరాలకు నీటిని సమకూర్చుకునేందుకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. బోర్ మోటార్ పనిచేయకపోవడంతో నీటి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని వార్డు వాసులు తెలిపారు.

పదేళ్ల నాటి మోటార్

వార్డులో ప్రజల అవసరాల కోసం సుమారు పదేళ్ల క్రితం పబ్లిక్ బోర్‌వెల్‌ను ఏర్పాటు చేసి మోటార్‌ను అమర్చారు. అప్పటి నుంచి మోటార్ తరచూ మరమ్మతులకు గురవుతోందని స్థానికులు పేర్కొన్నారు. చిన్నపాటి సమస్యలు వచ్చినప్పుడల్లా మరమ్మతులు చేస్తూ వినియోగిస్తున్నారని, ప్రస్తుతం మోటార్ పనిచేయకపోవడంతో పది రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయిందని తెలిపారు.

అధికారుల దృష్టికి తీసుకెళ్లినా..

బోర్ మోటార్ పనిచేయని విషయాన్ని సంబంధిత మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు స్థానికులు చెప్పారు. సమస్య పరిష్కారం కోసం మున్సిపల్ కార్యాలయాన్ని పలుమార్లు సంప్రదించినట్లు తెలిపారు. అయితే ఇప్పటివరకు మోటార్ అందుబాటులోకి రాకపోవడంతో నీటి సమస్య కొనసాగుతోందన్నారు.

కొత్త మోటార్ ఏర్పాటు చేయాలి

పాత మోటార్ తరచూ మరమ్మతులకు గురవుతున్న నేపథ్యంలో కొత్త మోటార్ పంపును ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పాత మోటార్‌కు మరమ్మతులు చేసి తాత్కాలికంగా సమస్యను పరిష్కరించడం కంటే కొత్త మోటార్ ఏర్పాటు చేస్తే భవిష్యత్‌లో ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు.తాగునీరు అత్యవసర అవసరం కావడంతో అధికారులు వెంటనే స్పందించి, కొత్త మోటార్ ఏర్పాటు చేసే వరకు ప్రత్యామ్నాయంగా నీటి సరఫరా చేపట్టాలని కోరుతున్నారు. పది రోజులుగా కొనసాగుతున్న సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపి వార్డులో సాధారణ నీటి సరఫరాను పునరుద్ధరించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.




**ఆసిఫాబాద్ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యపై అధికారులు స్పందించారు. బోర్ మోటార్ పనిచేయక పది రోజులుగా స్థానికులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రజా జ్యోతిలో ప్రచురించిన కథనం అధికారుల దృష్టికి వెళ్లడంతో యంత్రాంగం కదిలింది. దీంతో సంబంధిత సిబ్బంది బోర్ వద్దకు చేరుకుని మోటార్ పరిస్థితిని పరిశీలించారు. మోటార్‌లో ఏర్పడిన సాంకేతిక సమస్యను గుర్తించి మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. మరమ్మతులతో సమస్య పరిష్కారం కాకపోతే కొత్త మోటార్‌ను ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలిస్తామని పేర్కొన్నారు. తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. బోర్ మోటార్ పనిచేయకపోవడంతో పది రోజులుగా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని 18వ వార్డు ప్రజలు తెలిపారు. తమ సమస్యను ప్రజా జ్యోతిలో ప్రచురించడంతో అధికారులు స్పందించి చర్యలు చేపట్టడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన ప్రజా జ్యోతికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. మోటార్ మరమ్మతులు త్వరగా పూర్తిచేసి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

### రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ

# ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత

**– 129 మంది లబ్ధిదారులకు 36 లక్షల 13వేల రూపాయలు – సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే**






**బాసర సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి) :** రాజకీయాలకతీతంగా ప్రతి పేద వాడికి ముఖ్యమంత్రి సహాయ నిధిని అందించడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే రామరావ్ పటేల్ అన్నారు. ఆదివారం బైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఇండస్ట్రీలో 129 మంది లబ్ధిదారులకు 36 లక్షల పదమూడు వేల రూపాయల చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటినుండి ఇప్పటివరకు ఐదువేల మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకోవడం జరిగిందన్నారు. పేదవాడు ఆసుపత్రిపాలై పెద్ద మొత్తంలో ఖర్చవుతుందని, అటువంటి సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కొంత ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. రాజకీయాలకతీతంగా ఎవ్వరైనా ముఖ్యమంత్రి సహాయనిధి కావాలంటే నేరుగా తనను సంప్రదించవచ్చన్నారు. తన కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి కోసం ఇద్దరు సహాయకులు అన్నివేళలా అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తుమ్మెల్ల దత్తాత్రి, సీనియర్ నాయకులు సోలంకి భీమ్ రావ్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్య దర్శి పండిత్ రావ్ పటేల్. బిజెపి పట్టణ మండలాల అధ్యక్షులు రావుల రాము, సిరం సుష్మ రెడ్డి, యేశాల దత్తాత్రి, సాయన్న, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు అప్పాల రాకేష్, సాయినాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందించిన ఘనత ఎమ్మెల్యే రామారావు పటేల్ దేనని చెప్పారు. ముధోల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే పనిచేయని విధంగా సీఎంఆర్ కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేసి రాజకీయాలకతీతంగా చెక్కులు అందించడం అభినందనీయమన్నారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్యేలు తన కార్యకర్తలకు అనుచరులకు మాత్రమే చెక్కులు ఇచ్చేవారని, ప్రస్తుతం పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. విద్య, వైద్యం, సాగునీరు అందించడమే నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయ న్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సహకార సంస్థలో "వివక్ష"

**– కాసులకు కక్కుర్తి పడుతున్న అధికారులు**
**– ఉన్నతాదికారుల శోకాజ్ నో టీసులు, ఆదేశాలు బేఖాతరు**





**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని గిరిజన సహకార సంస్థలో అధికారులు ఉద్యోగుల పట్ల వివక్ష చూపుతున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాసులకు కక్కుర్తి పడి పెద్ద మొత్తంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలు, ఉత్తర్వులు సైతం బే ఖాతరు చేస్తూ వాటిని చెత్తబుట్టలో పడేస్తున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు సైతం వెల్లువెత్తుతు న్నాయి. అర్హులకు మొండి చేయిచూ పుతూ అనర్హులకు పెద్దపీట వేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక ఇంచార్జిగా ఉన్న ఒక ఉన్నతాధికారి సంస్థను మొత్తం గుప్పిట్లో పెట్టుకుని తన ఆధిపత్యాన్ని చాటుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ అధికారి తనకు ఉన్న అధికారంతో ఉన్నతాది కా రులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అవినీతి అక్రమాల ఆరోపణలు ఎదు ర్కొంటున్న వారికి పెద్దపీట వేస్తూ ఎలాంటి మచ్చలేని వారికి అ న్యాయం చేస్తున్నారని బహి రంగంగా ఉద్యోగస్తులు ఆరో పిస్తున్నారు. ఇచ్చోడ గిరిజన సహకార సంస్థ బ్రాంచ్‌లో గతంలో మేనేజర్‌గా పని చే సిన గులాబ్ సింగ్ గత సర్పంచ్ ఎన్నికల సమయంలో కోడ్ ఉల్లంగించి నేరడి గొండలో కొందరు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను కలిసి నాయకులతో పాటు పార్టీ కండువా కప్పు కున్నారు. కొందరు నాయకు లు అధికారులకు ఫిర్యాదు చేయడం, జిసిసి చైర్మన్ గా ఉన్న సీతారాం ఆయనపై చ ర్యలు తీసుకోవాలని ఉన్న తాధికారులకు సిఫారసు చే శాడు. దీంతో అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చే శారు. మూడు రోజుల్లోగా సమాధానమివ్వాలని నో టీసులో పేర్కొన్నారు. ఈ నో టీసుకు సక్రమంగా సమా ధానం ఇవ్వని కారణం గా ఆయనపై సస్పెన్షన్ వేటు వే యాల్సి ఉండగా కేవలం బ దిలీ చేసి చేతులు దులుపు కున్నారు. ఉట్నూర్ డివిజ నల్ మేనేజర్ కార్యాలయా నికి అటాచ్ చేస్తూ బదిలీ చే శారు. మేనేజర్ స్థానంలో నే ఆయనను కొనసాగించారు. అనతి కాలంలోనే అక్కడి నుంచి జన్నారం బ్రాంచ్ కు మేనేజర్ గా బదిలీ చేశారు. అప్పటికే ఇద్దరు ఆది వాసి గిరిజన ఉద్యోగులు అక్కడ పదోన్నతి కోసం వేచి చూ స్తున్నారు. అర్హులైన ఆదివా సి తెగకు చెందిన వారికి మే నేజర్ పోస్ట్ ఇవ్వాల్సి ఉండగా రీమార్క్ ఉన్న గులాబ్ సింగ్ కు తిరిగి అదే స్థానం కల్పించడం పట్ల పలు అ నుమానాలు వ్యక్తం అవుతు న్నాయి. అంతేకాకుండాగు లాబ్ సింగ్ ను మళ్లీ అనతి కాలంలో నే ఆదిలాబాద్ బ్రాంచ్ మేనేజర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చే శారు. గత కాలం నుంచి ఆ దివాసి ఉద్యోగులై న పెం దూర్ జంగు, కొట్నాక్ జం గులకు పదోన్నతి కల్పిస్తూ ఈ మేనేజర్ గా అవకాశం కల్పించాల్సి ఉండగా వారికీ కాదని రిమార్క్ ఉన్న గులాబ్ సింగ్‌కు పనిష్మెంట్ ఇ వ్వాల్సింది పోయి అదే స్థానంను మళ్లీ కల్పించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం మవుతున్నాయి. ఆది వాసి గిరిజన ఉద్యోగులకు తీరని అన్యాయం జరిగింద ని వారు ఆరోపిస్తున్నారు. గులాబ్ సింగ్ పై శాఖ పర మైన చర్యలు తీసుకోవాలని ఉట్నూర్ డివిజన్ మేనేజర్ కు రాష్ట్ర ఉన్నతాదికారి నుంచి ఆదేశాలు కూడా వ చ్చినట్లు తెలిసింది. గులాబ్ సింగ్ మేనేజ ర్ పై చర్యలకు అప్పటి సంస్థ చైర్మన్ కొట్నా క్ తిరుపతి కూడా సిఫార్సు చేసినట్లు తెలిసింది. తక్షణ మే ఆ మేనేజర్ పై చర్యలు తీసు కోవాలని ఉట్నూర్ డివిజనల్ మేనేజర్ కు సం స్థ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండి) నుంచి షోకాస్ నోటీసులు జారీ అయినట్లు తెలిసింది. అయితే వాటిని తుంగలో తొక్కిపెట్టి సంస్థ ఎండికి ఏ మాత్రం సమాచారం లేకుం డానే గులాబ్ సింగ్ ను ఉ ట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అ ధికారితో ఆదిలాబాద్ కు బ దిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా సిరికొండ డి ఆర్ డిపోకు చెందిన మహి ళా సేల్స్ మెన్ మహిళా ఉ ద్యోగి ఆమె విధులు భర్తతో కొనసాగిస్తుండగా అనేక పి ర్యాదులు వెళ్లినా వాటిని కప్పిపుచ్చినట్లు తెలిసింది. సేల్స్ మేన్ భర్త ఆ నందరా వు బియ్యం కొరకు వచ్చిన ఒక ఆదివాసీ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా లైంగిక దాడికి య త్నించినట్లు ఫిర్యాదులు వె ళ్లడంతో సిరికొండ పోలీస్ స్టేషన్ లో కేసుసైతం నమో దయింది. దీనిపై ఆదివాసి సంఘాల్లో పెద్ద ఎత్తున దు మారం లేవడం వల్ల భార్యకు బదులుగా భర్త విధులు నిర్వహించడం పట్ల ఆ మె ను తక్షణమే విధుల నుండి తొలగిస్తున్నట్లు అప్పట్లో అ ధికారులు ప్రకటించారు. అ యినప్పటికీ అవి కేవలం ప్ర కటనకే పరిమితమయ్యాయి.

తిరిగి యధావిధిగా ఆ మెను అనతి కాలంలోనే ఇతర ప్రాంతానికి బదిలీ చే సి అదే పోస్టులో కొన సాగి స్తున్నారు. ఆమె పై సస్పెన్ష న్ వేటు వేయాల్సి ఉండగా ఎలాంటి చర్యలు తీసుకోకుండా యధావిధిగా విధులు అప్పగించడం పట్ల పలు అను మానాలు వ్యక్తం అవు తున్నాయి. ఇటీవల ఆదిలాబాద్ కు చెందిన ఓఆదివాసి గిరిజన తెగకు చెందిన వ్యక్తి మెస్రం ఇస్తారి ఆదిలాబాద్ బ్రాంచి లో మేనేజర్ గా కొన సాగుతుండగా ఆయన పై కక్ష గట్టి ఓ ప్రవేటు కేసులో ఇరికించి ఏ మాత్రం ఆల స్యం చేయకుండా విధుల నుంచి తప్పించి సస్పెండ్ చేసినట్లు తెలిసింది. ఇటీ వల ఓ ఉన్నతాధికారి సం స్థను తప్పుదోవ పట్టించి గి రిజన వసతి గృహాలకు, పా టశాలలకు సంస్థ ద్వారా నకిలీ కారం పొడి సరఫరా చేయించి లక్షలాది రూపా యలు దండుకున్నాడని పెద్ద ఎత్తున ఆరోపణలు వే ళ్ళు వెత్తాయి. అంతేకా కుం డా ఈ ఘటన పై ఆదివాసి గిరిజన సంఘాలు పెద్ద ఎ త్తున ఆందోళనకు సిద్ధం అ యి ఆ ఉన్నతాది కారి పై చ ర్యలకు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ సంస్థ ఎండి మూడు రోజుల్లోగా సమా ధానమివ్వాలని షో కాస్ నో టీసులు జారీ చేశారు. ఇప్ప టివరకు కూడా ఆ అధికారి శోకాజ్ నోటీసులకు ఇప్పటి వరకు కూడా ఎలాంటి సమాధానం పంపనట్లు తెలిసింది. సంస్థలో లంబాడా– ఆదివాసి ఉద్యోగుల మధ్య వివక్ష పెద్ద ఎత్తున కొనసాగి స్తున్నట్లు ఆరోపణలు ఉన్నా యి. ఆదివాసి గిరిజనులకు చెందిన ఉద్యోగులకు పదో న్నతులు కల్పించడంలో వి వక్ష చూపుతున్నారని, లం బాడ తెగలకు చెందిన ఉ ద్యోగులకు తక్షణమే పదో న్నతులు కల్పిస్తూ ఉద్యోగం లో ఎలాంటి రీమార్కులు వచ్చినా వెసులుబాటు క ల్పిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఏళ్ల తరబడి ప దోన్నతుల కోసం ఎదురు చూస్తున్న ఆదివాసి గిరిజన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించలేకపోతున్నారని ఆరోపిస్తున్నారు. తక్షణమే పాలకులు, ఉన్నతాధికారులు ఈ గిరిజన సహకార సంస్థపై దృష్టి సారించాలని, వె ల్లువెత్తుతున్న ఆరోపణలపై నిగ్గు తేల్చాలని కోరుతున్నారు.

## గిరిజన సహకార సంస్థలో జరుగుతున్న వివక్ష, అవినీతి, అక్రమాలపై తక్షణ మే విచారణ జరిపించండి

**– బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి**
**– ఆదివాసి సంక్షేమ ఫరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నైతం బాలు**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4, (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి అదిలాబాద్ జిల్లా లోని ఉట్నూర్ డివిజన్ గిరి జన సహకార సంస్థలో జరు గుతున్న వివక్ష, అవినీతి, అ క్రమాలపై విచారణ జరిపిం చి బాధ్యులపై తక్షణమే చ ర్యలు తీసుకోవాలని ఆది వాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నైతం బాలు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ గిరిజన సహకార సంస్థలో వి చ్చలవిడిగా అవినీతి అక్ర మాలు జరుగుతున్నాయని అంతేకాకుండా ఆదివాసీ, లంబాడాల మధ్య వివక్ష కూడా పెద్ద ఎత్తున జరుగు తుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల జాదవ్ రమేష్, మేనేజర్ జిసిసి ఇచ్చోడ, ఆత్రంతిరుపతి జూనియర్ అసిస్టెంట్ ఇచ్చోడ ప్రభుత్వ అధికారులు ప్రభుత్వానికివ్య తిరేకంగా బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేతో పాటు బుగ్గారం గ్రామం నేరకొండ మండలంలో ఆన్ డ్యూటీలో ఉంటూ ఓ ప్రైవేట్ కార్యక్రమంలో అ నాధికారంగా పాల్గొన్నారని, ఇది పొలిటికల్ ప్రోగ్రామ్, అ ఫిషియల్ (ప్రభుత్వ) ప్రోగ్రామ్ కాదని, విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులు ప్రోగ్రామ్‌లో పాల్గొనడం చట్ట విరుధం అని అన్నారు. గతంలో రాథోడ్ గులాబ్ సింగ్ మేనేజర్ జిసిసి ఇచ్చోడ ఇలాగే అనదికార కార్యక్రమంకు హాజరైనందుకు కోట్నాక్ తిరుపతి జిసిసి చైర్మన్ ఎండికి ఫిర్యాదు చేశారని, అతనిపై కేవలం బదిలీ వేటు మాత్రమే వేశారని అన్నారు. శాఖ పరమైన క్రమ శిక్షణ చర్యలు లేనందున ఎండి జిసి సి హైదరాబాద్ మరో రిపో ర్టు అడిగారని, దానికి గాను డిఎం జిసిసి ఉట్నూర్ జి. సందీప్ కుమార్ ఆ నివేదిక పంపకుండా తొక్కి పెట్టారని ఆరోపించారు. డబ్బులకు కక్కృతి పడి జీసీసీలో విచ్చలవిడిగా మార్చంట్ల నుండి, ఇటు మేనేజర్ల నుండి విచ్చ లవిడిగా లక్షల కొద్ది పర్సం టేజ్ లు దొరుకుతున్నాయి కాబట్టి తన యొక్క మాతృ సంస్థ అయిన హార్టికల్చర్ డి పార్ట్మెంట్ కి తక్కువ సమయం ఇచ్చి జిసిసి వదలడం లేదని ఆరోపించారు. లంబా డా ఉద్యోగస్తులు పై హెడ్ ఆ ఫీస్ నుంచి ఏదైనా విచార ణ రిపోర్ట్ అడిగితే కేవలం లంబాడా తెగవారిని ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు తప్పుడు రిపోర్ట్, తప్పుడు సమాచారం ఇవ్వడంలో ఇప్పుడున్న డిఎం సందీప్‌కు మార్ ప్రతిభావంతుడని విమర్శించారు. ఇంతకు ముందు కొట్నాక్ తిరుపతి చైర్మన్ జిసిసి హైదరాబాద్ డి ఆర్ డిపో నిత్యావసర సరుకుల దుకాణం సిరికొండ, సొసైటీ ఆఫీస్ ఇచ్చోడలో ఒక తోటి గిరిజన అమ్మాయిపై అత్యాచారం యత్నం డిపోలో జరిగిందని, దీంతో పోలీస్ స్టేష న్లో కేసు నమోదు కూడా అయిందని అన్నారు. హైద రాబాద్‌లో ఇప్పు డున్న బి.సంతోష్ (ఐ ఏఎస్) వైస్ చై ర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గిరిజన సహకార సంస్థ హైద రాబాద్, ప్రాజెక్టు ఆఫీసర్ ఐటిడిఎ ఉట్నూర్‌కి విచారణ రిపోర్ట్ అడిగారని, దా నికి గాను విచారణ అధి కారిగా డి.ఎం జి సిసి ఉ ట్నూర్ సందీప్ కుమార్ ను నియమించి తక్షణమే నివే దిక పంపాలని ఆదేశించగా డబ్బులకు కక్కృతిపడి ఆని వేదికను పంపకుండా తుం గలో తొక్కి పెట్టినారని అ న్నారు. ఇచ్చోడ సొసైటీపై మూడుసార్లు వచ్చిన ఫిర్యా దుల పై ఏమాత్రం స్పందిం చకుండా చర్యలు తీసుకోక పోవడం ఇప్పుడున్న డిఎం ఉట్నూర్ బాధ్యుడని అ న్నారు. గతంలో ఉన్న జి. ఎం. వి సీతారాం సేమ్ లం బాడ కులం కావడంతో కేవలం బదిలీ మాత్రం చేశారని, ఇలాంటి సంఘటనలు ఇ ప్పటికీ ఇచ్చోడ సొసైటీలో జరగడం ఇది రెండవసారి అని పేర్కొన్నారు. శాఖ పర మైన క్రమశిక్షణ చర్యలు లే ని కారణంగానే ఇలాంటి సం ఘటణ లు తిరిగి జరుగు తున్నాయని అన్నారు. జీసీ సీలో బయట ఆ ఫీసర్స్ డ బ్బులకు కక్కుర్తి పడి దాదా పు నాలుగు సంవత్సరాలు కొనసాగుతున్నారని, ఒక అధికారికి మా అంటే మూడు సంవత్సరాలు కానీ జీసీ సీలో దొరుకుతు న్నటువంటి కోట్ల రూపాయల కమిషన్ కోసం పైరవీలు చేసుకొని వారి మాతృ శాఖ హార్టికల్చర్‌ను నామమాత్రంగా చూస్తూ ఇన్చార్జిగా జిసిసిని వదలడం లేదని ఆరోపించారు. ఇచ్చోడ బ్రాంచి మేనేజ ర్ జాదవ్ రమేష్ తన సతీ మణి గతంలో రెండుసార్లు బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గా మోర్థండి, గులాబ్ తాండ బజార్హత్నూర్ మండల్ లో ఎన్నికై పరిపాలించారని, ఇ టీవల జరిగిన సర్పంచ్ ఎ న్నికల్లో ఓడిపో యారని, మ ళ్లీ రాజకీయంగా జడ్పిటిసి, ఎంపీటీసీ టికెట్ కోసం బిఆర్ ఎస్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో సత్ సంబంధా లు పెంచుకోవడం కోసం అ ది కూడా డ్యూటీ టైంలో అ నదికార కార్యకలాపాలలో పాల్గొంటున్నారని ఆరోపించారు. వీరిపై శాఖ పరమైన క్రమశిక్షణ, చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

## కౌన్సిలర్ చొరవతో జనక్నపూర్‌లో విద్యుత్ పోల్స్ ఏర్పాటు

**ప్రజల అవసరాలకు ప్రాధాన్యం**



**ఆసిఫాబాద్ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ పట్టణంలోని జనక్నపూర్ 1వ వార్డులో విద్యుత్ స్తంభాలు అవసరమైన ప్రాంతాల్లో కొత్త పోల్స్‌ను ఏర్పాటు చేశారు. కౌన్సిలర్ జాడి వినోద్‌కుమార్ చొరవతో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు పోల్స్ ఏర్పాటు పనులు చేపట్టారు. దీంతో జనక్నపూర్ 1వ వార్డులో విద్యుత్ సౌకర్యం మరింత మెరుగుపడనుంది. జనక్నపూర్ 1వ వార్డులో విద్యుత్ స్తంభాలు అవసరమైన ప్రాంతాలను గుర్తించి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు కౌన్సిలర్ తెలిపారు. వార్డు ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

జనక్నపూర్ 1వ వార్డులో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యను గుర్తించి పరిష్కారానికి చొరవ తీసుకున్న కౌన్సిలర్ జాడి వినోద్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## చేవెళ్ల డిక్లరేషన్ హామీలు అమలు చేయాలని డిమాండ్

**ఎస్సీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం**



**ఆసిఫాబాద్ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి :** ఎస్సీ––ఎస్టీ చేవెళ్ల డిక్లరేషన్‌లో పేర్కొన్న 12 హామీలను అమలు చేయాలని ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జాడి దిలీప్‌కుమార్ కోరారు. ఆదివారం ఆసిఫాబాద్ దీక్షాభూమి ప్రాంగణంలో ఎస్సీ 59 కులాల ప్రతినిధులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీల హక్కులు, రిజర్వేషన్లు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై చర్చించినట్లు తెలిపారు.

జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ కార్పొరేషన్ నిధులను ఎస్సీల సంక్షేమానికి వినియోగించాలని కోరారు. అర్హులైన ఎస్సీలకు అంబేద్కర్ అభయహస్తం పథకం కింద స్వయం ఉపాధి కోసం ఒక్కొక్కరికి రూ.12 లక్షల ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామంలో అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం, అంబేద్కర్ భవనం ఏర్పాటు చేయాలని కోరారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో ఎస్సీలకు ఆదివాసులతో సమాన హక్కులు కల్పించాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ప్రతినిధులు కోరినట్లు తెలిపారు. విద్య, వైద్యం, న్యాయ సేవలను ఉచితంగా అందించాలని, ఎస్సీ రిజర్వేషన్లను 18 శాతానికి పెంచాలని, భూమిలేని నిరుపేద ఎస్సీలకు మూడెకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ధమ్మచక్ర పరివర్తన్ దివస్‌ను విజయవంతం చేయాలి

అనంతరం భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కార్ మాట్లాడుతూ ఎస్సీ 59 ఉపకులాల హక్కుల కోసం ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెల 29న నిర్వహించనున్న ధమ్మచక్ర పరివర్తన్ దివస్‌లో జిల్లా ప్రజలు పాల్గొనాలని కోరారు. సమతా సైనిక్ దళ్‌లో చేరి శిక్షణ పొందాలని సూచించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన 'పే బ్యాక్ టు సొసైటీ' భావనతో సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో దీక్షాభూమి సెంటర్ కమిటీ సభ్యులు, ఎస్సీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఎస్సీ కులాల నాయకులు, యువజన, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు. త్వరలో నిర్వహించనున్న ఎస్సీ 59 కులాల ఆత్మగౌరవ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## నేడు "ప్రజావాణి" కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 4,అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** నేడు మంచిర్యాలలో "ప్రజావాణి" కార్యక్రమం ఉండదని మంచిర్యాజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మల్ జిల్లాలో ఈ నెల 5వ తేదీన ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నందున జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని, ఈ నెల 12వ తేదీ నుండి యధాతథంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు.

# మిషన్ భగీరథ నీటిని వృధా చేయకండి

## అయిజ మున్సిపల్ చైర్మన్ సిఎం సురేష్

ఆలంపూర్ అక్టోబర్ 4(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి): ప్రస్తుత సంక్షుభిత పరిస్థితుల్లో మనమందరం అత్యంత కీలకమైన అంశంపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఏర్పడింది.ఎ ల్‌నినో ప్రభావం అడుగంటుతున్న భూగర్భ



జలాలు ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న తీవ్రమైన ఎల్‌నినో వాతావరణ ప్రభావం కారణంగా ఈ ఏడాది వర్షపాతం గణనీయంగా తగ్గింది. ఎండల తీవ్రత విపరీతంగా పెరగడంతో భూమి వేడెక్కి, భూగర్భ జలాలు అడుగంటిపోతు న్నాయి. జూరాల ప్రాజెక్టులోనూ నీటి నిల్వలు గణనీయంగా తగ్గిపోవడంతో సాగునీటితో పాటు రాబోయే రోజుల్లో తాగునీటికి కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. చైర్మన్ అన్నారు అవసరం మేరకే వినియోగం మిషన్ భగీరథ ద్వారా ఉదయం, సాయంత్రం వస్తున్న తాగునీటిని అవసరమైన మేరకు మాత్రమే వాడుకోవాలి అదేవిధంగానల్లాలకు తప్పనిస రిగా ట్యాపులు ప్రతి ఇంటి నల్లాకు తప్పనిసరిగా ట్యాపులు బిగించుకోవాలి. నీటిని వృథాగా రోడ్లపైకి కాలువల్లోకి వదలకుండా జాగ్రత్తగా కాపాడుకోవాలి. అలాగే ఇష్టాను సారంగా నీటిని వృథా చేస్తే, రాబోయే కాలంలో మున్సిపాలిటీ తరపున కఠినమైన ఆంక్షలు, చర్యలు తీసుకోవాల్సి వస్తుంది. ఆయన అన్నారు.

# మల్లమ్మకుంట రైతులకు శుభవార్త

### రైతుల తరుపున ముఖ్యమంత్రినీ కలిసి నష్టపరిహారం పెంచాల్సింది గా కోరిన సంపత్ కుమార్

### సానుకూలంగా స్పందించిన సీఎం. రేవంత్ రెడ్డి.

ఆలంపూర్ అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి): అలంపూర్ నియోజక వర్గం లోని తుమ్మిళ్ళ లిఫ్ట్ కింద నిర్మించబోయే మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా భూ సేకరణ పూర్తి అయ్యి భూ నిర్వాసితులకు



ఇవ్వాల్సిన నష్ట పరిహారం విషయం గురించి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్. ఏ సంపత్ కుమార్ సుదీర్ఘ చర్చ చేయడం జరిగింది. అదేవిధంగాఇంతకు ముందే ప్రభుత్వం నిర్ణయించిన ధర ఎకరాకు (16,50,000/-) పదహారు లక్షల యాభై వేలు రూపాయలు కాకుండా ఆ నష్ట పరిహారాన్నిమరింత పెంచడానికి ముఖ్యమంత్రి ని సంపత్ కుమార్ కోరడం జరిగింది. సీఎం స్పందిస్తూ సంపత్ కుమార్ విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమిని కోల్పోయే రైతులకు ఇబ్బంది లేకుండా తగిన నష్టప రిహారం అందేలా చూస్తామని అన్నారు. అలాగేఈ చారిత్రాత్మక నిర్ణయం లో సంపత్ కుమార్ కీలకంగా వ్యవహరించి అలంపూర్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడం కొరకు చూపుతున్న శ్రద్ధను సీఎం ప్రశంసించారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు మల్లు రవి పాల్గొన్నారు.

## జానకమ్మ, సరస్వతమ్మను పరామర్శించిన ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు

ఆలంపూర్ అక్టోబర్ 4(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో ఉండవెల్లి మండలం, పుల్లూరు గ్రామానికి చెందిన జానకమ్మ & అయిజ మండల కేంద్రంలో ఉత్తనూర్ గ్రామానికి





చెందిన సరస్వతమ్మ ఆరోగ్య సమస్యలు ఉన్నందున కర్నూలు జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు మెరుగైన వైద్యం కొరకై ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు, ఇట్టి విషయం తెలుసుకున్న ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు స్వయంగా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని జానకమ్మ మరియు సరస్వతమ్మ ను పరిమర్శిస్తూ, వారి ఆరోగ్య పరిస్థితులను డాక్టర్లతో అడిగి తెలుసుకుని వారికి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లతో ఎమ్మెల్యే అన్నారు, ఎమ్మెల్యే వెంట బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## మల్లమ్మ కుంట రిజర్వాయర్ బాధిత రైతులకు ఎకరాకు రూ.30 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి

### మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించాలి: భీమ్ ఆర్మీ డిమాండ్

ఆలంపూర్ అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి): గద్వాల జిల్లా మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణం కారణంగా భూములు కోల్పోతున్న వడ్డేపల్లి మండలం తనగల గ్రామ రైతులకు న్యాయమైన నష్టపరిహారం అందించాలని భీమ్ ఆర్మీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా తనగల రైతులతో కలిసి భీమ్ ఆర్మీ నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా భూములు కోల్పోతున్న రైతులకు కేవలం ప్రభుత్వ నిర్ణయించిన సాధారణ పరిహారం కాకుండా, ప్రస్తుత మార్కెట్ విలువను పరిగణనలోకి తీసుకుని నష్టపరిహారం చెల్లించాలని భీమ్ ఆర్మీ నాయకులు కోరారు. అలాగే రైతుల జీవనాధార మైన వ్యవసాయ భూములను కోల్పోతున్నందున ఎకరాకు కనీసం రూ.30 లక్షల నష్టపరి హారం అందించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రైతుల భూముల విలువ, భూమి రకం, సాగు పరిస్థితులు, మార్కెట్ విలువ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి న్యాయం చేయాలని అధికారులను కోరారు. రైతులకు న్యాయం జరిగే వరకు వారి సమస్యపై భీమ్ ఆర్మీ అండగా ఉంటుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జి మాచర్ల ప్రకాష్, భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు మెల్లె చెరువు వర్షిత్ తదితరులు, తనగల రైతులు పాల్గొన్నారు.



# గతంలో మున్సిపల్ చైర్మన్ స్థానం జనరల్ అయినా బీసీలకే ప్రాధాన్యత ఇచ్చిన ఘనత ఎంపి డీకే అరుణమ్మ ది

### పార్టీ లు మారే విషయం మీరు మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంటుంది

### ఊసరవెల్లి రాజకీయాలు మానుకోవాలి.. బ్లాక్ మెయిల్ రాజకీయాల్లో చేస్తే ప్రజా నాయకులు కాలేరు

### బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు

అలంపూర్ అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి): గద్వాల పట్టణంలోని ఆదివారం డికె.బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ ఊసరవెల్లి రాజకీయాలకు, ఎ ఎండకు ఆగొడుగు పట్టే సంస్కృతి కి మీరే నిదర్శనం..కుల రాజకీయం మానుకొని సేవాభావం పనిచేస్తే గుర్తింపు వస్తుంది.. బీసీ అంటే మిరొక్కటే కాదు.. ఇప్పుడు మీరు బీసీ బిడ్డను నిలబెట్టి వారికి సహకరించి గెలిపిస్తే కొంతైనా పాపం పోతుందని అన్నారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలతో ప్రజలను మోసం చేసి బీసీ నాయకులు లక్ష్యంగా చేసుకొని మోసం చేస్తున్నారని అందుకు ఉదాహరణ నిజామాబాద్ జిల్లా బోధన్ లో గౌడ కులస్తులను భయపెట్టి డబ్బులు వసూలు చేశారని చాలాసార్లు ఆరోపణలు వచ్చాయి.. అలాగే క్యూ న్యూస్ పేరుతో తప్పు కథనాలను వేస్తామని చెప్పి బెదిరించి బోధన్ పోలీసులు వారి టీం సభ్యులపై కేసు వేసిన విషయం మర్చిపోయారా. అదేవిధంగాబీసీ నాయకులను లక్ష్యంగా చేసుకొని రాజకీయంగా దెబ్బతీయడానికి విజయ్ కుమార్ యాదవ్ వంటి వారు బహిరంగనే నీ పై ఆరోపించడం విషయం మర్చిపోయారా అని అన్నారు..రియల్ ఎస్టేట్ బిల్డర్లపై బ్లాక్ మెయిల్ చేస్తూ 30 లక్షలు డిమాండ్ కు కులాన్ని అంటగట్టితే అది మీ అవివేకం ను, అసభ్య తను చాటుతోంది.. అదేవిధంగా అరుణమ్మ బడుగు, బలహీన వర్గాలకు అభివృద్ధి లో చేసిన సేవలు అందరికి తెలిసిన విషయమేనేడు బీసీలకు ప్రాధాన్యత ఇచ్చినా ఘనత డీకే అరుణమ్మది.. ప్రస్తుత బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఒక బీసీనే అని గుర్తించుకోవాలి..ఇంకా గ్రామాల్లో ఎంపీటీసీలకు జడ్పిటిసి లకు సర్పంచులకు ఇలా




చేయడంతో చిలకలగూడ పొలిటిషన్ లో కేసు నమోదై చంచల్ గూడ జైలుకు వెళ్లిన విషయం మరిచారా, బీసీ నాయకుడు తీన్మార్ మల్లన్న మీలాంటి బ్లాక్ మెయిల్ ఎంతమంది వచ్చిన డీకే.అరుణమ్మ ని విమర్శించిన వారు గద్వాల ప్రజలకు తెలుసు.. సేవాభావం, ప్రజల కోసం నిరంతరం శ్రమించే మనస్తత్వం, అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్ళు గా భావోంచి నిరంతరం ఇచ్చిన మాట కోసం పదవులను త్యాగం చేసి, పోరాటాలు, పాదయాత్ర లు చేసి, ధర్నాలు, నిరాహార దీక్ష లు, ఆమరణ నిరాహార దీక్షలు చేసి నిరంతరం ప్రజలే దేవుళ్ళ గా భావించే అరుణమ్మ గద్వాల రాజకీయాల్లో ఉన్న అందరూ వారి అభిమానులే..కుల ,మతాలకు అతీతంగా పని చేసిందని అన్నారు .. అదేవిధంగాతీర్మాన్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ బ్లాక్ మెయిల్ రాజకీయాలు బంద్ చెయ్.. మీరు ఎంపీ డీకే అరుణమ్మ విమర్శించే స్థాయి నీకు లేదు..పాద యాత్రతో నెట్టెంపాడు సాధించి గద్వాల జిల్లా రైతుల కన్నీళ్లను తుడిచిందని, మండలానికి సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసి లో వోల్టేజ్ సమస్యలను తీర్చిందని మండలానికి జూనియర్ కాలేజీ ఏర్పాటు చేశారని అన్నారు.. అలాగే గతంలో గద్వాల మున్సిపల్ చైర్మన్ స్థానం జనరల్ అయిన అనేక పదవులు బీసీలకు అవకాశం కల్పించిన ఘనత అరుణమ్మ ది. తీన్మార్ మల్లన్న నువ్వు బీసీలకు చేసింది ఏమీ లేదు ..బీసీలకు చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధము అని రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ బండల వెంకటరాములు అని అన్నారు.. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రవి కుమార్ ఎక్భోటే, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు దరూర్ కిష్టన్న, కౌన్సిలర్ చంద్రశేఖర్, బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్, సీనియర్ నాయకుడు రజక నరసింహా తదితరులు హాజరయ్యారు..

# ఆపదలో అండగా ఎంఎస్ఆర్ ఫౌండేషన్

### సీనియర్ రిపోర్టర్ ఆరగిద్ద అనిల్ కుమార్ సతీమణికి రూ.20 వేల ఆర్థిక సాయం

మహబూబ్‌నగర్, అక్టోబర్ 4 ( ప్రజా జ్యోతి బ్యూరో ): ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే నిజమైన మానవ త్వానికి నిదర్శనమని చాటుతూ మహబూబ్‌నగర్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి (ఎం ఎస్ ఆర్ ) ఫౌండేషన్ మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకుంది. సీనియర్



రిపోర్టర్ ఆరగిద్ద అనిల్ కుమార్ సతీమణి రాఘవేంద్రమ్మ అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఫౌండేషన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించింది. గత నెల 12వ తేదీన ఉదయం రాఘవేంద్ర మ్మకు అకస్మాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కుటుంబ సభ్యులు అత్యవసరంగా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి రెండు స్టంట్లు ఏర్పాటు చేశారు. సుమారు 14 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఆమె కోలుకుని ఇటీవల ఇంటికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మహబూబ్‌నగర్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి గతంలోనే సీనియర్ రిపోర్టర్ ఆరగిద్ద అనిల్ కుమార్‌ను ఫోన్‌లో పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనారోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకుని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆదివారం మారేపల్లి సురేందర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ మారేపల్లి మహతి రెడ్డి స్వయంగా ఆరగిద్ద అనిల్ కుమార్ నివాసానికి వెళ్లారు. రాఘవేంద్రమ్మ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం ఎం ఎస్ ఆర్ ఫౌండేషన్ తరపున రూ.20,000 విలువైన చెక్కును అందజేశారు.

**కష్టకాలంలో అండగా నిలవడం అభినందనీయం:**

అనారోగ్యంతో కుటుంబం ఇబ్బందుల్లో ఉన్న సమయంలో స్పందించి ఆర్థిక సహాయం అందించిన డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ మారేపల్లి మహతి రెడ్డికి ఆరగిద్ద అనిల్ కుమార్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తోటి మీడియా మిత్రులు, జర్నలిస్టులు కూడా ఫౌండేషన్ సేవా కార్యక్రమాన్ని అభినం దించారు. ఆపదలో ఉన్న కుటుంబానికి భరోసా కల్పిస్తూ, వైద్య ఖర్చుల భారాన్ని కొంతమేర తగ్గించేలా అందించిన ఈ సహాయం మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు.

# ఓబీసీ కులగణన చేపట్టకపోతే ఢిల్లీని దిగ్బంధిస్తాం

### దేశవ్యాప్తంగా ఓబీసీ సంఘాలను ఏకతాటిపైకి తెచ్చి ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం: మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్

లక్నో / మహబూబ్ నగర్ అక్టోబర్ 04 ( ప్రజా జ్యోతి బ్యూరో ): దేశవ్యాప్తంగా చేపట్టే జనగణనలో ఓబీసీ కులగణనను నిర్వహించకపోతే, దేశవ్యాప్తంగా ఓబీసీ సంఘాలను ఐక్యం చేసి దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అవసరమైతే లక్షలాది మందితో దేశ రాజధాని ఢిల్లీని దిగ్బంధించే స్థాయిలో ఉద్యమాన్ని చేపడతామని ప్రకటించారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని కస్తూర్బా ఆడిటోరియంలో జాతి జనగణన సంఘర్ష్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓబీసీ జాతీయ సదస్సుకు వి. శ్రీనివాస్ గౌడ్, ఇండియన్ నేషనల్ లీగ్ అధ్యక్షుడు ప్రొఫెసర్ మహమ్మద్ సులేమాన్, మాజీ ఎంపీ ప్రొఫెసర్ డాక్టర్ రామ్ బక్షి సింగ్ వర్మ, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ సూరజ్ యాదవ్ మండల్, డాక్టర్ ఈశ్వర్ ధ్యాన్, ఉమేష్ కోర్రం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా నిర్వహించే జనగణనలో ప్రతి కులానికి ప్రత్యేకమైన యూనిక్ కోడ్ కేటాయించి, ఓబీసీల కులగణనను పకడ్బందీగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఓబీసీల జనాభాకు సంబంధించిన కచ్చితమైన గణాంకాలు అందుబాటులోకి వస్తేనే వారి సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితులపై సమగ్ర విధానాలు రూపొందించ డానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీ సంఘాలు, నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం ప్రతి రాష్ట్రంలో పర్యటించి ఓబీసీ సంఘాలను సంఘటితం చేసి, దశలవా రీగా ఉద్యమ కార్యక్రమాలు చేపట్టాలని సదస్సులో నిర్ణయిం చినట్లు తెలిపారు. "ఇప్పుడు సాధించుకోకపోతే మళ్లీ అవకాశం రాదు. ఓబీసీ కులగణనను సాధించుకుని తీరాలి" అని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కులగణనలో ఓబీసీల



జనాభాకు సంబంధించిన కచ్చితమైన గణాంకాలు లేకపోవడం వల్ల రిజర్వేషన్లకు సంబంధించిన అంశాలు న్యాయస్థానాల్లో సవాళ్లను ఎదుర్కొంటున్నాయని ఆయన పేర్కొన్నారు. ఓబీసీలకు విద్య, ఉద్యోగాలు, ఉద్యోగోన్నతులు, చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించే విధంగా రిజర్వేషన్లపై చర్యలు తీసుకున్నప్పుడే సామాజిక సమానత్వం మరింత బలపడుతుందని అన్నారు. ఓబీసీల రిజర్వేషన్ల సాధనకు మద్దతు ఇచ్చే రాజకీయ పార్టీలకు బీసీల మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా అన్ని ఓబీసీ సంఘాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి, ఓబీసీ కులగణనతో పాటు రిజర్వేషన్ల కోసం దశలవారీగా ఉద్యమాన్ని కొనసాగి స్తామని, అవసరమైతే లక్షలాది మందితో ఢిల్లీని దిగ్బంధించే స్థాయిలో ఉద్యమం చేపడతామని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.

## మల్లమ్మకుంట రైతులతో సమావేశం నిర్వహించిన ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్

ఆలంపూర్ అక్టోబర్ 4(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి): తెలంగాణ లో పలు నీటి పారుదల ప్రాజెక్టులకు నిధులు



విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలంపూర్ నియోజక వర్గంలో అసంపూర్తిగా ఉండిపోయిన తుమ్మిళ్ళ లిఫ్ట్ కింద నిర్మించాల్సిన మల్లమ్మ కుంట కొరకు భూమి సేకరణ కొరకు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్వే నిర్వహించిన అధికారులు నష్టపోతున్న రైతుల వివరాలను జిల్లా కలెక్టర్ కి అందించగా వారు స్థానిక రైతులతో మాట్లాడి ఎకరాకు 16లక్షల50వేల రూపాయల నష్టపరిహారాన్ని అందిస్తామని తెలియజేయడం జరిగింది .ఈ సందర్భంగా అలంపూర్ నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ శనివారం ముఖ్యమంత్రి ని కలిసి నష్ట పరిహారాన్ని మరింత పెంచాల్సిందిగా కోరడం జరిగింది దానికి సానుకూలంగా స్పందించడం జరిగింది .. ఈ సందర్భంగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ భూ నిర్వాసితులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రజా ప్రభిప్రాయ సేకరణ చేయడం జరిగింది అదేవిధంగా.రైతుల కోరిక మేరకు వారికి తగినంత నష్టపరి హారం అందించేలా ప్రభుత్వానికి తెలియజేస్తామని రైతులతో మాట్లాడి ఒప్పించడం జరిగింది. సంపత్ కుమార్ హామీ మేరకు రైతులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది

## స్వర్గీయ హాది షాహాబ్ సేవలు మరువలేనివి

### మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్

మహబూబ్‌నగర్ అక్టోబర్ 04 ( ప్రజా జ్యోతి బ్యూరో ): మహబూబ్‌నగర్ ఎంఐఎం అధ్యక్షుడిగా పనిచేసిన స్వర్గీయ హాది షాహాబ్ సంతాప సభను నగరంలోని షాలిమార్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ హాజరై హాది షాహాబ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, స్వర్గీయ హాది షాహాబ్‌తో తనకున్న సాన్నిహిత్యం, అనుబంధాన్ని




గుర్తు చేసుకున్నారు. ఆయన ఇక మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తాను మున్సిపల్ చైర్మన్‌గా పనిచేసిన సమయంలో హాది షాహాబ్ అందించిన సహకారం, సూచనలు ఎప్పటికీ మరువలేనివని తెలిపారు. తనకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ మంచి చెడులను వివరిస్తూ, పరిపాలనా వ్యవహారాల్లో ఎన్నో విలువైన సూచనలు, మెలకువలు తెలియజేసి తనకు ఎంతో సహకరించారని గుర్తుచేశారు. హాది షాహాబ్ ఒక రాజకీయ నాయకుడిగానే కాకుండా, అందరితో స్నేహపూర్వకంగా మెలిగే పెద్దమనిషిగా ప్రజల మన్ననలు పొందారని అన్నారు. ఆయన చేసిన సేవలు, ప్రజలతో మమేకమైన తీరు, మిగిల్చిన జ్ఞాపకాలు ఎప్పటికీ ప్రజల మనసుల్లో నిలిచిపోతాయని పేర్కొన్నారు. అనంతరం సంతాప సభకు హాజరైన రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, సాధత్‌లు, రాజకీయ నాయకులు, మత పెద్దలు, హాది షాహాబ్ అభిమానులు, కుటుంబ సభ్యులు తదితరులు స్వర్గీయ హాది షాహాబ్‌కు ఘన నివాళులు అర్పించారు.

## అయిజ మండల కేంద్రంలో ఎంఎస్ఎఫ్ గోడ పత్రిక విడుదల

ఆలంపూర్ అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో ఈనెల 6న హైదరాబా దులో జరిగే ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర సమావేశానికి సంబంధించిన గోడపత్రికను ఆదివారం ఎమ్మెస్ ఎఫ్ గద్వాల జిల్లా ఇంచార్జ్ దేవరాజు ఆధ్వర్యంలో విడుదల



చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సంధ్యా కార్తీక్ మాదిగ, మాజీ జిల్లా అధ్యక్షులు పోగుల రాజేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అయిజ ఆంజనేయులు మాదిగ, ఉప్పల దేవన్న మాదిగ, ఆర్ అండ్ బి ఉద్యోగి క్రిస్టఫర్ మాదిగ, ఉత్తనూరు సంజన మాదిగ మరియు మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సీఎం సహాయ నిధి

### లబ్ధిదారుడికి చెక్కు అందజేసిన కాంగ్రెస్ నాయకులు.

పెబ్బేరు అక్టోబర్04 ప్రజాజ్యోతి: సీఎం సహాయనిధి పేదల పాలిట వరమని కాంగ్రెస్ నాయకులు అన్నారు.

సీఎం సహాయ నిధి ద్వారా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సహకారంతో పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన వీరంపేట సత్యారెడ్డికి రూ.60వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... వనపర్తి నియోజకవర్గంలో ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన సమయంలో ఆర్థిక భరోసా కల్పించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, పేదలకు అండగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృషి చేస్తున్నారని, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సీఎం సహాయనిధి ద్వారా ఆర్థికసాయం అందజేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి బాలస్వామి (చిన్నోడు), ఉప సర్పంచ్ పెద్దింటి నందీశ్వర్, వార్డు సభ్యులు రవీందర్, దాది రాముడు, నాయకులు శంకర్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు దారపోగు వెంకటేష్, దేవర్ల బీసుపల్లి, దాది రాములు, ఆలేటి చిన్నయ్య, తెలుగు బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు జిల్లా చైర్మన్‌గా డాక్టర్ అల్లం అప్పయ్య

- ములుగు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ నూతన పాలకమండలి ఎన్నిక పూర్తి
- నూతన పాలకమండలిని ప్రకటించిన ఎలక్షన్ ఆఫీసర్ ఎ.ధర్మా నాయక్







**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు జిల్లా శాఖ నూతన పాలక మండలి ఎన్నిక పూర్తయిందని ఎలక్షన్ ఆఫీసర్ ఎ.ధర్మానాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా చైర్మన్‌గా డాక్టర్ అల్లం అప్పయ్య, వైస్ చైర్మన్‌గా గంగిశెట్టి శ్రీనివాస్, ట్రెజరర్‌గా శిరుప సతీష్ కుమార్ ఎన్నికైనట్లు వెల్లడించారు.జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశాలమేరకు 2026-2029 పదవీకాలానికి ఆదివారం ములుగులోని రెడ్ క్రాస్ సొసైటీ ప్రాంగణం లో నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం చైర్మన్ ఎన్నిక నిర్వహించినట్లు తెలిపారు.రాష్ట్ర పాలక మండలి సభ్యుడిగా కొత్తపల్లి ప్రసాదరావు ఎన్నికైనట్లు పేర్కొన్నారు. జిల్లా పాలక మండలి సభ్యులుగా చుంచు రమేష్,అబ్బు సతీష్, గూడూరు మహిపాల్,కొట్టె రాజిరెడ్డి,వడ్డి శ్రీనాథ్,గార నరసింహారావు,కోగిల సారయ్య,ముక్కు సుబ్బా రెడ్డి,పింగిలి నాగరాజు, వావిలాల రవితేజ,రామిడి కృష్ణారెడ్డి ఎన్నికైనట్లు వివరించారు.ఆయా పదవులకు ఎన్నికైన మొత్తం 15 మంది వివరాలను వెల్లడిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎలక్షన్ ఆఫీసర్ ఎ.ధర్మా నాయక్ తెలిపారు.

## క్రీడలకు ప్రాధాన్యత



**చిట్యాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 4 :** క్రీడారంగాలకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలంలోని చల్లగరిగ ఉన్నత పాఠశాలలో సీసీసీఎల్ 3 క్రికెట్ క్రీడలు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. రాష్ట్ర ప్రభుత్వం చదువుతోపాటు క్రీడారంగంలో విద్యార్థులు గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదిగేలా కృషి చేస్తుందన్నారు. క్రీడాభివృద్ధి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి క్రీడాకారులకు సముచిత స్థానం కల్పిస్తానన్నారు. మండల కేంద్రంలో క్రీడల అభివృద్ధికి స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చల్లగరిగ గ్రామ సర్పంచ్ సిరిపెల్లి జంపయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దబ్బెట అనిల్, జిల్లా, మండల నాయకులు, పులి తిరుపతిరెడ్డి, దొడ్డి కిష్టయ్య, బుర్ర లక్ష్మణ్ , మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, గుంటుపల్లి నాగమల్లేశ్వరరావు, మాజీ ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

- అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కుటుంబలకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి అక్టోబర్ 4 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో గొల్లపల్లి బిక్షపతి, ఎండీ యకూబ్ ఇటీవల అనారోగ్య కారణాలతో హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారిని ఆదివారం వారిని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా పార్టీ నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పాక్స్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మండల పార్టీ నాయకులు ఐత రామ్ చందర్, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, హనుమా నాయక్, పాము మనోహర్, నరేందర్, డికొండ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్స్ ఓటు నమోదు చేసుకోవాలి..!



**సంగెం, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి) :** పరకాల మాజీ, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాలతో వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల(గ్రాడ్యుయేట్) ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఆధివారం రొజున సంగెం మండలం కృష్ణానగర్ గ్రామంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని మండల కోఆర్డినేటర్ యారా బాలకృష్ణ,క్లస్టర్ ఇంచార్జ్, మునుకుంట్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొడారి మోహన్ యాదవ్,మాజీ ఉప సర్పంచ్ మేకల కవిత ఓదెలు,గ్రామ పార్టీ అధ్యక్షులు ముడుసు శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పార్టీ కార్యదర్శి మేకల శ్రీనివాస్ యాదవ్,యూత్ అధ్యక్షులు మేకల శ్రవణ్ కుమార్,యూత్ సెక్రటరీ రాజబోయిన నాగరాజు,సోషల్ మీడియా కన్వీనర్ మేకల నరేష్ యాదవ్,గ్రామ పార్టీ నాయకులు నీలం ప్రశాంత్ నాయుడు,ఇమ్మడి రవి యాదవ్,దుంకదువ్వ రాజమౌళి,గోపతి శ్రీకాంత్ యాదవ్ యూత్ నాయకులు ఇమ్మడి శ్రీకాంత్ యాదవ్, పేర్ల రామ్, లక్ష్మణ్, పేర్ల రాజు, వంగ వీరభద్ర స్వామి, వంగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన వంతెన గుంత!

- నెలలు గడుస్తున్నా వీడని అధికారుల నిర్లక్ష్యం
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు.. ఆవేదనలో స్థానికులు
- నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులకు నరకప్రాయం
- వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్



**దేవరుప్పుల అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని వాగుపై ఉన్న ప్రధాన వంతెన (మెయిన్ బ్రిడ్జి) మొదటి భాగంలో ఏర్పడిన భారీ గుంత వాహనదారులకు, ప్రయాణికులకు ప్రాణసంకటంగా మారింది. ఈ గుంత ఏర్పడి నెలలు గడుస్తున్నా సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిత్యం వందలాది వాహనాలు, ప్రయాణికులు రాకపోకలు సాగించే అత్యంత రద్దీ మార్గం కావడంతో.. ఈ గుంత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయాల్లో ఏమరుపాటుగా ఉంటే పెద్ద ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని వాహనదారులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల భద్రతను, ప్రయాణ సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు ఇకనైనా స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. తక్షణమే వంతెనపై ఉన్న గుంతను పూడ్చి, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# హలో మాదిగ విద్యార్థి - చలో హైదరాబాద్

### మాదిగ విద్యార్థుల మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**నర్సంపేట అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో జరగబోయే మహాసభను విజయవంతం చేద్దాం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు,నూతన ఏం ఎస్ ఎఫ్ కమిటీల తో ఈ నెల అక్టోబర్ 6న హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో జరగనున్న మాదిగ విద్యార్థుల జాతీయ స్థాయి ప్రతినిధుల మహాసభ ను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ, వరంగల్ జిల్లా బాలుర సంక్షేమ హాస్టల్లో వాల్ పోస్టర్ ఆవిష్కరణ చెయ్యడంజరిగింది. ఏంఆర్పిఎస్, ఏంఎస్ఎఫ్ వరంగల్ జిల్లా ఇంచార్జ్ వంగూరు ఆనందరావు మాదిగ వరంగల్ జిల్లా ఇంచార్జి చింతం సిద్దు మాదిగ ఏం ఎస్ ఎఫ్ వరంగల్ జిల్లా ఇంచార్జ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఏం ఆర్ పి ఎస్, ఏం ఎస్ ఎఫ్ వరంగల్ జిల్లా ఇంచార్జ్ వంగూరి ఆనందం మాదిగ పాల్గొని వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా జరగనున్న ఈ జాతీయ మహాసభకు వరంగల్ జిల్లా నుండి మాదిగ విద్యార్థులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.నూతన కమిటీలో ఉన్న బాధ్యులందరూ ఈ కార్యక్రమానికి క్రమశిక్షణతో, డ్రెస్ కోడ్ అయిన నల్ల ప్యాంటు తెల్ల చొక్కా వేసుకొని హాజరు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గంగారపు మల్లన్న మాదిగ వరంగల్ తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ ఇనుముల పూర్ణయ్య మాదిగ జిల్లా సీనియర్ నాయకులు ఇసంపల్లి రాజు మాదిగ నల్లబెల్లి మండల ఇంచార్జ్ అనిల్ మాదిగ మండలం మాజీ నాయకులు కోడూరి రాజు మాదిగ సంగం మండల ఇంచార్జ్ చాడ కరుణాకర్ మాదిగ వర్ధన్నపేట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చింతం సిద్దార్థ నాయకులు పాల్గొన్నారు.

# గురువు చూపిన బాటలోనే విద్యార్థి విజయ ప్రస్థానం







### ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పిలుపు

**పర్వతగిరి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి) :** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, గురువు చెప్పే ప్రతి మాటను జీవితానికి మార్గదర్శకంగా మలుచుకోవాలని విద్యావేత్తలు పిలుపునిచ్చారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రముఖ మానవత వాది గొప్ప గురువు 2007-2010 సంవత్సరం లో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నర్సంపేట లో ఉచితంగా బిఎస్ సి గణితం బోధించి న ఉపాధ్యాయులు మూసామహమ్మద్ కి అప్పటి విద్యార్థి నేడు న్యాయవాది గా వృత్తి చేపట్టి గురువుగారికి సన్మానం చేయడం వరంగా బావించడం జరిగింది. ఈ సందర్భంగా మూసా మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ, కష్టపడి చదవడం, సమయపాలన, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు బోధించే వ్యక్తి కాదని, విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి, అతడిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, సమాజానికి బాధ్యతగల పౌరుడిగా తీర్చిదిద్దే మార్గదర్శి అని పేర్కొన్నారు. గురువు చెప్పే మాట తరగతి గదిలోనే ముగియకూడదు.. విద్యార్థి జీవితంలో ఆచరణగా మారాలి అని సూచించారు.

**చదువు భారంగా కాదు.. భవిష్యత్తుకు ఆయుధం :** ప్రస్తుత కాలంలో విద్యార్థులు చదువుతో పాటు మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, అనవసర వినోదాలకు ఎక్కువ సమయం కేటాయిస్తున్న నేపథ్యంలో విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. "మీ భవిష్యత్తును ఎవరో వచ్చి మార్చుతారని ఎదురుచూడకండి.. మీ భవిష్యత్తును మీ కష్టంతో మీరే నిర్మించుకోవాలి" అని విద్యార్థులకు స్పష్టం చేశారు. ఈరోజు చదువును నిర్లక్ష్యం చేస్తే రేపు అవకాశాల కోసం పరుగెత్తాల్సి వస్తుందని, అదే సమయంలో క్రమశిక్షణతో కష్టపడితే అవకాశాలే విద్యార్థుల తలుపు తడతాయని పేర్కొన్నారు. వైఫల్యాలకు భయపడకుండా వాటిని విజయానికి మెట్లుగా మార్చుకోవాలని సూచించారు. గురువును గౌరవించండి.. చదువును గౌరవించండి.. సమయాన్ని గౌరవించండి.. మీ జీవితాన్ని గెలుచుకోండి" అనే సందేశంతో విద్యార్థులను చైతన్యపరిచారు.

**గురుదక్షిణ అంటే ఆచరణే :** గురువు చెప్పిన మంచి మాటలను ఆచరించడమే విద్యార్థి అందించే నిజమైన గురుదక్షిణ అని పేర్కొన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని, వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. గురువు చూపిన మార్గం విజయానికి బాట.. విద్యార్థి పట్టుదల ఆ విజయానికి బలం అని పేర్కొంటూ, విద్యార్థుల జీవితాల్లో జ్ఞాన జ్యోతిని వెలిగిస్తున్న ప్రతి ఉపాధ్యాయుడికి ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# బబ్బూరి శ్రీకాంత్ గౌడ్‌కు శ్రీ మల్లికార్జున గజానన మండలి ఆత్మీయ సత్కారం



- హైదరాబాద్‌లో మర్యాదపూర్వక భేటీ.. లడ్డూ ప్రసాదం అందజేత
- పెద్దమదూరు గణనాథుడి శాశ్వత విగ్రహ, అన్నదాన దాతగా శ్రీకాంత్ గౌడ్ సేవలు
- గణపతి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కమిటీ సభ్యుల ఆకాంక్ష

**దేవరుప్పుల, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి) :** మండలం, పెద్దమదూరు గ్రామానికి చెందిన శ్రీ మల్లికార్జున గజానన మండలి కమిటీ సభ్యులు ఆదివారం హైదరాబాద్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్త, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.పెద్దమదూరులో ఇటీవల వైభవంగా జరిగిన గణపతి నవరాత్రోత్సవాల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు అందుకున్న స్వామివారి పవిత్ర లడ్డూ ప్రసాదాన్ని ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్‌కు అందజేశారు.అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి,తమ ఆత్మీయతను చాటుకున్నారు.గ్రామంలో శ్రీ మల్లికార్జున గజానన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి శాశ్వత విగ్రహ దాతగా, అన్నదాన దాతగా శ్రీకాంత్ గౌడ్ అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కొనియాడారు.భక్తిశ్రద్ధలతో, సేవాభావంతో ముందుకెళ్తున్న ఆయనపై విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో తులతూగాలని భగవంతుడిని ప్రార్థించినట్లు సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రగిరి సంపత్ కుమార్ గౌడ్ పెద్ద గౌని శ్రీనివాస్ గౌడ్ బబ్బూరి శ్రీనివాస్ గౌడ్ కారుపోతుల అశోక్ గౌడ్ పెద్దగౌని రాజు గౌడ్ బబ్బూరి నాగరాజు గౌడ్ దూడల ఉపేందర్ గౌడ్ బబ్బూరి ప్రవీణ్ గౌడ్ కారుపోతుల హరీష్ గౌడ్ బుషిగంపల శివ గౌడ్ కారుపోతుల నరేష్ గౌడ్ శ్రీ మల్లికార్జున గజానన మండలి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుందూరు వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శ



**రాయపర్తి, అక్టోబర్ 4 ప్రజా జ్యోతి :** హన్మకొండ ఏకశిలా హాస్పిటల్ డైరెక్టర్ కుందూరు వెంకట్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఆదివారం వారి స్వగ్రామం కాట్రపల్లి గ్రామంలో వారి చిత్రపటానికి పూలు సమర్పించి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బి సి/ఎస్ సి/ఎస్ టి జె ఏ సిచైర్మన్ చందా మల్లయ్య ,పాలకుర్తి బిసి ఎస్ సి ఎస్ టి-జె ఏ సి ఇంచార్జ్ డా,,కూరపాటి రమేష్ మరియు డా,,కూరపాటి రాధిక దామెర ఉపేందర్, బూడిద సునీల్ ఎల్పుగొండ గణేష్ ఎల్పుగొండ స్వామి పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు వెంకటేశ్వర స్వామి ప్రసాదం అందజేత

ప్రసాదం అందజేసిన చందు రామ్ యాదవ్ బీసీ మండల పార్టీ నాయకుడు



**రాయపర్తి అక్టోబర్ 4 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావుకు, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి ఇటీవల తిరుపతి యాత్రకు వెళ్లి వచ్చిన సందర్భంగా తీసుకు వచ్చిన తిరుమల తిరుపతి కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదం ప్యాకెట్‌ను వారి ఇంటికి వెళ్లి ఆది వారం అందించిన బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, చందు రామ్ యాదవ్ ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు లేతాకుల రంగారెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ మచ్చ శ్రవణ్, కిరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## జగతి లక్ష్మి మృతికి శ్రీరామ సహకార సమితి సంతాపం..



**పరకాల, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు గందే సదానందం సతీమణి జగతి లక్ష్మి అకాల మరణం చెందడంతో శ్రీరామ సహకార సమితి గౌరవాధ్యక్షుడు, శ్రీ భవాని కుంకుమేశ్వర దేవస్థానం చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా జగతి లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పేరుపేరునా పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. కుంకుమేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్, స్థానిక సీనియర్ వైద్యురాలు డాక్టర్ రంగు సరోజనతో పాటు శ్రీరామ సహకార సమితి సభ్యులు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపారపు సత్యనారాయణ, కొలువూరు వెంకటేశ్వరరావు, కళ్యాణ్‌రావు, కొలుగూరి కాంతారావు, భద్రయ్య, విజయ్, రాజేష్, విజేందర్‌రెడ్డి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లేశం సార్ సేవలు చిరస్మరణీయం..

సీఎస్ఐ బేతేలు ఆశ్రమంలో 6వ వర్ధంతి సందర్భంగా అన్నదానం



**పరకాల, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి) :** స్వర్గీయ కోడూరి మల్లేశం 6వ వర్ధంతిని పురస్కరించుకుని పరకాలలోని సీఎస్ఐ బేతేలు ఆశ్రమంలో విద్యార్థినీ, విద్యార్థులకు ఆయన అభిమానుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, మాజీ 1వ వార్డు కౌన్సిలర్, సమన్వయ కమిటీ సభ్యుడు మడికొండ సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహించిన సమయంలో మల్లేశం సార్ ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు అండగా నిలిచారని కొనియాడారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి తనవంతు సహాయ సహకారాలు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. అలాగే కౌన్సిలర్‌గా ఎన్నికైన అనంతరం తన వార్డులోని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బొచ్చు భాస్కర్, యూత్ కాంగ్రెస్ పరకాల మండల ప్రధాన కార్యదర్శి సిలువేరు రాఘవ, బొచ్చు మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు తీర్పు ప్రకారం షాప్ యజమానులకు నష్టపరిహారం చెల్లించాలి

### నిర్లక్ష్యం వహిస్తున్న పాలకులు అధికారులు

**నర్సంపేట అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట,కక్షపూరితంగా,నిర్లక్ష్యం చేస్తూ వ్యాపారస్తులను ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న కాంట్రాక్టర్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కోర్టు తీర్పును వక్రీకరిస్తూ ఉద్దేశపూర్వకంగా కక్ష పూరితంగా రోడ్డు పనులను నిలిపివేస్తున్నారు.రోడ్డు వెడల్పుల్లో భాగంగా షాపు యజమానులకు ఉన్న హక్కులను కోర్టు తీర్పు స్పష్టంగా నష్టపరిహారం చెల్లించాలి అని చెప్పినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు పాలకులు.కోర్టు తీర్పు ప్రకారం షాపు యజమానులకు నష్టపరిహారం చెల్లించి తక్షణమే రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకట నారాయణ ఆధ్వర్యంలో రోడ్డు పనులు పరిశీలన వ్యాపారులతో ముఖాముఖి ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర రైతు మాజీ డైరక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కాంట్రాక్టర్ గా మాదన్నపేట రోడ్డు విస్తరణ పనులను తన ఏజెన్సీకి దక్కించుకొని 9 నెలలుగా పనులను సాగదీస్తూ నత్తనడకన పనులు చేస్తున్నారు దీనితో ప్రయాణికులు వ్యాపారస్తులు తీవ్రంగాఇబ్బందులకు గురి అవుతున్నారు.రోడ్డు వెడల్పులో నష్టపోతున్నా కొందరు షాపు యజమానులు కోర్టుకు వెళ్లారు.వారికి నష్టపరిహారం ఇవ్వాలని కోర్టు తీర్పు ఇచ్చింది.కోర్టు తీర్పును వక్రీకరిస్తూ కక్షపూరితంగా మీరు కోర్టుకు వెళ్లారు కనుకనే ఈ పనులను చేయడం లేదు అంటూ బహిరంగంగా షాపు యజమానులను బెదిరింపులకు గురి చేస్తున్న పాలకులు అధికారులు,ఈ రకమైన కక్షపూరిత ధోరణితో రోడ్డు పనులను నిలిపివేయడం తగదు అని బిఆర్ఎస్ పార్టీ హెచ్చరిస్తుంది.తక్షణమే రోడ్డు పనులను పూర్తి చేసి దసరా పండుగకు ఆడపడుచులకు వ్యాపారస్తులకు ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పనులు పూర్తి చేయాలి అని ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమం లో, జిల్లా నాయకులు నల్లా మనోహర్ రెడ్డి,బి ఆర్ ఎస్ డివిజన్ కో ఆర్డినేటర్ తక్కలపల్లి రవీందర్ రావు బి ఆర్ ఎస్ డివిజన్ నాయకులు డాక్టర్ లెక్కల విద్యా సాగర్ రెడ్డి,బి ఆర్ టీ యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు,పట్టణ కార్యదర్శి వేనుముద్దుల శ్రీధర్ రెడ్డి కౌన్సిలర్లు బానోతు నవీన్ నాయక్,బుస శిరీష రాజు, మహిళ విభాగం పట్టణ అధ్యక్షురాలు వాసం కరుణ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు రాయిడి దుష్యంత్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ తాళ్ల పెల్లి రాంప్రసాద్ ,వార్డు అధ్యక్షులు కడారి కుమారస్వామి బీరం నాగిరెడ్డి, మంద ప్రసాద్,పైసా ప్రవీణ్ పెండెం వెంకటేశ్వర్లు సంపంగి సాలయ్య కందికొండ శ్రీను గాలి శ్రీను పూర్ణచందర్ హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ సీనియర్ నాయకులు మద్దెల సాంబయ్య,వెల్దండి స్వరూప వడ్లకొండ స్వరూప వాసం నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# కరెంటు కోతలపై రైతన్న కన్నెర్ర!

## కనీసం 12 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలి

## రైతు వ్యతిరేక విధానాలతో వ్యవసాయ రంగానికి నష్టం

## రావులపల్లి క్రాస్‌రోడ్డు తండా సబ్‌స్టేషన్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు, రైతుల ధర్నా

## 12 గంటల కరెంటు ఇవ్వకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం

తుంగతుర్తి, అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి): వానాకాలం సాగులో ఉన్న వరి పంటలను కాపాడేందుకు రైతులకు కనీసం 12 గంటలపాటు నాణ్యమైన త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ తుంగతుర్తి నియోజకవర్గంలోని రావులపల్లి క్రాస్‌రోడ్డు తండా 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ...విద్యుత్ కోతలు, సరఫరాలో అంతరాయాలతో పొలాలకు సాగునీరు అందక వానాకాలం వరి పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని వారు ఆవేదన



వ్యక్తం చేశారు.రైతులు వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలను కాపాడు కోవాల్సిన కీలక సమయంలో విద్యుత్ సరఫరాలో కోతలు విధించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతు న్నారని అన్నారు.

కనీసం 12 గంటలపాటు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ అందించి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు సంబంధించిన పలు అంశాల్లో ఇబ్బందులు పెరిగాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను పూర్తిస్థాయిలో అందించాలని డిమాండ్ చేశారు.విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోతే మోటార్లు పనిచేయక సాగునీరు అందక పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా ప్రస్తుత వానాకాలం పంటను కాపాడేందుకు తక్షణమే విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని కోరారు.రైతుల సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, రావులపల్లి క్రాస్‌రోడ్డు తండా సబ్‌స్టేషన్ పరిధిలో వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకపోతే రైతులతో కలిసి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ చింతకుంట్ల మనోజ్, గోపాల్ నాయక్,పూలాని నాయక్,హేమా నాయక్,బర్ల సోమన్న,తెడ్డు కృష్ణారావు,కళ్యాణ్, గునిగంటి యాదగిరి, పూర్ణ నాయక్,భాస్కర్, అవిలయ్య, సమ్మద్,యాకయ్య, బాషా, మహిళా రైతులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు 16 గంటలు నాణ్యమైన విద్యుత్ అందించాలి

ఆలేరు అక్టోబర్ 4 ( ప్రజా జ్యోతి ): యాదాద్రి భువనగిరి జిల్లాలోని రైతులకు 16 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని వర్షాలు పడకపోవడంతో పంటలు ఎండుతున్నాయని ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు.



ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్టోబర్ 5 సోమవారం రోజున ఉదయం 10:30కు భువనగిరి పట్టణంలోని విద్యుత్ శాఖ ఎస్పీ ఈ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్య వర్గ సభ్యులు జిల్లా సమితి సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కనకయ్య, వార్డు సభ్యులు కందుల మధు, జానమ్మ ప్రవీణ్ రవి రాజు ఆంజనేయులు పరశురాములు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డికి సన్మానం

ఆలేరు అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన దొంతిరి సోమిరెడ్డి ఇటీవల జరిగిన మదర్ డైరీ ఎన్నికలలో డైరెక్టర్ గా అఖండ విజయం



సాధించగా ఆదివారం మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును కలవడంతో వారు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, ఆలేరు నియోజకవర్గ నాయకులు సిరిగిరి విద్యాసాగర్ , తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని పాఠశాలల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

### – బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్ యాదవ్

మిర్యాలగూడ, అక్టోబర్ 04,( ప్రజాజ్యోతి ): ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాలలను నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తన్న పాఠశాలల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు సురేష్ యాదవ్ విద్యాశాఖ అధికారులను కోరారు.ఆదివారం స్థానికంగా మాట్లాడుతూ ఒక పాఠశాలకు మాత్రమే అనుమతి తీసుకొని నాలుగు ఐదు బ్రాంచీలను ఏర్పాటు చేసి గ్రామర్ ,టెక్నో,ఈ టెక్నో, ఒలంపియాడ్, వంటి పేర్లతో అనుమతులు లేకుండా పాఠశాల లను నిర్వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇలాంటి పాఠశాలలు పుట్టగొడుగుల్లా విస్తరిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ వంటి మహా నగరాల్లోనే కాక పట్టణాలు, పల్లెల్లో ఇలాంటి వ్యవహారాలు ఎక్కువగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి అనుమతులు లేకుండా నిర్వహిస్తూన్న పాఠశాలలపై సమగ్ర తనిఖీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని సురేష్ యాదవ్ డిమాండ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై చట్ట పరమైన చర్యలు తీసుకుని విద్యార్థుల తల్లిదండ్రుల ప్రయోజనాలను కాపాడాలని ఆయన స్పష్టం చేశారు. లేనిపక్షంలో విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



## పట్టభద్రులు ఓట్లు నమోదు చేసుకోవాలి

తుంగతుర్తి, అక్టోబర్ 4,(ప్రజాజ్యోతి): పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, రాబోయే శాసనమండలి ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ అన్నారు. మండల పరిధిలోని సంగెం




గ్రామంలో ఆదివారం నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల చేర్పింపు కార్యక్రమంలో భాగంగా పట్టభద్రులకు ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడేళ్ల పాలనపై పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, విద్యార్థుల్లో అసంతృప్తి నెలకొందని అన్నారు. ప్రభుత్వ విధానాలపై తమ అభిప్రాయాన్ని ఎన్నికల ద్వారా వ్యక్తం చేసేందుకు అర్హులైన పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసి ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా ఓటు నమోదు చేసుకునే విధానం, అవసరమైన వివరాలపై పట్టభద్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పట్టభద్రులు మల్యాల రాములు, వీరబోయిన లింగయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జటంగి రవి, మాతంగి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం అభినందనీయం

తుంగతుర్తి, అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి): అక్షర ఫౌండేషన్ సూర్యాపేట, శంకర కంటి హాస్పిటల్



హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో, సంకినేని కమలమ్మ–రామారావు జ్ఞాపకార్థం ఎస్.కె.ఆర్. కన్స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ సౌజన్యంతో ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ సంకినేని రవీందర్ రావు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంకినేని రవీందర్ రావు మాట్లాడుతూ... మారుమూల ప్రాంతాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఇటువంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. "సర్వేంద్రియాణాం నయనం ప్రధానం" అని పేర్కొంటూ, కంటి ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఐ క్యాంపులో మంచి సర్వీస్ అందిస్తున్న శ్రీలక్ష్మి పారామెడికల్ కాలేజ్ సూర్యాపేట విద్యార్థులను అభినందించారు.

ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 160 మంది కంటి సమస్యలతో వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకు న్నారు. వైద్య పరీక్షల అనంతరం 30 మందికి కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించగా, వారిని తదుపరి చికిత్స మరియు



ఆపరేషన్ల కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా, అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి, ఐ క్యాంప్ కోఆర్డినేటర్ శివ రంగ, అక్షర ఫౌండేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి అప్పారావు, దేవరకొండ సాయికుమార్, కోదాడ స్టాలిన్, జటంగి ముత్తయ్య, శంకర కంటి హాస్పిటల్ వైద్య సిబ్బంది, లక్ష్మీ పారామెడికల్ నర్సింగ్ విద్యార్థులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.v

## సూర్యాపేట నియోజకవర్గ రచయితల సంఘం ఆవిర్భావం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెం.2 లో ప్రముఖ కవి, రచయిత, మనం వికాస్ వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ అధ్యక్షతన జరిగిన రచయితల కవుల సమావేశంలో సూర్యాపేట నియోజకవర్గ రచయితల సంఘం ఏర్పాటు చేస్తున్నట్లు గణేష్ పేర్కొన్నారు.జిల్లాలో సాహిత్య, సాంస్కృతిక, కళా రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్న సాహితివేత్తలను, రచయితలను, కవులను కళాకారులను ఏకతాటిపై నడిపించడానికి రచయితల సంఘం కృషి చేస్తుందని




తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న రచయితలు, కవులు సమాజాన్ని మేల్కొలిపే విధంగా రచనలు చేసేలా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.రచనలు వెలుగులోకి తెచ్చి సమాజం చైతన్యానికి రచయితల సంఘం ఉపయోగపడుతుం దని పేర్కొన్నారు.సూర్యాపేట నియోజకవర్గ రచయితల సంఘం అధ్యక్షులుగా శీలా అవిలేను,ప్రధాన కార్యదర్శిగా గొడితాల వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులుగా పబ్బతి వెంకటేశ్వర్లు,పోతుగంటి వీరాచారి,కార్యదర్శులుగా మెంతబోయిన సైదులు,ఏబెల్ శశి,మహిళా కార్యదర్శి గా ఎన్.సి.రోజా,కార్యవర్గ సభ్యులుగా గడ్డం కృష్ణా,ఆలకుంట్ల లింగయ్య, కందుకూరి యాదగిరి,లింగాల శ్రీనివాస్,విజయ్ కుమార్, మంజు భార్గవి,షేక్ అలీమొద్దీన్,కుసుమ సిద్ధారెడ్డిని ఎన్నుకున్నట్లు తెలిపారు.గౌరవాధ్యక్షులుగా సీనియర్ రచయిత బెల్లంకొండ శ్రీరాములును ఎన్నుకున్నట్లు తెలిపారు.

## ప్రజాసేవకు గౌరవ డాక్టరేట్

### డా. పిల్లుట్ల రఘుకు ఘన సన్మానం

### ప్రజల కోసం నిరంతర సేవే లక్ష్యం..

### గౌరవ డాక్టరేట్‌తో మరింత బాధ్యత

గరిడేపల్లి,అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి): ప్రజా సంక్షేమం,సామాజిక సేవా కార్యక్రమాల్లో నిరంతరం తన వంతు సేవలందిస్తున్న హుజూర్ నగర్ నియోజకవర్గ



బీఆర్ఎస్ నాయకుడు డా.పిల్లుట్ల రఘుకు అరుదైన గౌరవం దక్కింది.ఆయ న సేవలను గుర్తిస్తూ ఇటీవల గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయ డంతో గరిడేపల్లి మండల బీఆర్ ఎస్ నాయకులు ఘనంగా సన్మా నించారు.మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో రఘుకు శాలువా కప్పి,పూలమా లలు వేసి అభినందనలు తెలిపా రు.ప్రజల సమస్యలపై స్పందిస్తూ ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో భాగ స్వామ్యమవుతూ రఘు అంది స్తున్న సేవలకు గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ప్రజలతో మమేకమై వారి శ్రేయస్సు కోసం పనిచేసే వ్యక్తిగా రఘుకు ఈ గుర్తింపు దక్కడం గరిడేపల్లి, హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలకు గర్వకారణ మని వారు పేర్కొన్నారు.భవిష్యత్తులో కూ డా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు.సన్మా నానికి స్పందించిన డా.పిల్లుట్ల రఘు మాట్లాడుతూ తనపై అభిమానంతో ఘనంగా సన్మా నించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు లభించిన గౌరవం మరిం త బాధ్యతను పెంచిందన్నారు. పదవులు,గౌరవాల కంటే ప్రజల అభిమానం తనకు ఎంతో విలువైనదని,ప్రజల కోసం పనిచేయ డమే తన లక్ష్యమని తెలిపారు.తన శ్వాస ఉన్నంత వరకు ప్రజల కోసమే పనిచేస్తా నని,ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల్లో తన వంతు కృషి కొనసాగిస్తానని రఘు స్పష్టం చేశారు.తనపై నమ్మకం ఉంచి అభిమానంతో అండగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గడేపల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్, సింగిల్ విండో మాజీ చైర్మన్ వీరం రెడ్డి శంబిరెడ్డి, గుత్తికొండ వెంకటరమణా రెడ్డి, మన్నెం వేణు యాదవ్, సర్పంచులు మాలోతు సుధాకర్, వాంకుడోత్ రవి నాయక్, మచ్చ ముత్తమ్మ మురళి, మాజీ సర్పంచులు నల్లపాటి వీరమ్మ భాస్కర్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార సమరభేరికి సన్నాహాలు

### కాన్షీరాం వర్ధంతి సందర్భంగా అక్టోబర్ 9న హైదరాబాద్‌లో సభ

వలిగొండ అక్టోబర్ 04(ప్రజాజ్యోతి న్యూస్): బీఎస్పీ వ్యవస్థాపకులు కాన్షీరాం వర్ధంతి సందర్భంగా అక్టోబర్ 9న హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'బహుజన రాజ్యాధికార సమరభేరి' సభకు సంబంధించిన గోడపత్రికను వలిగొండ మండలంలో బీఎస్పీ భువనగిరి అసెంబ్లీ అధ్యక్షుడు సుక్క శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆదివారం విడుదల చేశారు. కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల లింగస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి, బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచే యాలని పిలుపునిచ్చారు. బహుజను లకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని అన్నారు.అసెంబ్లీ అధ్యక్షుడు సుక్క శ్రీకాంత్ మాట్లాడుతూ వలిగొండ మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేసి, బహుజన సమాజంలో రాజకీయ చైతన్యం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మస్కు నరసింహ, వీర్లపల్లి పరశురాములు, అరూర్ సెక్టార్ అధ్యక్షులు ముప్పిడి నవీన్, గోపరాజుపల్లి సెక్టార్ అధ్యక్షులు సలిగంజి నవీన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## డివిజన్ 4వ తరగతి ఉద్యోగుల సమితి నూతన కార్యవర్గం ఎన్నిక

తుంగతుర్తి, అక్టోబర్ 4,(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో డివిజన్ 4వ తరగతి ఉద్యోగుల సమితి నూతన కార్యవర్గాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంటేపాక సోమేష్, జిల్లా అధ్యక్షుడు నాగయ్య, శ్రీను, లింగయ్య, దశరథల సమక్షంలో ఆదివారం ఎన్నుకున్నారు. నూతన డివిజన్ అధ్యక్షుడిగా ఎన్.సోమనర్సయ్య అసోసియేషన్ అధ్యక్షుడిగా ప్రమోద్, ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా రాములు, సంయుక్త కార్యదర్శిగా హరిత, కోశాధికారిగా జోవెల్ రాజు, కో ఆప్షన్ నెంబర్ యాకుబ్, ప్రచార కార్యదర్శిగా బుచ్చయ్య, ఈసీ మెంబర్లుగా మంజల, యల్లయ్య, మల్లయ్యలను ఎన్నుకున్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తమవంతు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన వారందరికీ నూతన అధ్యక్షుడు సోమనర్సయ్య అన్నారు. అనంతరం వారికి ఆ సంఘం నాయకులు అభినందనలు తెలుపుతూ శాలువా, పూలదండలతో సన్మానించారు. ఉద్యోగుల సమస్యలు, హక్కులను పరిరక్షణను నూతన కమిటీ కట్టుబడి పనిచేయాలని కార్యవర్గ సభ్యుడు రాష్ట్ర అధ్యక్షుడు, జిల్లా నాయకులు పేర్కొన్నారు.



## కోహెన్స్ లైఫ్ సెన్సెస్ సేవలు అభినందనీయం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04(ప్రజా జ్యోతి): కోహెన్స్ లైఫ్ సెన్సెస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని భరోసా



సెంటర్ లో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్ డీఎంహెచ్ఓ డాక్టర్ పెండెం వెంకటర మణతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లలేని ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకర మని అన్నారు.పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించేందుకు కోహెన్స్ లైఫ్ సెన్సెస్ చేస్తున్న సేవలు అభినం దనీయమన్నారు.ఈ వైద్య శిబిరంలో బీపీ,షుగర్,గుండె సంబంధిత పరీక్షలు, మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు, ఇతర ఆరోగ్య సమస్యలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, వైద్యుల సూచనల మేరకు ఉచితంగా మందులను అందించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ధారవత్ విజయ నాయక్, లింగ నాయక్,శ్రీహాన్ హాస్పిటల్ డాక్టర్ గిరిధర్ రెడ్డి, విజిత రెడ్డి, అర్థో వెంకటేష్,కోహెన్స్ లైఫ్ సెన్సెస్ యూనిట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఊర పండగ

**డిచ్‌పల్లి అక్టోబర్ 4** డిచ్‌పల్లి మండలం దూస్‌గాం గ్రామంలో ఆదివారం ఊర పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఊరేగింపులు, డప్పు చప్పుళ్లు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల మధ్య బోనాలు సమర్పించారు. గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో విడిసి చైర్మన్ బొల్లారం జనార్ధన్, సభ్యులు కొండా సత్యం, గొల్ల రాజు, గంగాధర్, భూషణ్, సాత్విక్, ముల్కా సువర్ణ వెంకట్, ఉప సర్పంచ్ కొండ మురళి, గ్రామ పెద్దలు రాజేశ్వర్, నరసింమ రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.





# మన అడవులు.. మన ప్రాణాలు.. మన బాధ్యత

**ఇందల్వాయి: ( ప్రజా జ్యోతి ) అక్టోబర్. 4.** ఇందల్వాయి అటవీ రేంజ్ పరిధిలో వన్యప్రాణి వారోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అక్టోబర్ 2 నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా "మన అడవులు.. మన ప్రాణాలు.. మన బాధ్యత" అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి మోహన్ భట్ మాట్లాడుతూ.. అటవీ రక్షణతో పాటు వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత








అన్నారు. ఇందల్వాయి రేంజ్ పరిధిలోని ప్రతి సెక్షన్‌లో సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు అటవీ, వన్యప్రాణుల సంరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అడవులను అక్రమంగా నరికివేసే వారిపై అప్రమత్తంగా ఉండాలని, చెట్లను రక్షిస్తే అవే మన భవిష్యత్‌ను కాపాడతాయని అన్నారు. అడవుల్లోని వన్యప్రాణులను సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి అడవులు, వన్యప్రాణుల పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. ర్యాలీలో సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, అటవీ సిబ్బంది, గ్రామస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ రేంజ్ అధికారి కృతజ్ఞతలు తెలిపారు. అటవీ, వన్యప్రాణుల సంరక్షణలో అందరూ ఐకమత్యంతో పనిచేయాలని ఆయన సూచించారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం అన్నారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త సూరంపల్లి ప్రభాకర్ గత వారం రోజుల క్రితం పరమవదించారు వారి కుటుంబానికి ఆర్థికంగా కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆదేశానుసారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని తెలిపారు.

# ఓట్ బచావో - దేశ్ బచావో ఈసీ జ్ఞానేష్ కుమార్‌ని వెంటనే తొలగించాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి ఆదేశాల సిరికొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. దేశవ్యాప్తంగా దాదాపు 13 కోట్ల మంది ఓటర్ల పేర్లను ఏకపక్షంగా తొలగించి, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తూ, అధికార బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న కేంద్ర ఎన్నికల కమిషనర్ (ఈసీ ) జ్ఞానేష్ కుమార్ చర్యలకు వ్యతిరేకంగా ఈ భారీ ర్యాలీ నిర్వహించాము. ఈ నిరసన కార్యక్రమాన్ని: సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు




రోండ్ల గోవర్ధన్ మాజీ మండల అధ్యక్షులు భాకారం రవి సిరికొండ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మరియు అనుబంధ సంఘాల నాయకులందరం కలిసి భారీ ఎత్తున విజయవంతం చేశారు



# హత్నూర రెసిడెన్షియల్ కాలేజీలో విద్యార్థుల గొడవ

- ప్రిన్సిపల్ శంకర్ నాయక్ అసమర్థత
- పట్టించుకోని ఉన్నంత అధికారులు

**నర్సాపూర్ 4 అక్టోబర్ (ప్రజాజ్యోతి)** మండల కేంద్రమైన హత్నూర ఆదివారం నాడు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ శంకర్ నాయక్ అసమర్థత వల్ల విద్యార్థులు తరచూ గొడవలు చేస్తూ కొట్టుకుంటూ గాయాల పాలవుతున్నారు విచ్చలవిడిగా రోడ్లపై తిరుగుతున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపాల్‌ను ఆయనకు సహకరిస్తున్న పి,టి ప్రశాంత్ గౌడ్,పి,డి,వాసు గార్లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది విద్యార్థులు క్రమశిక్షణ లేకుండా తిరగడం కొట్టుకోవడం గాయాల పాలవడం పూర్తిగా ప్రిన్సిపాల్ అక్కడ ఉండబడే స్టాఫ్ అసమర్థత వల్లనే జరుగుతున్నాయని ఎంఎస్పి జిల్లా కార్యదర్శి గంధగల్ల ప్రసాద్ మాదిగ ఆరోపించారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే నంబర్ వన్ గా ఉన్నటువంటి హత్నూర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎంతోమంది విద్యార్థులకు భవిష్యత్తును ఇచ్చిందని



అన్ని రంగాల్లో ఉద్యోగాలు చేస్తు విధులు నిర్వహిస్తున్నారు కానీ అప్పుడు నంబర్ వన్ గా ఉన్న రెసిడెన్షియల్ని జీరో స్థాయికి దిగజారిసినటువంటి ప్రిన్సిపాల్ అతనితోపాటు కొంతమందిని సస్పెండ్ చేయాల్సింనా బాధ్యత ప్రభుత్వం మీద ప్రభుత్వ అధికారుల మీద ఉన్నదని వారు అన్నారు త్వరలోనే ఇట్టి విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు కార్యక్రమంలో స్టేట్ ఎన్,ఎస్,యు ఐ సెక్రటరీ సాయి ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు నల్లోల్ల మొగులయ్య మాదిగ ఎమ్మెస్ ఎఫ్ జిల్లా నాయకులు మహేష్ ఎల్లయ్య మాదిగ రాజు మాదిగ పెంటయ్య మహిపాల్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# 108 అంబులెన్స్‌లోనే ప్రసవం



**108 అంబులెన్స్‌లోనే ప్రసవం** రాయికోడ్ అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి): రాయికోడ్ మండల సంగాపూర్‌కు చెందిన లక్ష్మి (29) ఆదివారం మధ్యాహ్నం పురిటి నొప్పులతో బాధపడుతుండటంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. వెంటనే జరాసంగం 108 సిబ్బంది ఆమెను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో పురిటి నొప్పులు అధికమయ్యాయి. దీంతో 108 సిబ్బంది ఈశ్వంటి సాయికుమార్ అంబులెన్స్‌లోనే ప్రసవం చేయగా,లక్ష్మి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లీబిడ్డలను రాయికోడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు తల్లీబిడ్డలను పరీక్షించి ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు.

# ఘనంగా హాజరత్ మహబూబ్ సుభహానీ గంధం మహోత్సవం

- భక్తిశ్రద్ధలతో గంధం ఊరేగింపు.. ప్రత్యేక ప్రార్థనలు, అన్నదానం

**రాయికోడ్ అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో హాజరత్ మహబూబ్ సుభహానీ గంధం మహోత్సవాన్ని శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. మజీద్ సదర్ మక్బూద్ మియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు మత పెద్దలు, భక్తులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మసీదు నుంచి గంధాన్ని డప్పు చప్పుళ్లు, ఖవ్వాలీల నడుమ భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం గ్రామ శివారులోని ఈద్గా సమీపంలో ఉన్న హాజరత్ మహబూబ్ సుభహానీ దర్గాకు చేరుకున్నారు. దర్గా వద్ద గంధం పూసి, దట్టిని కప్పి, పూలమాలలు సమర్పించారు. ఫాతెహా నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు దర్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. గంధం మహోత్సవానికి వచ్చిన భక్తుల కోసం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కార్యక్రమం




ప్రశాంతంగా కొనసాగింది. కార్యక్రమంలో మజీద్ నాయబ్ సదర్ మౌలానా ఫషియొద్దీన్, కమిటీ సభ్యులు మహమ్మద్ అరిఫ్, మహమ్మద్ జావీద్, స్థానిక సర్పంచ్ రాధాతుకారం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల కేదారినాథ్ పాటిల్, టెంపుల్ చైర్మన్ సతీష్ కుమార్,మార్కెట్ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, నాయకులు బి. సంఘమేశ్వర్ పటేల్, ఎం. సంఘమేశ్వర్, వివిధ గ్రామాల సర్పంచులు, మత పెద్దలు, నిర్వాహకులు, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ కోతలపై రైతుల ఆగ్రహం.. సబ్‌స్టేషన్ ముట్టడి

**కల్హేర్, అక్టోబర్ 4, ప్రజాజ్యోతి:** కల్హేర్ మండల కేంద్రంలో విద్యుత్ కోతలు, లోవోల్టేజీ సమస్యలపై రైతులు, బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఆందోళనకు దిగారు. వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సరఫరా చేయడం లేదని ఆరోపిస్తూ కల్హేర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించి నిరసన తెలిపారు. వ్యవసాయ మోటార్లకు తరచూ లోవోల్టేజీ రావడంతో మోటార్లు కాలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ కోతల కారణంగా పంటలకు నీరందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఆందోళన సందర్భంగా సబ్‌స్టేషన్‌లోని ఫర్నిచర్, రికార్డులు చిందరవందరగా మారినట్లు సమాచారం.




సమాచారం అందుకున్న పోలీసులు సబ్‌స్టేషన్‌కు చేరుకుని రైతులు, నాయకులతో మాట్లాడి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నచ్చజెప్పారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ ఆందోళనలో. మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, ఆత్మ మాజీ చైర్మన్ రాంసింగ్, ఎంపీటీసీ/సర్పంచ్ ఎం. సంగన్న, పెరుమాళ్ల బాలయ్య,. టీ రాములు. బాగారెడ్డి. కుమ్మరి సాయిలు తదితర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## తూప్రాన్‌లో భారీ ప్రాజెక్టుకు
# శుభారంభం.. అమూల్ డైరీకి భూమిపూజ




**తూప్రాన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 04:** తూప్రాన్‌లో ప్రతిష్టాత్మక అమూల్ సాబర్ డైరీ తెలంగాణ ప్రాజెక్టుకు ఆదివారం ఘనంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తూప్రాన్‌కు చేరుకున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వర్గంటి రామ్మోహన్ గౌడ్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి రామ్మోహన్ గౌడ్ అమూల్ సాబర్ డైరీ తెలంగాణ ప్రాజెక్టు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ఏర్పాటుకు సంబంధించిన అంశాలను పరిశీలించి, తూప్రాన్ ప్రాంతంలో అమూల్ డైరీ ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలపై చర్చించారు. తూప్రాన్‌లో అమూల్ డైరీ ప్రాజెక్టు ఏర్పాటు కావడం పారిశ్రామిక అభివృద్ధికి, స్థానికంగా ఉపాధి అవకాశాల పెంపునకు దోహదపడుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా పాడి రైతులకు తమ ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు లభించడంతో పాటు పాడి పరిశ్రమకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. అమూల్ ప్రాజెక్టు ఏర్పాటుతో తూప్రాన్ ప్రాంతానికి మరింత గుర్తింపు లభించడంతో పాటు స్థానికంగా అభివృద్ధి, ఉపాధి అవకాశాలకు కొత్త మార్గాలు ఏర్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో పరిశ్రమల అభివృద్ధి, ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ
# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన అనిల్ రెడ్డి



**గజ్వేల్,అక్టోబర్4 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తూప్రాన్‌లో నిర్వహించిన కార్యక్రమాన్ని ముగించుకుని హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణంలో ఉన్న మంత్రి శ్రీధర్ బాబును మనోహరాబాద్ వద్ద అనిల్ రెడ్డి ఆత్మీయంగా కలుసుకున్నారు. రాష్ట్ర మాజీ సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల మహిపాల్ రెడ్డితో కలిసి అనిల్ రెడ్డి మంత్రికి స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ సిద్దిపేట జిల్లా, గజ్వేల్ ప్రాంతంలోని పలు అభివృద్ధి అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, పరిశ్రమల ప్రోత్సాహం, ఐటీ రంగంలో రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు తీసుకురావడం వంటి అంశాలపై ఈ సందర్భంగా చర్చించినట్లు అనిల్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన అభినందించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసిన సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని, ముఖ్యంగా యువతకు మెరుగైన అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి విద్యుత్
# అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

◆ మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ వేణు చక్రవర్తి



**నంగునూర్ అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి):-** కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి విద్యుత్ అందించడంలో పూర్తిగా విఫలమైందని మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ వరదోలు వేణు చక్రవర్తి అన్నారు ఆదివారం నాడు మండల పరిధిలోని పాలమాకులలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇస్తానని చెప్పి రైతులను మోసం చేసేస్తుందని కనీసం వ్యవసాయానికి 8 గంటల విద్యుత్ కూడా ఇవ్వడం లేదన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్ కొరత లేకుండా నిరంతరంగా సుమారు 18గంటల కరెంటును అందించిన గంట టిఆర్ఎస్ పార్టీకే దక్కింది అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం మాటల్లో తప్ప చేతల్లో లేదన్నారు గ్రామాల్లో లో వోల్టేజ్ కారణంగా ట్రాన్స్ఫారం లు మోటర్లు కాలిపోయినప్పటికీ విద్యుత్ అధికారులు కాంగ్రెస్ నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రతిపక్షంలో ఉన్న బి ఆర్ యస్ పై బురద చాల్లే ప్రయత్నం చేస్తున్నారు మళ్ళీ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ చామంతుల కనకరాజు మాజీ వార్డు సభ్యులు రాజయ్య చంద్రయ్య యాదయ్య లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హక్కుల పోరాట సభను విజయవంతం చేయాలి

◆ దుబ్బాకలో అక్టోబర్ 9న బీసీ హక్కుల పోరాట సభ



**తొగుట, అక్టోబర్ 04(ప్రజాజ్యోతి):** సిద్దిపేట జిల్లా దుబ్బాకలో అక్టోబర్ 9వ తేదీన నిర్వహించనున్న బీసీ హక్కుల పోరాట భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ తొగుట మండలంలో విస్తృత ప్రచారం చేపట్టారు. తొగుట మండల బీసీ ముఖ్య నాయకులతో దుబ్బాక బీసీ నాయకులు బంగారయ్య ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సభకు తొగుట మండలం నుండి పార్టీలకు అతీతంగా భారీ ఎత్తున బీసీ నాయకులు, యువకులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తొగుట మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన కోసం కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. బీసీల హక్కులు, రిజర్వేషన్ల సాధన ఆవశ్యకతను వివరిస్తూ ఇంటింటికీ కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తొగుట మండల బీసీ నాయకులు వెంకటేశం, అక్కారం సత్తయ్య, కుర్ర యాదగిరి, రమేష్, చిప్ప నరసింహులు, కొలుగూరు కరుణాకర్, గోడుగు నర్సింలు, వివిధ గ్రామాల బీసీ ముఖ్య నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# సడన్ బ్రేక్‌తో ప్రమాదం.. బైక్ రైడర్‌కు గాయాలు



**కొండపాక, అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి):** కారు డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వస్తున్న అవెంజర్ బైక్ కారును ఢీకొన్న ఘటన ఆదివారం మధ్యాహ్నం కొడకండ్ల గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. మధ్యాహ్నం 12 గంటల సమయంలో కార్ నంబర్ ౧+ 08౧౧/= 4827 డ్రైవర్ సడన్‌గా బ్రేక్ వేశాడు. దీంతో వెనకాలే వస్తున్న అవెంజర్ బైక్ ౡా 02 ఫీ+ 7860 రైడర్ అదుపుతప్పి కారును వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బైక్ రైడర్ చేతికి ఫ్రాక్చర్ అయినట్లు సమాచారం. వెంటనే చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఇదివరకే కేటాయించిన స్థలంపై వివాదాలు తగవు

**కొండపాక అక్టోబరు 4 (ప్రజా జ్యోతి):-** కొండపాకలోని సర్వే నంబర్లు 731, 733 లలో ఉన్న 2 ఎకరాల 18 గుంటల భూమిలో మా పూర్వీకుల నుంచి ఉపయోగించుకుంటున్న 'దొడ్ల అడుగు' భూమితో పాటు దానికి ఆనుకొని ఉన్న మిగులు భూమిని రెడ్డి కుల సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అప్పటి సర్పంచ్ చిట్టి మాధురి హయాంలో గ్రామపంచాయతీ తీర్మానం చేసి అధికారికంగా కేటాయించారని కొండపాక రెడ్డి సంఘం అధ్యక్షుడు దొమ్మాట మహిపాల్ రెడ్డి, రామకృష్ణారెడ్డి , మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పేర్కొన్నారు . ఈ విషయాన్ని తాహసిల్దార్ కు వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. అనవసరమైన తగువులాట పెట్టించే విధానం సరైంది కాదన్నారు. అప్పటి ప్రభుత్వంలో కొండపాకకు మంజూరైన 10 కోట్ల నిధుల్లోంచి, రెడ్డి భవన నిర్మాణానికి సుమారు 20-25 లక్షలు కూడా మంజూరు చేశారని పేర్కొన్నారు. అనివార్య కారణాల వల్ల అప్పట్లో ఆ పనులు నిలిచిపోయాయని ప్రస్తుతం తిరిగి పనులు ప్రారంభించే సన్నాహాల్లో ఉండగా, స్థానిక పాలకవర్గం కక్ష సాధింపునకు పాల్పడుతోందన్నారు. కోతుల బెడద ఉందని, బతుకమ్మ పండుగకు చదును చేయాలని, 'బీట్' ఏర్పాటు చేయాలని కుంటి సాకులు చెబుతూ.. మా భూమిపై ఉద్దేశపూర్వకంగా వివాదాలు సృష్టిస్తున్నారన్నారు. గ్రామాభివృద్ధి ముసుగులో మాకు చెందాల్సిన భూమిని కాజేయాలనే దురుద్దేశంతోనే ఈ చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గ్రామాభివృద్ధి పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే, గ్రామంలో కబ్జాకు గురైన ఎన్నో ఇతర ప్రభుత్వ భూములను బయటకు తీసి గ్రామావసరాలకు వాడుకోవాలని సూచించారు. కానీ వాటిన్నిటిని వదిలేసి ఇదివరకే మాకు కేటాయించిన స్థలంపై పదే పదే వివాదం సృష్టించడం సరికాదన్నారు. రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి, నిష్పక్షపాతంగా విచారణ జరిపి ఈ వివాదానికి శాశ్వత ముగింపు పలకాలని కోరారు.

## కొండపోచమ్మ తల్లిని
# దర్శించుకున్న యువతరం యూత్ నాయకులు

◆ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు ◆ గ్రామాభివృద్ధికి కృషి చేస్తాం
◆ కొమ్ము నరేష్ యాదవ్



**గజ్వేల్,అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి):** గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామానికి చెందిన యువతరం యూత్ నాయకులు ఆదివారం కొండపోచమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా యువతరం యూత్ అధ్యక్షుడు కొమ్ము నరేష్ యాదవ్ మాట్లాడుతూ.. యువతలో భక్తిభావంతో పాటు ఐక్యత, సేవాభావాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు యువతలో సానుకూల ఆలోచనలు పెంపొందించడంతో పాటు సమాజ సేవకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. యువత భక్తితో పాటు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కొండపోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని, యువతరం యూత్ ఆధ్వర్యంలో భవిష్యత్‌లో మరిన్ని ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి యువతను చైతన్యపరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు గుగ్గులోత్ శివకుమార్, ఉపాధ్యక్షుడు రుద్రారం రాజు, ప్రధాన కార్యదర్శి ఎర్రబోయిన నాగరాజు, కోశాధికారి దివిటి శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శులు గొడుగు శ్రీకాంత్, గూడూరి ప్రశాంత్, కార్యవర్గ సభ్యులు డాకూరి మహిపాల్, సింగరమైన ప్రవీణ్, చిర్ల స్వామి, రాజయ్య, బాబు, దుర్గయ్య, శేఖర్, బిక్షపతి, కృష్ణ, అనిల్, నర్సింలు, యాదగిరి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# చక్రధర్ గౌడ్ ఖబర్దార్



◆ అసత్య ఆరోపణలను సహించేది లేదు
◆ హరీష్ రావుకు కోవర్టుగా చక్రధర్ గౌడ్
◆ చక్రధర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి
◆ హరికృష్ణ సారధ్యంలో కాంగ్రెస్ బలోపేతం

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి):-** సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణపై చక్రధర్ గౌడ్ చేస్తున్న అసత్య ఆరోపణలను సహించేది లేదని సిద్దిపేట కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, ఖలీముద్దీన్, దాస అంజయ్య లు హెచ్చరించారు. సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా చక్రధర్ గౌడ్ హరికృష్ణపై చేసిన ఆరోపణలలో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుకు పూజల హరికృష్ణ కోవర్టు అనడం తో పాటు కోకాపేటలో హరికృష్ణకు 400 గజాల స్థలం ఇచ్చాడని చక్రధర్ గౌడ్ చేసిన ఆరోపణలు నిరూపించాలని, లేని యెడల చక్రధర్ గౌడ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చక్రధర్ కు చిత్తశుద్ధి ఉంటే తను చేసిన ఆరోపణలపై సిద్దిపేట బస్టాండ్ వద్దకు చర్చ కు రావాలని అన్నారు. లేని యెడల తన వక్రబుద్ధి మార్చుకొని అంబేద్కర్ వద్ద బహిరంగ క్షమాపణ చెప్పి ముక్కు నెలకు రాయాలన్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ నాయకుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. సిద్దిపేటలో త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ పెట్టబోతున్నాడనే భయంతోనే చక్రధర్ గౌడ్ ఇటువంటి నిరాధార ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు. హరీష్ రావుకు కోవర్ట్ గా పనిచేస్తున్న చక్రధర్ గౌడ్ కాంగ్రెస్ పై బురద చల్లడానికి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. సోషల్ మీడియాలో ఆసుపత్రులు, కళాశాలలు, భూముల పేరిట వీడియోలు చేస్తూ బ్లాక్మెయిల్ కు పాల్పడుతూ సొమ్ము కాజేసుకుంటున్నాడని మండిపడ్డారు. సిద్దిపేటలో కాంగ్రెస్ నాయకులమంతా కలిసికట్టుగా ఉన్నామని ఈ నెలలో జరగబోయే సీఎం రేవంత్ రెడ్డి సభను కూడా విజయవంతం చేస్తామని తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ సారధ్యంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు మరింత బలోపేతం అవుతుందని అన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

◆ సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన భూపాల్ గౌడ్



**మిడిదొడ్డి, అక్టోబర్ 4, (ప్రజా జ్యోతి):** పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఆపద సమయంలో అండగా నిలుస్తుందని మిడిదొడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చెన్నై భూపాల్ గౌడ్ అన్నారు. ఆదివారం మిడిదొడ్డి మండల పరిధిలోని అల్వాల గ్రామానికి చెందిన ఎండీ ఫయాజ్‌కు మంజూరైన రూ.39 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సమయంలో సహాయం అందించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎండీ అర్షద్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నిరుటి రాజు, అల్వాల గ్రామ కమిటీ సభ్యులు మాట్టే సత్యనారాయణరెడ్డి, బొమ్మ సిరియాలు, జగ్గ రాజమల్లు, ఎర్రోళ్ల నర్సింలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంజరి మల్లేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ ఏదుల్, రంగమైన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డీసీఎం ఢీకొని బైక్‌దారుడి మృతి




**కొండపాక, అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన కుకునూరుపల్లి మండల పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. ఎండీ మసూద్ అలీ (42), తండ్రి యూసుఫ్ అలీ, తన బైక్ (ౡా 36 జు 3580)పై తిమ్మాపూర్ గ్రామానికి వెళ్లి పని ముగించుకుని కుకునూరుపల్లికి తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో రాయవరం గ్రామ శివారులోకి రాగానే ఎదురుగా వస్తున్న డీసీఎం వాహనం (ౡా 29 ఎ 2726) డ్రైవర్ గడ్డ మహేష్, తండ్రి యాదగిరి, పొన్నాల మండలం శామీర్‌పేట గ్రామానికి చెందిన వ్యక్తి, అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి డీసీఎం వెనుక భాగంలోని రైలింగ్‌తో మసూద్ అలీని ఢీకొట్టాడు. దీంతో ఆయన బైక్‌తో సహా కిందపడిపోగా తలకు, చేతులకు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా, ఆదివారం ఉదయం మసూద్ అలీ మృతి చెందాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



**కొండపాక, అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి):** వేగంగా వెళ్తున్న కారు ముందు వెళ్తున్న టాటా ఏస్ ఆటోను ఢీకొట్టడంతో, ఆటో ముందున్న స్కూటీని ఢీకొన్న ఘటన ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం నెక్సాన్ కారు నంబర్ ౡా 02 ఫీఎ 9136 డ్రైవర్ కారును వేగంగా నడుపుతూ వెళ్లి ముందు వెళ్తున్న టాటా ఏస్ ఆటో నంబర్ ౡా 20 ౧జ 0408ను వెనుక నుంచి ఢీకొట్టాడు. దీంతో ఆటో ముందుకు వెళ్లి, ముందు వెళ్తున్న స్కూటీ నంబర్ ౧+ 36 9663ను ఢీకొట్టింది. స్కూటీపై ప్రయాణిస్తున్న కొడకండ్ల గ్రామానికి చెందిన తుప్పతి వినయ్, తండ్రి రాములు చేతికి ఫ్రాక్చర్ అయినట్లు సమాచారం. వెంటనే చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## డ్రైనేజీలు, డివైడర్లు పనుల నిర్మాణాన్ని
# పరిశీలించిన ఆర్ అండ్ బి, డిఈఈ వెంకటేష్




**దౌల్తాబాద్, అక్టోబర్. 04. ( ప్రజా జ్యోతి )** మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో పలు ప్రాంతాల్లో డ్రైనేజీలు డివైడర్ల నిర్మాణానికి సంబంధించిన పనులను చేపట్టేందుకు పరిశీలించిన ఆర్ అండ్ బి, డి ఈ ఈ వెంకటేష్ . ఆదివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని డ్రైనేజీ, డివైడర్ల కోసం ఎంపీ రఘునందన్ రావు కు వినతి పత్రం ఇవ్వగా వారి ఆదేశాల మేరకు దౌల్తాబాద్ మండల కేంద్రంలోని నిర్మాణం చేపట్టబోయే పనులను గ్రామ సర్పంచ్ ముచ్చుమరి అనురాధ రమేష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ అండ్ బి రోడ్లకు ఇరువైపులా డ్రైనేజీలను, డివైడర్లు అవసరమైన ప్రాంతాలను అధికారులకు చూపించమన్నారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా డ్రైనేజీలను,డివైడర్ల పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం దౌల్తాబాద్ పర్యటనలో భాగంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించి డ్రైనేజీలు, డివైడర్ల పనులను మంజూరు చేసినందుకు మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలను తెలియజేసిన సర్పంచ్ ముచ్చుమరి అనురాధ రమేష్. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి, ఏ ఈ చంద్రశేఖర్, ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మోమిన్‌పేటలో శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ ప్రారంభం

**24 గంటల అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి**



మోమిన్ పేట్ అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి) : మోమిన్‌పేట మండల కేంద్రంలో న్యూ బస్టాండ్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఆసుపత్రిని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుభాష్ గౌడ్, రావులపల్లి సర్పంచ్ యాదవ రెడ్డి, డాక్టర్ జిమ్మే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పటల్ మేనేజ్మెంట్ మహమ్మద్ హర్షద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్‌ను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఆసుపత్రిలో 24 గంటల ఎమర్జెన్సీ సేవలు, జనరల్ మెడిసిన్, డయాగ్నొస్టిక్ సేవలు, ఫార్మసీ, డయాగ్నొస్టిక్ ల్యాబ్ వంటి పలు వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. డాక్టర్స్ అందుబాటులో ఉంటారన్నారు మోమిన్‌పేటతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఆస్పత్రి మేనేజ్మెంట్ మహమ్మద్ హర్షద్ ను అభినందించారుఅనంతరం ఆసుపత్రి సిబ్బంది డాక్టర్లను నాయకులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో డాక్టర్స్ గంగాధర్ రఫీ యుద్దీన్ శ్రావణ్ నాయకులు మల్లయ్య ఏ రాజ్ పాషా పడియాల బాబు.బాబుమియా ప్రవీణ్ నర్సింలు మానేయ్య స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## చౌడాపూర్ మండల టీయూడబ్ల్యూజే హెచ్ 143 మండల కమిటీకి ఏకగ్రీవ ముద్ర

- చౌడాపూర్ మండల టియుడబ్ల్యూజేహెచ్ 143 మండల కమిటీ అధ్యక్షులు రామస్వామి
- మండల ఉపాధ్యక్షులు కొత్తపల్లి జోగు శ్రీనయ్య







చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి), అక్టోబర్ 04 : వికారాబాద్ జిల్లా కమిటీ సూచనల మేరకు పరిగి నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే--హెచ్ 143 చౌడాపూర్ మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది.చౌడాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఈ ఎన్నిక కార్యక్రమానికి పరిగి డివిజన్ అధ్యక్షులు వి.శ్రీనివాసరావు, సీనియర్ యూనియన్ నాయకులు కే.శ్రీని వాస్, ఉపాధ్యక్షులు వి.శ్రీనివాస్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పందాల సురేష్,డివిజన్ కార్యదర్శి కోస్గి కుమార్ హాజరై నూతన కమిటీని ఎన్నుకున్నారు.నూతన కమిటీ అధ్యక్షుడిగా కామారం రామస్వామి,ప్రధాన కార్యదర్శిగా కె.యశ్వంత్,ఉపాధ్యక్షుడిగా కొత్తపల్లి జోగు శ్రీనయ్య,కార్యదర్శులుగా పరిగి అశోక్,పుర్సంపల్లి కొత్త యాదయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బి.వెంకటేష్,కోశాధికారిగా సంటి చందు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా నసీర్, బుచ్చయ్య, కోస్గి కుమార్, ఎం.కొండయ్య, శేఖర్, బ్యాగరి శ్రీను, కావాలి నవీన్, మొగిలిగిద్ద గిరి, హన్మంత్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జర్నలిస్టుల హక్కుల కోసం ఐక్యంగా పోరాటం ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కామారం రామస్వామి మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమమే మా కమిటీ ప్రధాన లక్ష్యం. జర్నలిస్టుల హక్కులు,సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా కృషి చేస్తాం.అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం అని తెలిపారు.చౌడాపూర్ మండలంలో జర్నలిస్టుల ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ,పాత్రికేయుల సంక్షేమం,హక్కుల పరిరక్షణకు నూతన కమిటీ అంకితభావంతో పనిచేస్తుందని నాయకులు పేర్కొన్నారు.నూతన కమిటీ సభ్యులకు పలువురు పాత్రికేయులు,యూనియన్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## సిద్దాపూర్ డంపింగ్ యార్డు జీవో 641 రద్దు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- నిరవధిక నిరాహార దీక్షలకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్






కొత్తూరు అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి) : సిద్ధాపూర్ గ్రామంలో ఎకో టౌన్ పేరుతో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 641ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మద్దతు తెలిపారు. దీక్షా శిబిరాన్ని సందర్శించి ఉద్యమకారులకు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ విజయ్ హాజరుకాగా, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ... డంపింగ్ యార్డు ఏర్పాటుతో ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, భూగర్భ జలాలకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాల కాలుష్య సమస్యలు ఉన్నాయని, ప్రజలకు నష్టం కలిగించే డంపింగ్ యార్డు ఏర్పాటును ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల అభిప్రాయాలకు గౌరవం ఇచ్చి జీవో 641ను రద్దు చేయాలని, ప్రజల న్యాయమైన పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ రాంబల్ నాయక్, కన్వీనర్ పినపాక ప్రభాకర్, సామాజికవేత్త వనమాల, జేఏసీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సహాయం





శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో మహేష్ రెడ్డి కి ఘన సన్మానం

**పరిగి, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. పాఠశాల భవన నిర్మాణం కోసం 12 టన్నుల ఉక్కును అందించి విద్యా సంస్థ అభివృద్ధికి సహకరించినందుకు ఆయన సేవలను పాఠశాల నిర్వాహకులు ప్రశంసించారు.

ఈ సందర్భంగా కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యాదానం అత్యంత గొప్ప దానమని అన్నారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ కొనసాగుతాయని తెలిపారు. భవన నిర్మాణ పనుల కోసం అదనంగా మరో 8 ట్రిప్పుల ఆర్ఎంసీ కాంక్రీట్‌ను అందజేస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు రాచూరి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చెట్టుకింది సత్యనారాయణ, కార్యదర్శి ఆలూరు వెంకటేశం, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివి



- కోటబాస్పల్లిలో 72వ జయంతి వేడుకలు
- విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అభిమానులు



**తాండూరు అక్టోబర్ 4 ప్రజాజ్యోతి :**

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మంత్రి దివంగత నేత పట్లోళ్ళ ఇంద్రారెడ్డి సేవలు ఎన్నటికీ మరచిపోలేమని ఇంద్రా రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్( సిటీ కేబుల్ ఎండి ) గొటిగా నర్సింహారెడ్డి గుర్తు చేశారు. తాండూరు మండలం కోటబాస్పల్లి గ్రామంలో స్థానిక ప్రజలు అభిమానులు కుటుంబ సభ్యుల మధ్య 72వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ (సిటీ కేబుల్ ఎండి) గొటిగ నర్సింహారెడ్డి (బాబన్న) మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కార్మిక, హోం శాఖ మంత్రిగా సేవలందించి ఎంతోమంది గ్రామీణ పేదల గుండెల్లో గూడు కట్టుకున్న ఆయన సేవలు మరువలేనివి అని చెప్పారు. తాండూరు ప్రాంతంలో నాపరాతి పరిశ్రమలు అధికంగా ఉండడంతో ఇక్కడి ప్రజల జీవనోపాధి కోసం. గని కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి కార్మికుల అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మహా నాయకుడు పి. ఇంద్రారెడ్డి అని కొనియాడారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా ఇంద్రారెడ్డి సతీమణి తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి ప్రజాసేవకు అంకితం అవుతూ ప్రజాభిమానాన్ని కూడగట్టుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గొటిగ రాజశేఖర్ రెడ్డి, ఎల్మకన్న పిఎసిఎస్ డైరెక్టర్ చాకలి నర్సిములు, చాకలి వెంకట్, వీవీ రెడ్డి, బోయిని జగదీష్, గుర్రంపల్లి మధు,కిష్టప్ప,బురానుద్దీన్, ఎండి గౌస్, బోయిని నవీన్, వడ్డే బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ అవకతవకలపై

# ఆధారాలతో మేము సిద్ధం

- మిషనరీ కోసం కాంట్రాక్టర్కు డబ్బు చెల్లించినా చెక్కులకు మీ సమాధానం - మిషనరీ డబ్బులు తీసుకున్న కాంట్రాక్టర్ ఎక్కడ
- ఇచ్చిన చెక్కులు ఎక్కడివి - వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదు - రాజకీయపరంగా ఏ సవాలు కైనా మేము సిద్ధం





**యాలాల్ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి :** పిఎసిఎస్ గోదాం రైస్ మిల్ మిషనరీ అవకతవకలపై అధికారులు సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని దౌలాపూర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... మండల పరిధిలో జరుగుతున్న రాజకీయాలను ప్రతి ఒక్కరు గమనిస్తున్నారన్నారు. ప్రతి వ్యక్తికి ఎవరు నీతిగా నిజాయితీగా పనిచేస్తున్నారో తెలిసునన్నారు. దళిత బంధు విషయంలో మండల పరిధిలోని కొందరు ముఖ్య నాయకులు అవాక్కులు చవక్కులు పేలడం జరిగిందన్నారు. వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత పక్షపాతిగా దళిత బంధు ఇచ్చిన ఘనత వారికే దక్కిందన్నారు. దళిత బంధు మంజూరు చేయడంలో తాను డబ్బులు తీసుకున్నానని అపవాదు మోపారన్నారు. తాను డబ్బులు తీసుకున్నట్లు సాక్షాలతో సహా బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. దళిత బంధు లబ్ధిదారునికి తుఫాన్ వాహనం కొనుగోలు కోసం తాను తన చేతిలో నుండి రెండు లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. తాను ఒకరికి సహాయం చేస్తే గుణమే కానీ ఒకరి దగ్గర చేయి చాచి అలవాటు తనకు లేదన్నారు. ఇసుక అక్రమ రవాణా విషయంలో కొంతమంది నాయకులు తనకు, సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్ కు డబ్బులు అందిస్తామని తెచ్చుకొని తమ సొంతవానికి వాడుకోవడం జరిగిందన్నారు. ఆ పాపపు సొమ్ము తాము తమకు ఇచ్చిన తీసుకునే వారిమి కాదన్నారు. మా పేర్లు చెప్పి డబ్బులు తీసుకున్న నాయకులకు వారి తాహత ఎంతో వారే అర్థం చేసుకోవాలన్నారు. ఆదివారం విజ్ఞతకే వదిలి వేస్తున్నామన్నారు. వినాయక చవితి రోజు చంద్రుని చూస్తే ఏ విధంగా అపవాదులు వస్తాయో ఆ విధంగా తమపై మోపిన నిందలను మంచి మనసుతో స్వీకరించి వారిని మనస్ఫూర్తిగా క్షమిస్తున్నామన్నారు. మండల పరిధిలోని కొన్ని గ్రామపంచాయతీలలో ఉన్న ఇసుక ద్వారా ఆ గ్రామపంచాయతీకి ఆర్థికంగా లాభం చేకూరుతుందన్నారు. తద్వారా ఆ గ్రామపంచాయతీ నిధులతో ఆ గ్రామాన్ని అభివృద్ధి చేస్తారన్నారు. అలాకాకుండా కొందరు నాయకులు పని కట్టుకొని మోరము ఇసుక అక్రమ రవాణాకు తెరతీయడంతో గ్రామపంచాయతీల ఎదుగుదలకు గొడ్డలిపెట్టుగా మారారన్నారు. అధికార పక్షం చేస్తున్న మంచి చెడులను ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతిపక్షంగా ప్రజలు మాకు అందించారన్నారు. ఏ విషయాన్ని అయినా ప్రజల ముందుంచి బంచి చెడులను వారి ద్వారానే నిర్ణయించుకుంటామన్నారు. ప్రతిపక్షంగా మా పని మేము చేస్తూ ఉంటే కొందరు మాపైన అబాండాలు మోపడమే పనిగా పెట్టుకున్నారు అన్నారు. నేను ఎవరికి కూడా ఒక రూపాయి కూడా బాకీ లేనన్నారు. నిజాయితీగా బతకడమే తమస్థాయని దొంగ లెక్కలు చేయడం మీ స్థాయి అన్నారు. ఇన్ని సంవత్సరాలు ప్రజల మీద పడి దోచుకున్నది చాలు అన్నారు. ఇకనైనా పద్ధతి మార్చుకోవాలన్నారు. ప్రజలు మీకు అవకాశం ఇచ్చారన్నారు. ప్రజల కొరకు మీరు పని చేయాలన్నారు. మనందరం ప్రజల కొరకు పని చేయాలిగాని అనవసరమైన రాద్ధాంతాలు చేయడం మానుకోవాలి అన్నారు. ప్రజా సమస్యలను ప్రజల ముందుకు తీసుకురావడం మా బాధ్యత అన్నారు. ఎమ్మెల్యే కు ఈ సందర్భంగా ఒక విషయాన్ని చెప్పదలుచుకున్నామన్నారు. వారు మాట్లాడరని మేము మాట్లాడామని చూడకుండా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు. రాజేశ్వరి మేడం ఎంక్వయిరీ కోసం వచ్చి రికార్డును పూర్తి స్థాయిలో పరిశీలించి తప్పులను రాసి కలెక్టర్కు సబ్మిట్ చేయడం జరిగిందన్నారు. డిపార్ట్మెంటల్ ఎంక్వైరీ వేస్తే దానిని తొక్కి పట్టి ఇప్పటివరకు సాగదీస్తూ పోతున్నారన్నారు. 6 మందికి ఇచ్చిన నోటీసుల వివరాలు తెలుసుకోవడం కోసం మళ్లీ ఎంక్వయిరీ కోసం మళ్లీ వస్తున్నారన్నారు. రిపోర్టు తీసుకున్న తర్వాత దాన్ని నేను పై అధికారులకు పంపించి నెల రోజుల్లో పూర్తిస్థాయి విచారణ జరిగే విధంగా చేస్తామన్నారు. రైతుల పైసలతో నిర్మితమైన గోదాం రైస్ మిల్ రైతులకు ఉపయోగపడకపోతే ఎందుకన్నారు. ఇప్పటికీ మూడు కిస్తులు రైతుల పైసల్ని కట్టడం జరిగిందన్నారు. మిషన్లకు పైసలు ఇవ్వలేదని చెప్తున్నా మాజీ చైర్మన్ మా వద్ద ఉన్న మిషనరీ ల కోసం అందించిన చెక్కులకు సంబంధించి సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 19 రోజులు గడవగానే ఈ చెక్కులు రావడం జరిగిందన్నారు. మరి అవినీతి మా పాలన సమయంలో జరిగిందా లేక మీ పాడిన సమయంలో జరిగిందా గ్రహించాలన్నారు. పిఎసిఎస్ చైర్మన్ పదవి కోసం ఎవరు ఎవరు కాళ్లు మొక్కరో మీకు నాకు తెలుసు అన్నారు. పిఎసిఎస్ వైస్ చైర్మన్ వడ్డే రాములు మాట్లాడుతూ... ఈ మధ్యకాలంనే మిషనరీకి సంబంధించి ఎంతవరకు వచ్చిందని మాజీ చైర్మన్‌ను అడిగితే అడిగితే త్వరలో వచ్చేస్తాయని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ వడ్డే రాములు సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి లాలూ ముదిరాజ్,అరవింద్ రెడ్డి , మాజీ సర్పంచ్ పటేల్ రెడ్డి, మంత్రి వెంకటయ్య దౌలాపూర్ శ్రీనివాస్ యాదవ్ అక్కంపల్లి రాములు అక్కంపల్లి ఉపసర్పంచ్ రవీందర్ పేర్కొంపల్లి సర్పంచ్ నర్సింలు రాసనం రాజు రెడ్డి కృష్ణ గణేష్, శరణభూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న ముద్దం నర్సింహ యాదవ్





**బోయిన్ పల్లి, అక్టోబర్ 4.(ప్రజా జ్యోతి):**

జిల్లా రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ ఎన్నికల్లో డా. ఎస్.ఎం. రాజేశ్వర్ రావు ప్యానెల్‌కు సంబంధం చిన ఎన్నికల ప్రక్రియలో మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పాల్గొని తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెడ్ క్రాస్ సంస్థ ద్వారా కొనసాగుతున్న సేవా కార్యక్రమాలను మరింత బలోపేతం చేసేందుకు అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా ఘన నివాళులు

- ఇంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయ
- డా. మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 04(ప్రజా జ్యోతి):** మాజీ మంత్రి స్వర్గీయ ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఇంద్రారెడ్డి సతీమణి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డితో కలిసి వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, వికారాబాద్ బీఆర్ఎస్ నాయకులు ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇంద్రారెడ్డి ప్రజలకు చేసిన సేవలను వారు స్మరించుకున్నారు. ఆయన ఆశయాలు, ప్రజా సేవా స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో

## కమిటీ సభ్యులకు ఇన్సూరెన్స్ బాండ్ల పంపిణి

- ముఖ్య అతిధిగా పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- ఉప్పల్ ఎమ్మెల్యే చేతుల మీదుగా మీడియా సభ్యులకు అందజేత



**ఉప్పల్, అక్టోబర్ 4, ప్రజాజ్యోతి :** జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లవేళలా తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు వద్దేపల్లి కిషోర్ ప్రధాన కార్యదర్శి ఆనంద నరసింహారెడ్డి ల ఆధ్వర్యం లో గ్రూప్ సభ్యులకు ఇన్సూరెన్స్ బాండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విచ్చేసి ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి పలువురు జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ బాండ్లను ఎమ్మెల్యే చేతుల మీదగా అందజేశారు.

బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఆర్థిక సాయంతో జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులు నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, వారి సంక్షేమం, భద్రతకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహద పడతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.

ఈ కార్యక్రమంలో గుడి మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు,నేర్ధం భాస్కర్ గౌడ్, నాయకులు ఈరెల్లి రవీందర్ రెడ్డి తిరుమలేష్, కొంపల్లి రవీందర్, పల్లె రాజకుమార్ గౌడ్, గడ్డం పాపి రెడ్డి,పిట్టల నరేష్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వద్దేపల్లి కిషోర్, ప్రధాన కార్యదర్శి ఆనంద నర్సింహా రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా సెక్రటరీ సీసా నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ బోడ ప్రవీణ్, ఇడపాక సురేష్, ప్రశాంత్ కమిటీ సభ్యులు వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలో పనిచేసిన వారికి గుర్తింపు

- కోడిచెర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన ఉపాధ్యక్షుడిగా రాహుల్ గౌడ్ ఎన్నిక
- ప్రతి కార్యకర్త సైనికులా పని చేయాలి
- పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి



**కొత్తూరు అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీని కంచుకోటగా మార్చేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కొత్తూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్ పిలుపునిచ్చారు. కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కొడిచెర్ల గ్రామ నూతన ఉపాధ్యక్షుడిగా రాహుల్ గౌడ్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీలో పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని, కాంగ్రెస్ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు పరుస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరవేయాలని వారు కోరారు. నిత్య కృషీవలుడు,అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించి షాద్నగర్ నియోజకవర్గాన్ని ప్రగతి వైపు నడిపిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చూపిన మార్గంలో నడుద్దాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కోడిచెర్ల వార్డ్ సభ్యులు నవీన్, రాఘవేందర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు చందు,కాంగ్రెస్ సినీయర్ నాయకులు బొంతల మోహన్ రెడ్డి,కిట్టు రెడ్డి,పవన్ చారి,శ్రీకాంత్ యాదవ్,మల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి,రఘు,తీగాపూర్ ఉపసర్పంచ్ రాజు, ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీలకు అండగా ఉంటాం..

**హక్కుల సాధన కోసం పోరాడుతాం**
**ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : అంబటి జోజిరెడ్డి**

కరీంనగర్ టౌన్,అక్టోబర్ 4:(ప్రజాజ్యోతి ): ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర సెక్రటరీ అంబటి జోజిరెడ్డి అన్నారు. కరీంనగర్‌లోఆదివారం ఆదివాసీ హక్కుల సాధన సమితి (ట్రైబ్స్) ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన




మాట్లాడారు.ఆదివాసీ లకు భూమి హక్కులు కల్పించడంతో పాటు విద్య, వైద్యం, ఉపాధి, సాగునీరు, మౌలిక వసతులు అందించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. పోడు భూముల రక్షణకు ఆదివాసీ ల తరపున పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.ఆదివాసీలు నిర్వహిస్తున్న కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని అంబటి జోజిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. హక్కుల సాధన కోసం సమిష్టిగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.
ఆదివాసీలకు న్యాయం జరిగే వరకు వారి సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. సమావేశంలో ఆదివాసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆదివాసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీర్ పూర్ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న శఠకోప రామానుజ జియర్ స్వామి

బీర్ పూర్, అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి): జగత్ప్రసిద్ధ తమిళనాడు శ్రీవిల్లిపుత్తూర్ స్వామి మానవాళ మాముని సన్నిధి 23వ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ శఠకోప రామానుజ జియర్ స్వామి వారు ఆదివారం బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానాన్ని సందర్శించారు.






ఆలయానికి విచ్చేసిన జియర్ స్వామి వారికి దేవాలయ అర్చకులు, అధికారులు సాంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారు ఆలయంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జియర్ స్వామి వారు భక్తులకు, ఆలయ సిబ్బందికి తన మంగళాశాసనాలు (ఆశీస్సులు) అందజేశారు.
ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి డి. కిరణ్, దేవాలయ పునరుద్ధరణ కమిటీ (రెనోవేషన్ కమిటీ) చైర్మన్ చీర్నెని శ్రీనివాస్, కమిటీ సభ్యులు మల్లేశం, సురేందర్, సుభాష్ ఉప-సర్పంచ్ ఎనగంటి జితేందర్, దేవస్థాన అర్చకులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతి మరువలేని మహానేత జువ్వాడి రత్నాకర్ రావు

కోరుట్ల, అక్టోబర్ 4 ప్రజాజ్యోతి: ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేసిన మహానేత, స్వర్గీయ మాజీ మంత్రి జువ్వాడి



రత్నాకర్ రావు అని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగారావు కొనియాడారు. రత్నాకర్ రావు 99వ జయంతి సందర్భంగా కోరుట్లలోని ఆయన విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్యతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రత్నాకర్ రావు నిస్వార్థ రాజకీయానికి నిలువెత్తు నిదర్శనమని, కోరుట్ల అభివృద్ధిలో ఆయన పాత్ర మరువలేనిదన్నారు. అనంతరం ఆయన స్మారకార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దమ్మన్నపేటకు నూతన సబ్‌స్టేషన్

రూ.3.23 కోట్లతో 33/11 కేవీ నిర్మాణం

మేడిపల్లి అక్టోబర్ 4 ప్రజా జ్యోతి: దమ్మన్నపేటలో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి టీజీఎన్‌పీడీసీఎల్



పరిపాలనా, సాంకేతిక అనుమతులు మంజూరు చేసింది. రూ.3.23 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టేందుకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.మండలంలో పెరుగుతున్న గృహ, వ్యవసాయ విద్యుత్ డిమాండ్‌కు తోడు దీర్ఘకాలిక ఫీడర్లతో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయి. ఈ సమస్యకు పరిష్కారంగా కొత్త సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. ఇది అందుబాటులోకి వస్తే విద్యుత్ లోడ్ విభజనతో పాటు సరఫరా సామర్థ్యం పెరిగి అంతరాయాలు తగ్గే అవకాశం ఉంది. సబ్‌స్టేషన్ మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రతిపాదనలు చేశారు. మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క, ఆది శ్రీనివాస్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# దాడి చేసిన తర్వాతే అధికారులు స్పందిస్తారా?

**కోరుట్ల కాలువగడ్డలో గుంపులు గుంపులుగా వీధి కుక్కలు**
**బైక్‌లు, వాహనదారులపై దాడికి యత్నం.. భయాందోళనలో స్థానికులు**
**చిన్నారులు, వృద్ధులు రోడ్లపైకి రావాలంటేనే జంకుతున్న పరిస్థితి**
**సమస్య కనిపిస్తున్నా పట్టించుకోని మున్సిపల్ యంత్రాంగం?**

కోరుట్ల, అక్టోబర్ 4 ప్రజాజ్యోతి: కోరుట్ల పట్టణంలోని కాలువగడ్డ ప్రాంతంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలువగడ్డ పరిసర ప్రాంతాల్లో గుంపులు గుంపులుగా సంచరిస్తున్న వీధి కుక్కలు రోడ్లపై వెళ్లే ప్రజలను వెంబడిస్తూ, ముఖ్యంగా బైక్‌లు, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారిపై దాడికి ప్రయత్నిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో ప్రజలు రోడ్లపై సంచరించాల్సిన పరిస్థితి నెలకొంది.

**– గుంపులుగా తిరుగుతున్న కుక్కలు:**

కాలువగడ్డ ప్రాంతంలోని ప్రధాన రహదారులు, అంతర్గత వీధుల్లో వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఒక్కసారిగా వాహనాల వెంట పరుగులు తీయడం, మొరుగుతూ వాహనదారులను భయభ్రాంతులకు గురిచేయడం, కొన్నిసార్లు దాడికి ప్రయత్నించడం వంటి ఘటనలు జరుగుతున్నాయని వారు పేర్కొంటున్నారు.కుక్కల నుంచి తప్పించుకునే ప్రయత్నంలో వాహనదారులు వేగంగా వాహనాలు నడపడం లేదా



అకస్మాత్తుగా బ్రేకులు వేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వీధుల్లో వెలుతురు తక్కువగా ఉండటంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని అంటున్నారు.

**– ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?:**

వీధి కుక్కల సమస్య కొత్తది కాదని, పలుమార్లు ప్రజలు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని స్థానికులు వాపోతున్నారు.ఏదైనా వ్యక్తిపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన తర్వాతే అధికారులు స్పందిస్తారా? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన అంశంలో అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత హడావుడిగా స్పందించడం కంటే, ప్రమాదం జరగకుండా ముందుగానే చర్యలు తీసుకోవడం మేలని ప్రజలు పేర్కొంటున్నారు.

> **కోరుట్ల పట్టణంలోని కాలువగడ్డ ప్రాంతంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలువగడ్డ పరిసర ప్రాంతాల్లో గుంపులు గుంపులుగా సంచరిస్తున్న వీధి కుక్కలు రోడ్లపై వెళ్లే ప్రజలను వెంబడిస్తూ, ముఖ్యంగా బైక్‌లు, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారిపై దాడికి ప్రయత్నిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో ప్రజలు రోడ్లపై సంచరించాల్సిన పరిస్థితి నెలకొంది.**

**– చిన్నారులు, వృద్ధుల పరిస్థితి ఏమిటి?:**

కాలువగడ్డ ప్రాంతంలో చిన్నారులు, వృద్ధులు, మహిళలు తరచూ రాకపోకలు సాగిస్తుంటారు. వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతుండటంతో పిల్లలను ఒంటరిగా బయటకు పంపేందుకు తల్లిదండ్రులు భయపడుతున్నారని స్థానికులు చెబుతున్నారు.
ఉదయం, సాయంత్రం వేళల్లో నడకకు వెళ్లే వృద్ధులు సైతం కుక్కల బెడద కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంటున్నారు.
ఒకవైపు కుక్కల గుంపులు, మరోవైపు వాహనాల రాకపోకల మధ్య ప్రజలు అప్రమత్తంగా వెళ్లాల్సి వస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు.



**– మున్సిపల్ యంత్రాంగం ఎప్పుడు మేల్కొంటుంది?:**

ప్రజలకు ఇబ్బంది కలుగుతున్నా మున్సిపల్ అధికారులు తగిన స్థాయిలో స్పందించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టణంలో వీధి కుక్కల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.కాలువగడ్డ ప్రాంతంలో కుక్కల గుంపులు సంచరిస్తున్న విషయం అధికారుల దృష్టికి వెళ్లిందా? వెళ్లి ఉంటే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

**– ఫిర్యాదుల కోసం ఎదురు చూడాలా?:**

ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యను పరిష్కరించేందుకు ప్రతి చిన్న ఘటన తర్వాత ఫిర్యాదులు రావాల్సిన అవసరం లేదని స్థానికులు అంటున్నారు. సమస్య తీవ్రతను అధికారులు స్వయంగా గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.
ఒక ప్రాంతంలో కుక్కల గుంపులు పదేపదే సంచరిస్తుంటే అక్కడ ప్రత్యేక చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజలకు భరోసా కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**– ప్రజల డిమాండ్ ఒక్కటే.. భద్రత కల్పించాలి:**

కాలువగడ్డ ప్రాంతంలో వీధి కుక్కల బెడదను నియంత్రించేందుకు మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకముందే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.మున్సిపల్ అధికారులు ఇకనైనా మొద్దు నిద్ర వీడి ప్రజల సమస్యపై దృష్టి సారించాలి. కుక్కల దాడిలో ఎవరికైనా ప్రాణనష్టం లేదా తీవ్ర గాయాలు జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ముందుగానే చర్యలు తీసుకోవాలి" అని స్థానికులు కోరుతున్నారు.

**– అధికారులు స్పందిస్తారా.. లేక ఏం చేస్తారో చూద్దాం!**

కోరుట్ల కాలువగడ్డ ప్రాంతంలో వీధి కుక్కల బెడదపై మున్సిపల్ అధికారులు ఇకనైనా స్పందిస్తారా? సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడతారా? లేక ప్రజలకు ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాతే మేల్కొంటారా? అనేది వేచి చూడాల్సిందే.
ప్రజల భద్రతకు సంబంధించిన ఈ సమస్యపై మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కాలువగడ్డ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

**– ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకోవాలి**
**సామాజిక కార్యకర్త హస్సన్ అహ్మద్**



కాల్వగడ్డ చౌరస్తా వద్ద వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతూ వాహనదారులను వెంబడిస్తున్నాయి. ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ప్రమాదం జరగక ముందే మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుని ప్రజలకు భద్రత కల్పించాలి.

## ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల కు సన్మానం

వేములవాడ,అక్టోబర్,4:ప్రజాజ్యోతి. ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాలలో భాగంగా స్థానిక పద్మశాలి సంఘంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి



సంటి మహేష్ గారి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు క్రాంతి కుమార్ గారి ఆదేశాల మేరకు కార్మికులకు సన్మానం చేయడం ఆనందంగా ఉంది అన్నారు పట్టణ అధ్యక్షులు శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వేములవాడ ను స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ముందంజలో ఉంచిన ఘనత మన వేములవాడ మున్సిపల్ కార్మికులకు దక్కింది వారిని గౌరవంగా సన్మానించడం మనకు గొప్పతనం అని వారిని కొనియాడారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచానికే అగ్రనేతగా నిలుస్తున్న నరేంద్ర మోడీ గారి పుట్టినరోజు వేడుకలు గత నెల 17 నుంచి ఈ నెల 17 దాకా రాష్ట్ర పార్టీ



పిలుపు మేరకు సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది ఈ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు మున్సిపల్ కార్మికులను సన్మానించుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ కుమ్మరి శంకర్ సీనియర్ నాయకులు సంటి అంజిబాబు చిక్కుడు మల్లేశం కటకం శ్రీనివాస్ సగ్గు రాహుల్ బుర్రమనిష్ తదితరులు పాల్గొన్నారు

## గిరిజన సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వినోద్ నాయక్

కొడిమ్యాల,అక్టోబర్ 04,(ప్రజాజ్యోతి): మండలంలోని గంగారం తండాకు చెందిన గుగులోత్ వినోద్ నాయక్ జగిత్యాల జిల్లా గిరిజన సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. జిల్లా గిరిజన సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గంలో ఆయనకు కీలక





బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా వినోద్ నాయక్ మాట్లాడుతూ గిరిజన సర్పంచుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఆయన నియామకంపై గంగారం తండా, కొడిమ్యాల మండలానికి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## కనగర్తికి కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు

**- రూ.2.70 కోట్లతో నిర్మాణానికి అనుమతులు**

కోనరావుపేట,అక్టోబర్.04 (ప్రజాజ్యోతి): కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి నూతన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరైంది. ఈ మేరకు తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్



NORTHERN POWER DISTRIBUTION COMPANY OF TELANGANA LIMITED
CORPORATE OFFICE : WARANGAL

ABSTRACT

TGNPDCL/WGL – Proposal for erection of 33/11KV Substation at Kanagarthy (V) in Konaraopet (M) of Vemulawada Division of Operation Circle Rajanna Sircilla – Administrative Approval and Technical Sanction under T&D – Orders issued

N.O.O (CE/Projects) Ms.No.605 Dt.03.10.2026

Read the following:-

(1) N.O.O. Cs Ms No 461, Dt 07.01.2013

ORDER:

1. It is reported from the field that the consumers of Kanagarthy are getting more number of interruptions due to lengthy loaded feeders because of increasing in loads, day to day demand and loads are increasing day by day.
2. In view of the above, it is proposed for erection of 33/11KV Substation at Kanagarthy (V) in Konaraopet (M) of Vemulawada Division of Operation Circle Rajanna Sircilla with a provision of 1x5.0MVA Power transformer and 3 Nos. 11KV feeders namely Kanagarthy, Gollapally and Express feeders.
3. After careful consideration, TGNPDCL accords administrative approval and technical Sanction for the above proposal for erection of 33/11KV Substation at Kanagarthy (V) in Konaraopet (M) of Vemulawada Division of Operation Circle Rajanna Sircilla for an amount of Rs.2,70,81,000/- (Rupees Two Crores Seventy Lakhs Eighty One Thousand only)
4. The proposal envisages the following

| Sl. No. | Name of the proposed 33/11KV Substation | Mandal | Constituency/ Division/ Circle/ District | Sub station (Nos.) | Proposed 33KV line (KM) (in & Out) | Proposed 11 KV line (KM) | Switch yard and civil (Rs. in Lakhs) | 33KV line (Rs. in Lakhs) | 11KV lines (Rs. in Lakhs) | Cost of the Substation (Rs. in Lakhs) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Kanagarthy | Konaraopet | Vemulawada Vemulawada Rajanna Sircilla Rajanna Sircilla | 1 | 4.50 | 2.50 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| | | | | | | | | | Total | 270.81 |

Contd

2

5. The expenditure is chargeable to T&D/S I Account
6. This order issued with the concurrence of Director/Finance/TGNPDCL

(BY ORDER AND IN THE NAME OF TGNPDCL/WARANGAL)

Sd/-
KARNATI VARUN REDDY, IAS
CHAIRMAN AND MANAGING DIRECTOR
TGNPDCL/WARANGAL

(టీజీఎన్ పీడీసీఎల్) పరిపాలనా, సాంకేతిక అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం రూ. 2 కోట్ల 70 లక్షల 81 వేల అంచనా వ్యయంతో ఈ సబ్ స్టేషన్‌ను నిర్మించనున్నారు. కనగర్తి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో విద్యుత్ వినియోగం రోజురోజుకూ పెరుగుతుండటం, దీర్ఘకాలిక ఫీడర్ల కారణంగా తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతుండటంతో నూతన సబ్ స్టేషన్ అవసరాన్ని అధికారులు గుర్తించారు.
పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రతిపాదన మేరకు ఈ సబ్ స్టేషన్ మంజూరైనట్లు తెలిసింది. ఈ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తై అందుబాటులోకి వస్తే కనగర్తి పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. తరచూ ఎదురవుతున్న విద్యుత్ అంతరాయాలకు చెక్ పడడంతో పాటు గృహ, వ్యవసాయ అవసరాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందనుంది. కాగా సబ్ స్టేషన్ మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌లకు కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, సింగిల్ విండో చైర్మన్లు బొమ్మెన భాస్కరరావు ,చేపూరి గంగాధర్ గుప్తా, కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## సీనియర్ వైద్యుడు డాక్టర్ మల్లారెడ్డికి పరామర్శ

రాయికల్, అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి) గ్రామీణ వైద్యుల సంఘం సీనియర్ వైద్యుడు డాక్టర్ తీగుళ్ల మల్లారెడ్డి ని, గ్రామీణ వైద్యుల సంఘం మాజీ మండల అధ్యక్షుడు ఈదుల లక్ష్మణ్‌కుమార్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి బోగ రాము ఆదివారం పరామర్శించారు.



ఇటీవల అనారోగ్యానికి గురైన డాక్టర్ మల్లారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కాలంలో డాక్టర్ మల్లారెడ్డి చేసిన సేవలు, ఉద్యమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న తీరును గుర్తు చేసుకున్నారు. గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఆర్ఎంపీ, ఎన్టీ యూనియన్ ఎల్లప్పుడూ ఆయనకు అండగా ఉంటుందని తెలిపారు. డాక్టర్ మల్లారెడ్డి త్వరగా కోలుకుని తిరిగి ప్రజలకు వైద్య సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

## కొలనూరు సింగిల్ విండో చైర్మన్ కు ఘన సన్మానం

కోనరావుపేట,అక్టోబర్.04 (ప్రజాజ్యోతి): కోనరావుపేట మండలం కొలనూరు సింగిల్ విండో సహకార సంఘం నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బొమ్మన భాస్కర్‌రావును ఘనంగా సన్మానించారు. ఆదివారం గ్రామంలో రైతు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బొమ్మన భాస్కర్‌రావును శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం చైర్మన్ భాస్కర్‌రావు మరింతగా కృషి చేయాలని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సహకార సంఘం ద్వారా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పల నాగభూషణం, రైతు కమిటీ అధ్యక్షుడు భూమయ్య, వార్డు సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్లు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# వార్డుల పరిశుభ్రతే ప్రధాన లక్ష్యం రెహానా కమల్



**సత్తుపల్లి అక్టోబర్04(ప్రజా జ్యోతి)** వార్డుల పరిశుభ్రతే ప్రధాన ప్రధాన లక్ష్యంగా,మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో విరాట్ నగర్ లో రోడ్డు కు ఇరువైపులా మొక్కలు పెరగడంతో గమనించిన మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ ఆదివారం జెసిబి సహాయంతో పూర్తిగా మొక్కలను తొలగించి, పరిశుభ్రపరిచినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఎన్నుకొని గెలిపించారు కాబట్టి వార్డులను పరిశుభ్రంగా ఉంచాలని, సమస్యలు లేని మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని, ఏ సమస్య ఉన్న కచ్చితంగా తీరుస్తామని వివరించారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు గుడ్లూరు రవి,రాజు,విజయ్ ఉన్నారు.

# గడప గడపకు సంక్షేమ ఫలాలు

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్,సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- 216 మంది లబ్ధిదారులకు రూ. 1,02,51,000 విలువ గల సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన మంత్రి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక శ్రీ శ్రీ సర్కిల్ వద్ద గల తన నివాసంలో ఖమ్మం రూరల్, ఎదులాపురం మునిసిపాలిటీ పరిధిలోని 216 మంది లబ్ధిదారులకు ఒక కోటి 2 లక్షల 51 వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఇందులో ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 51 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 70 మంది, ఖమ్మం రూరల్ మండలం పరిధిలోని 95 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని,పేదల కన్నీళ్లు తుడవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు వైద్య ఖర్చుల భారం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధిని వేగంగా అందిస్తున్నామన్నారు. అలాగే ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి పథకం ఎంతో ఆసరాగా నిలుస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చర్యలు చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు జిల్లా కమిటీలో
# మధిర ఉపాధ్యాయులకి కీలక పదవులు

- జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆర్ రంగారావు
- జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా ఆర్ బ్రహ్మారెడ్డి





**మధిర ప్రజాజ్యోతి** పిఆర్ టియు జిల్లా కమిటీలో మధిరకు చెందిన ఉపాధ్యాయులకు కీలక పదవులు లభించాయి. ఆదివారం ఖమ్మంలో పిఆర్ టియు జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో మధిర మండలం జడ్.పి.హెచ్.ఎస్ నిదానపురం హైస్కూల్లో పనిచేస్తున్న ఆర్ రంగారావు జిల్లా ప్రధాన కార్యదర్శిగా యుపిఎస్ ఖమ్మంపాడు పనిచేస్తున్న ఆర్ బ్రహ్మారెడ్డి అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. వీరిద్దరూ రెండేళ్ల పాటు ఈ పదవుల్లో కొనసాగుతారు. మధిర మండల ఉపాధ్యాయులు ఆర్ రంగారావు ఆర్ బ్రహ్మారెడ్డిలకు పిఆర్టియు జిల్లా కమిటీలో సముచిత స్థానం ఇవ్వటం పట్ల పిఆర్టియు మధిర మండలశాఖ మధిర ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయులు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## కామంచికల్ రోడ్డు ప్రమాద బాధిత
# కుటుంబాలకు అండగా నిలిచిన మంత్రి పొంగులేటి

- తీర్థాలలో మూడు కుటుంబాలకు పరామర్శ





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఇటీవల వ్యవసాయ కూలి పనులకు వెళ్లి వస్తుండగా.. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కామంచికల్ గ్రామానికి చెందిన దొంతుసరుపు భారతమ్మ నివాసానికి వెళ్లి రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు రూ. 25 వేలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే...ఆ ప్రమాదంలో గాయపడిన మరో 11 మంది కూలీలకు రూ. 5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులోనూ ఈ కుటుంబాలకు తన వంతు సహకారం అందిస్తూ.. ఉండగా నిలుస్తానని అభయం ఇచ్చారు. తీర్థాల గ్రామంలో: ఇటీవలి కాలంలో వివిధ కారణాలతో చనిపోయిన బానోత్ శాంత, ఎస్ కే. అశ్వాన్, శీతల నాగరాజు ఇళ్లకు వెళ్లి.. వారి చిత్రపటాల వద్ద మంత్రి పొంగులేటి నివాళులర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమాల్లో..: కాంగ్రెస్ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు ప్రతాపనేని రఘు, బోడా వెంకన్న, కిరణ్ కుమార్ నాయక్, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# శబరి నిలయానికి దాతల అండ



**చర్ల, అక్టోబర్ 04:(ప్రజా జ్యోతి):** వనవాసీ కళ్యాణ పరిషత్‌కు దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని, పేద విద్యార్థుల విద్యాభివృద్ధిలో భాగస్వాములు కావడం అభినందనీయమని వనవాసీ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత అన్నారు.నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలానికి చెందిన జితేంద్ర ట్రేడర్స్ యజమాని జితేంద్ర మహాజన్ తన కుమార్తె, దంత వైద్యురాలు డాక్టర్ యోగితా మహాజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని చర్లలో వనవాసీ ఆధ్వర్యంలో ఈ ఏడాది నూతనంగా ప్రారంభించిన శబరి బాలికా నిలయానికి వంట సామగ్రి అందించారు. అలాగే కొమరం భీం, శబరి విద్యార్థి నిలయాల్లోని విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శబరి బాలికా నిలయ కార్యదర్శి బందా స్వరూపరాణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆశాలత మాట్లాడుతూ సుదూర ప్రాంతమైన ఖానాపూర్‌లో నివసిస్తున్న జితేంద్ర మహాజన్ చర్లలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యార్థి నిలయం అవసరాలను గుర్తించి సహాయం అందించడం సంతోషకరమన్నారు. దాతల సేవాభావాన్ని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది ముందుకు వచ్చి పేద విద్యార్థుల చదువులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.వనవాసీ సంస్థలు ప్రధానంగా దాతల సహకారంతోనే కొనసాగుతున్నాయని ఆమె తెలిపారు. బాలికల విద్య కోసం తెలంగాణలోనే తొలి విద్యార్థి నిలయాన్ని చర్లలో ఏర్పాటు చేసినట్లు తెలుపుతూ దీనికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.విద్య ఉంటేనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమవుతుందని, కష్టపడి చదివినప్పుడే ఉన్నత స్థాయికి చేరుకోగలరని ఆశాలత అన్నారు.ఈ కార్యక్రమంలో కొమరం భీం విద్యార్థి నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, శబరి నిలయ కమిటీ సభ్యులు పోలిన రమాదేవి, గొప్ప విజయలక్ష్మి, బుటారి సుజాత, నిలయ ప్రముఖులు వరలక్ష్మి, సంతోష్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏమి కొనేటట్టు లేదు.. ఏమి తినేటట్టు లేదు..

- ఇష్టానికి ధరలు పెంచి దోచుకుంటున్న వ్యాపారులు నిత్యావసర సరళ నియంత్రణ స్థిరీకరణ ఎక్కడ? మౌనంగా రోదిస్తున్న సామాన్య మధ్య తరగతి ప్రజలు. ఆకాశానికి ఎక్కిన చక్కర..





**నేలకొండపల్లి, అక్టోబర్ 4 ప్రజా జ్యోతి:** ఎమి కొనేటట్టు లేదు... ఏమి తినేటట్టు లేదు... బచ్చులో... లచ్చన్న... అంటూ సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం వాపోతున్న పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా నిత్యవసర వస్తువుల ధరలు సైతం అనూహ్యంగా పెరిగిపోతున్న నేపథ్యంలో జనం విలవిల్లాడేలా చేస్తుంది. బహిరంగ మార్కెట్లో వ్యాపారులు విచ్చలవిడిగా దోచుకుంటున్న పట్టించుకున్న నాధుడే లేకపోయాడు. వ్యాపారి చెప్పిందే క్వాలిటీ చెప్పిందే ధర, ముఖ్యంగా బియ్యం మొదలుకొని పప్పుల వరకు పామాయిల్ మొదలుకొని వేరుశెనగ, నువ్వుల నూనెల వరకు మార్కెట్లో ఏ క్షణానికి ఏ ధర ఉటుందో ఎవరికీ అంతుపట్టని పరిస్థితి. పప్పుల విషయానికి వస్తే = గ్రేడ్ ధర వ్యాపారుల ఇష్టానికి నిర్ణయం అయిపోతాయి. తూనికలు, కొలతలు మోసాలకు అనివార్యంగా బలపుతున్న ప్రజానీకం పప్పు దినుసుల క్వాలిటీ విషయంలో కూడా తీవ్రంగా మోసపోతున్నారు. = క్వాలిటీ చెక్ చేయాల్సిన ఒక శాఖ ఎక్కడ పనిచేస్తుందో లేదో కూడా ఎవరికీ తెలియని పరిస్థితి. కిలో కందిపప్పు నంబర్ వన్ రకం అని = చెప్పి రూ.140కి ఒక దుకాణం యజమాని వద్ద తీసుకుంటే అదే నెంబర్ వన్ పేరు చెప్పి మరో దుకాణ యజమాని అదే కిలో కందిపప్పు రూ.120కి విక్రయిస్తున్న పరిస్థితి. ఇందులో నెంబర్ వన్ ఏదో అర్థం కాక కొనుగోలు దారులు అశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. బియ్యం ధరలైతే అంతు పట్టలేని పరిస్థితి. 25 కిలోల బియ్యం బస్తా ధర రూ. 1150 నుంచి మొదలుకొని రూ.1600 వరకు క్వాలిటీ బ్రాండ్ పేర్లు చెప్పి వ్యాపారులు దోచుకుంటున్నారు. ఆయిల్ ప్యాకెట్ల వ్యాపారం అయితే మరీ దారుణం ప్యాకెట్ పై ఆర్ఎంపీ ధర రూ.175, రూ.185, రూ.195 ఇలా ముద్రించి ఉంటే సదరు నూనె ప్యాకెట్ రూ.155, రూ.165. రూ.175 చొప్పున విక్రయాలు కొనసాగి స్తున్నారు. ఆదికూడా 900 ఏంఎల్ ఉన్న ప్యాకెట్లు మాత్రమే, పామాయిల్ ధర సైతం వేరుశనగ, నువ్వుల నూనె, రిఫైన్డ్ అయిల్ ధరలతో పోటీపడుతున్న పరిస్థితి. అధికార యంత్రాంగం ధరల నియంత్రణ జోలికి పోకపోవడం ప్రభుత్వం ధరల స్థిరీకరణ ఊసేత్త కపోవడం వల్ల వ్యాపారులు తమ ఇష్టానికి దోచుకుంటున్నారు. ఇక చక్కెర విషయానికొస్తే ఒక కేజీ 90 రూపాయల నుంచి వంద రూపాయలు వరకు పలుకుతున్న చక్కర టీ తాగడానికి జింకుతున్న ప్రజలు రోజుకు రూ. లక్షల మొత్తంలో విక్రయాలు సాగించే దుకాణాదారులు కొనుగోళ్లకు బిల్లులు ఇచ్చే పరిస్థితి లేనేలేదు. కొన్ని దుకాణా దారులు జవాబు దారితనం లేకుండా ప్రింట్ అయిన మరునాటికి చెరిగిపోయేలా ముద్రించబడే బిల్లులు ఇస్తారు అంటే ఆ వ్యాపారుల అసలైన టర్నోవర్ తెలుసుకోవడం గగనమే. జీఎస్టీ శాఖ కూడా అవేమి పట్టించుకున్న దాఖలాలు లేనేలేవు. ఈ పరిణామాలన్నీ సామాన్య, మధ్యతరగతి జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందన చెప్పక తప్పదు, ఇప్పటికైనా అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిస్థితులపై అధ్యయనం చేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సామాన్య తిరగతి ప్రజలు కోరుతున్నారు.

# మత్స్య సొసైటీ నుంచి ముగ్గురు శాశ్వతంగా తొలిగింపు

- 314 మంది సభ్యులను తొలిగించే కుట్రకు ఆజ్యంపోస్తున్నారు
- సంఘం పై తప్పుడు ఆరోపణల పై న్యాయపోరాటం చేస్తా
- చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక అధ్యక్షుడు మహ్మద్ ఖాసిం



**నేలకొండపల్లి, అక్టోబర్ 4 ప్రజా జ్యోతి:** చెరువుమాధారం మత్స్య సొసైటీ సంఘం వ్యతిరేక కార్యలాపాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యులను సంఘం నుంచి శాశ్వతంగా తొలిగిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు మహ్మద్ ఖాసిం పేర్కొన్నారు. ఆదివారం సంఘం డైరెక్టర్లతో కలిసి విలేకర్ల సమావేశం ను నిర్వహించారు. ఇటీవల సంఘం పై, తన వ్యక్తిగతంగా అసత్య ఆరోపణలు చేసి తన ప్రతిష్ట ను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కోట్యా నాయక్ తన వ్యక్తిగత స్వాలభం కోసం తప్పుడు . ప్రచారం చేస్తున్నారని అన్నారు. చెరువు శిఖం కంటే ఎక్కువ గా 314 మంది సభ్యులు ఉన్నారని వారిని తొలిగించాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయటం సబబు కాదన్నారు. సొసైటీ ని నమ్ముకుని జీవించే వారి పొట్ట కొట్టటం ఎంత వరకు సబబు అన్నారు.. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించారని...ఎన్నికలలో తమ పాలకవర్గం ఎన్నికైనట్లు తెలిపారు. పాలకవర్గం ను రద్దు చేయాలని కోరటం అవగాహన రాహిత్యం అన్నారు. చేపల వేట విషయంలో పాలకవర్గం ఎక్కడా కూడ అవకతవకలకు పాల్పడలేదన్నారు. సభ్యుల నుంచి రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు వసూలు చేశారని ఆరోపణలు చేయటం సిగ్గుచేటు అన్నారు. కొత్త సభ్యుల చేర్చుకున్నది తాను అధ్యక్షుడుగా ఉన్న సమయం కాదన్నారు. నా కుటుంబం పై వ్యక్తిగత ఆరోపణలు చేయటంను తీవ్రంగా ఖండిస్తూ వారి పై పరువు నష్టం దావా వేయనున్నట్లు తెలిపారు. సొసైటీ కి విరుద్ధంగా వ్యహరిస్తూ... తీవ్ర నష్టం చేస్తున్న పాల్తీయా కోట్యా, తేజావత్ శ్రీను, యడవల్లి సైదులు లను సంఘం నుంచి శాశ్వతంగా తొలిగించాలని సంఘం ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా వీరి పై న్యాయ పోరాటం చేస్తామన్నారు. 314 మంది మత్స్యకారుల జీవితాలతో ఆడుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో సొసైటీ ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, డైరెక్టర్స్ బోయిన బలరాం, బీ.శేషయ్య, యం.కోటేశ్వరరావు, కె.తిరపయ్య లు ఉన్నారు.

# మణుగూరు ఆర్టీసీలో కూటమి హవా..!

- ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో త్రిముఖ కూటమి
- ప్రధాన సంఘాలుగా ఎస్ డబ్ల్యూ ఎఫ్, టీ ఎమ్ యూ, ఐఎన్టీయూసీ
- కూటమి గెలుపే లక్ష్యంగా అధికార వ్యూహం
- క్యాంపు ఆఫీస్‌లో ఆర్టీసీ నేతలతో మంతనాలు...! 241 ఓట్లపై కన్ను
- కార్మిక సంక్షేమమే అజెండా..
- ఆర్టీసీ సంఘాలకు ఎమ్మెల్యే పాయం దిశానిర్దేశం







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి /మణుగూరు. అక్టోబర్ 4, ప్రజాజ్యోతి** ఆర్టీసీ యూనియన్ ఎన్నికలు ఈ నెల 9న జరిగే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మణుగూరు డిపోలో మూడు ప్రధాన సంఘాలు ఎస్ డబ్ల్యూ ఎఫ్, టీ ఎమ్ యూ, ఐఎన్టీయూసీ కూటమిగా ఏర్పడ్డాయి. ఇందులో భాగంగా ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆర్టీసీ కూటమి నాయకులతో కీలకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్టీసీ ఎన్నికలు ఉద్దేశించి మాట్లాడుతూ మణుగూరు డిపో పరిధిలో 241 మంది ఓటర్లు ఉండగా, కూటమి గెలుపునకు చేపట్టాల్సిన ప్రచారం, సమన్వయం, కార్యాచరణపై దృష్టి పెట్టాలన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలు, సంక్షేమం, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం యూనియన్ నేతలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే కార్మికులకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ డిపో సెక్రటరీ చారీ, ఎస్ డబ్ల్యూఎఫ్, డిపో సెక్రటరీ బి.రాములు నాయక్, టీ ఎమ్ యూ నేత తాటి సుధాకర్, పీఎస్ రెడ్డి, ఆర్.ఎమ్ రెడ్డిలతో పాటు కూటమి నాయకులు, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

# రైతులకు 24 గంటల విద్యుత్ అందించాలి

- బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు



**చర్ల, అక్టోబర్ 04:(ప్రజా జ్యోతి):** తెలంగాణలో రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీంతో రైతులు మానసికంగా కుంగిపోతున్నారని చర్ల మండల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు ఆరోపించారు. వెంటనే రైతులకు 24 గంటల విద్యుత్ అందించి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రైతులు, ప్రజలు, విద్యుత్‌పై ఆధారపడి జీవించే కార్మికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 24 గంటల విద్యుత్ సరఫరా చేసిందని దొడ్డి తాతారావు తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తూ వ్యవసాయ రంగానికి అండగా నిలిచిందన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద రూ.15 వేలు, కౌలు రైతులకు కూడా రైతు భరోసా అందిస్తామని ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించిందని విమర్శించారు. గతంలో రైతులకు అందిన 24 గంటల విద్యుత్‌ను కూడా ప్రస్తుతం సక్రమంగా అందించడం లేదని ఆరోపించారు.విద్యుత్ సరఫరాలో అంతరాయాల కారణంగా రైతులు తమ పంట పొలాలకు సకాలంలో నీరు అందించలేకపోతున్నారని తెలిపారు. గతంలో అవసరమైన సమయంలో పొలాలకు నీరు పెట్టుకునే అవకాశం ఉండేదని, ప్రస్తుతం విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు.ఈ సందర్భంగా మొగళ్లపల్లి గ్రామానికి చెందిన రైతు నేదూరి సత్యనారాయణను విద్యుత్ సమస్యలపై వివరణ కోరగా, విద్యుత్ కోతలతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం 7 గంటలకు విద్యుత్ సరఫరా ప్రారంభించి సాయంత్రం 5 గంటలకు నిలిపివేస్తున్నారని, మధ్యలో పలుమార్లు విద్యుత్ అంతరాయం ఏర్పడుతోందన్నారు. దీంతో రోజుకు రెండు ఎకరాల పంటకు కూడా పూర్తిస్థాయిలో నీరు అందించలేకపోతున్నామని తెలిపారు. విద్యుత్ సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేస్తే ఎల్‌సీ (లైన్ క్లియరెన్స్) కావాలని చెబుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు.విద్యుత్ ప్లాంట్లకు నాణ్యమైన బొగ్గు సరఫరా చేయకపోవడం వల్ల విద్యుత్ ఉత్పత్తి తగ్గుతోందని దొడ్డి తాతారావు ఆరోపించారు. 130 కేవీ విద్యుత్ లైన్లు భద్రాచలం, వెంకటాపురం ప్రాంతాలకు దూరంగా ఉండటంతో కూడా కొన్ని సాంకేతిక సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం విద్యుత్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి రైతులకు నిరంతర విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితులు ఇలాగే కొనసాగితే రైతులు పంటలు పండించుకోలేక, ప్రజలు తాగునీటి సమస్యలను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించాలని, లేనిపక్షంలో రైతుల తరఫున పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని దొడ్డి తాతారావు హెచ్చరించారు.

# నమాజ్ చేసుకుంటానని లేచాడు

మొదటిపేజీ తరువాయి..

కొంత సమయానికే ఒమన్‌కు చెందిన కో-పైలట్ హమామ్ అల్-హమ్మామి తాను నమాజ్ చేసుకుంటానంటూ సీట్లోంచి లేచాడు. అతడి మాటలు నమ్మిన కెప్టెన్ స్మిత్ మచ్చర్ తాను మాత్రం విమానాన్ని నడపడంపైనే ఫోకస్ చేశారు. సరిగ్గా నాలుగు నిమిషాల తర్వాత, వెనుక నుంచి స్మిత్ తలపై దాడి జరగడంతో అసలేం జరుగుంతో అర్థంకాక షాకయ్యాడు తనపై కో పైలట్ హమామి గొడ్డలితో ఊహించని విధంగా దాడి చేశాడని తెలిపారు. కో పైలట్ హమామి చేసిన దాడితో.. విమానానికి ఏదో పెద్ద ప్రమాదం జరిగిందేమో అని మొదట పైలట్ స్మిత్ మచ్చర్ భావించారు. కానీ వెంటనే మరో వేటు పడటంతో వెనుక ఉన్న కో పైలట్ హమామ్ అల్ హమామి దాడి చేస్తున్నాడని గ్రహించారు. తీవ్ర రక్తస్రావంతో కళ్లు మైకం కమ్ముతున్నట్లు, స్పృహ కోల్పోతున్నట్లు అనిపించినా ఆయన ధైర్యసాహసాలు ప్రదర్శించారు. హఠాత్ పరిణామంతో విమానం వేగంగా కిందికి పడిపోతుండటాన్ని గుర్తించిన కెప్టెన్ స్మిత్ అప్రమత్తం అయ్యారు. విమానంలో ఉన్న వారికి ఏం కాకూడదని, వారిని ఎలాగైనా కాపాడాలని కంగారు పడినట్లు తెలిపారు. ఎలాగైనా ప్రయాణికులను కాపాడాలనే భావించిన స్మిత్ మచ్చర్ తాను హనుమాన్ చాలీసాను పఠించారు. కోపైలట్ ను అడ్డుకుంటూనే అతికష్టం మీద కాక్‌పిట్ తలుపు వైపు పాకారు. తలుపు నాబ్‌ను తిప్పి ఓసారి తెరిచినా కో-పైలట్ హమామి డోర్ బలవంతంగా మూసేశాడు. పైలట్ స్మిత్‌ను సైతం కింద పడేసి మరోసారి దాడికి యత్నించాడు. ఆ క్షణంలో స్పృహ కోల్పోతే కనుక విమానంలో ఉన్న 174 మంది చనిపోతారని భావించిన స్మిత్ మచ్చర్ తన చివరి శ్వాస వరకు ఎలాగైనా సరే పోరాడాలని నిర్ణయించుకున్నారు. శరీరం సహకరించకపోయినా తాను సర్వశక్తులూ ఒడ్డి మరీ.. రెండోసారి కాక్‌పిట్ తలుపును తెరిచినట్లు స్మిత్ మచ్చర్ వెల్లడించారు. బయట వేచి చూస్తున్న ప్రయాణికులు, సిబ్బంది వెంటనే లోపలికి వెళ్లి అసలేం జరిగిందో గుర్తించారు. హమామి చేసిన దారుణాన్ని వెంటనే అందరికీ అర్థమయ్యేలా చెప్పారు. దాంతో దాడి చేసిన కో పైలట్‌ను ప్యాసింజర్స్, సిబ్బంది సెకన్ల వ్యవధిలో బంధించడంతో పరిస్థితి కంట్రోల్ లోకి వచ్చింది. దాంతో 9/11 తరహా ఉగ్రదాడిని అడ్డుకున్నారు. అనంతరం డ్యూటీలో లేని మరో పైలట్ ఫ్లై దుబాయ్ విమానాన్ని సౌదీ అరేబియాలోని తబుక్ ఎయిర్‌పోర్టులో సురక్షితంగా ల్యాండ్ చేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కో పైలట్ హమామ్ అల్-హమామీ తాను తప్పు చేసినట్లు విచారణలో అంగీకరించాడు. విమానాన్ని కూల్చివేయాలని ముందుగానే భావించానని, ప్లాన్ ప్రకారంమే ప్రార్థన అని నాటకమాడి కెప్టెన్ స్మిత్ మచ్చర్ దృష్టి మళ్లించి దాడి చేశానని ఒప్పుకున్నాడు. తనకు చావంటే ఏ భయం లేదని, అందుకే ఈ పని చేసినట్లు చెప్పుకొచ్చాడు నిందితుడు హమామి. అయితే ఒక్కడే ఈ దారుణానికి పాల్పడ్డాడా, లేక దీని వెనుక ఏమైనా ఉగ్రదాడ కుట్ర కోణం ఉందా అని దర్యాప్తు కొనసాగుతోంది. అయితే అతడి సోషల్ మీడియా పోస్టుల్లో, ఫొటోల్లో కొందరు ఉగ్రవాదుల, టెర్రరిస్టు గ్రూపుల లింక్స్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అంతర్జాతీయ ఉగ్రవాదులతో గానీ, ఇరాన్‌తో ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణంలోనూ ఇజ్రాయెల్, సౌదీ అరేబియా బృందాలు దర్యాప్తు చేస్తున్నాయి. నిందితుడు హమామి యూఏఈలో జన్మించగా.. అతడి తండ్రి ఒమన్ పౌరుడు. తల్లి సిరియా జాతీయురాలు అని అధికారులు గుర్తించారు. ఫ్లైదుబాయ్‌లో చేరడానికి ముందు అతడు సిరియా, ఒమన్, మొరాకో దేశాల్లో ఉండేవాడు. సిరియా అంతర్యుద్ధ సమయంలో ఉగ్రవాదం వైపు ఆకర్షితుడై ఉండొచ్చుననే కోణంలోనూ దర్యాప్తు కొనసాగుతోంది.

# ఎస్ఎల్‌బీసీలో క్లిష్ట దశను దాటాం

మొదటిపేజీ తరువాయి..

జర్మనీ నుంచి అక్టోబర్ చివరికి లోకోమోటివ్ రానుందని, దీంతో టన్నెల్‌లో తవ్విన మట్టిని వేగంగా బయటకు తరలించే అవకాశం ఉంటుందని తెలిపారు. గతంలో 48 గంటలు పట్టిన నిర్మాణ సైకిల్ ప్రస్తుతం 20--24 గంటలకు తగ్గిందని, దాన్ని సుమారు 10 గంటలకు తగ్గించి పనుల వేగం పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. మే--జూన్ 2028 నాటికి టన్నెల్-1 బ్రేక్‌త్రూ పూర్తి చేసి జూన్ 2028 నాటికి నీటిని అందించేలా పనులు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పనులు కొనసాగించాలని సూచించారు. ఎస్ఎల్బీసీ సొరంగం పనులు మళ్లీ వేగం పుంజుకుంటున్నాయి. గతంలో జరిగిన ప్రమాదం అనంతరం కొంతకాలం నిలిచిపోయిన పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొద్ది నెలల క్రితం తిరిగి ప్రారంభించింది. టన్నెల్ పనులను పూర్తి చేయడంలో వేగంతో పాటు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించిన విషయం తెలిసిందే. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. సైన్యంలో సొరంగాల నిర్మాణంలో పనిచేసిన నిపుణుడు కల్నల్ పరీక్షిత్ మెహ్రా వీటిని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. సొరంగం




పనులు వేగవంతం చేసేందుకు అత్యాధునిక త్రీఆర్మ్ బూమర్ యంత్రాన్ని రంగంలోకి దించారు. జపాన్ నుంచి సుమారు రూ.15 కోట్ల వ్యయంతో ఈ యంత్రంను తీసుకొచ్చారు. ఇప్పటివరకు సొరంగం ఎగువ, దిగువ భాగాల్లో వేర్వేరుగా తవ్వకాలు చేపట్టాల్సి వచ్చేది. త్రీఆర్మ్ బూమర్ అందుబాటులోకి రావడంతో ఒకేసారి పూర్తి భాగాన్ని తవ్వే అవకాశం ఏర్పడింది. సుమారు 10 మీటర్ల వ్యాసంతో సొరంగం తవ్వే సామర్థ్యం ఈ త్రీఆర్మ్ బూమర్ యంత్రానికి ఉంది. గత ఐదారు నెలల్లో సొరంగం తవ్వకాల పనులు అవుట్‌లెట్ వైపు సుమారు 450 మీటర్లు, ఇన్‌లెట్ వైపు 250 మీటర్ల కలిపి సుమారు 700 మీటర్లు ముందుకు సాగినట్లు ప్రాజెక్టు బృందం ఈ సమీక్షలో మంత్రికి వివరించింది. మొత్తం 43.968 కిలోమీటర్ల ప్రధాన సొరంగం పనులు సుమారు 79 శాతం పూర్తయ్యాయని, మరో 9.1 కిమీల మేర తవ్వకాలు మిగిలున్నాయని వివరించింది. సొరంగం పనులకు నేతృత్వం వహిస్తున్న భారత సైన్యానికి చెందిన సొరంగ నిర్మాణ నిపుణుడు కల్నల్ పరీక్షిత్ మెహ్రా ఇన్‌లెట్ వద్ద ఎదురైన పరిస్థితులను వివరించారు. సొరంగంలో మరో ప్రమాదం జరగకుండా తొలి నెలల్లో తవ్వకాల వేగాన్ని ఉద్దేశపూర్వకంగానే తగ్గించినట్లు తెలిపారు.
ప్రస్తుతం రెండు వైపులా కలిపి రోజుకు సుమారు ఎనిమిది మీటర్ల మేర పురోగతి నమోదవుతోందని ప్రాజెక్టు బృందం తెలిపింది. అవుట్‌లెట్ వద్ద మూడు డ్రిల్లింగ్ భుజాలున్న బూమర్ యంత్రం ఇప్పటికే పని చేస్తోందని, ఇన్‌లెట్ వద్ద కూడా ఇదే తరహా మరో యంత్రం అక్టోబరులో అందుబాటులోకి రానుందని పేర్కొంది. జర్మనీ నుంచి తెప్పిస్తున్న రైలు ఇంజన్ (లోకోమోటివ్) అక్టోబరు నెలాఖరుకు చేరుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీని వినియోగంతో తవ్విన రాళ్లు, మట్టిని వేగంగా బయటకు తరలించవచ్చని, తద్వారా ఒక్కో దఫా పనికి పట్టే సమయం తగ్గుతుందని వివరించారు. సుమారు 7.1 కిమీల పొడవున్న టన్నెల్-2లో సుదీర్ఘ విరామం తర్వాత లైనింగ్ పనులు తిరిగి ప్రారంభమైనట్లు తెలిపారు. అవసరమైన యంత్రాలను సమకూర్చాలని మంత్రి ఉత్తమ్ ఈ సందర్భంగా ఆదేశించారు.

# గిరిజన సహకార సంస్థలో "వివక్ష"

## కాసులకు కక్కుర్తి పడుతున్న అధికారులు.. ఉన్నతాదికారుల శోకాజ్ నోటీసులు, ఆదేశాలు బేఖాతరు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని గిరిజన సహకార సంస్థ లో అధికారులు ఉద్యోగుల పట్ల వివక్ష చూపుతున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వె ల్లువెత్తుతున్నాయి. కాసుల కు కక్కుర్తి పడి పెద్ద మొత్తం లో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ఉన్నతాధికా రుల ఆదేశాలు, ఉత్తర్వులు సైతం బే ఖాతరు చేస్తూ వాటిని చెత్తబుట్టలో పడేస్తున్న ట్లు పెద్ద ఎత్తున




ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి. అర్హులకు మొండి చేయిచూ పుతూ అనర్హులకు పెద్దపీ ట వేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక ఇంచార్జి గా ఉన్న ఒక ఉన్నతాధికారి సం స్థను మొత్తం గుప్పిట్లో పెట్టు కుని తన ఆధిపత్యాన్ని చా టుకుంటున్నట్లు తెలుస్తోం ది. ఆ అధికారి తనకు ఉన్న అధికారం తో ఉన్నతాది కా రులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అవినీతి అక్రమా ల ఆరోపణలు ఎదుర్కొంటు న్న వారికి పెద్దపీట వేస్తూ ఎ లాంటి మచ్చలేని వారికి అ న్యాయం చేస్తున్నారని బహి రంగంగా ఉద్యోగస్తులు ఆరో పిస్తున్నారు. ఇచ్చోడ గిరిజ న సహకార సంస్థ బ్రాంచ్ లో గతంలో మేనేజర్ గా పని చే సిన గులాబ్ సింగ్ గత స ర్పంచ్ ఎన్నికల సమయం లో కోడ్ ఉల్లంగించి నేరడి గొండలో కొందరు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలి సి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జా దవ్ ను కలిసి నాయకులతో పాటు పార్టీ కండువా కప్పుకున్నారు. కొందరు నాయకు లు అధికారులకు ఫిర్యాదు చేయడం, జిసిసి చైర్మన్ గా ఉన్న సీతారాం ఆయనపై చ ర్యలు తీసుకోవాలని ఉన్న తాధికారులకు సిఫారసు చే శాడు. దీంతో అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చే శారు. మూడు రోజుల్లోగా సమాధానమివ్వాలని నో టీసులో పేర్కొన్నారు. ఈ నో టీసుకు సక్రమంగా సమా ధానం ఇవ్వని కారణంగా ఆయనపై సస్పెన్షన్ వేటు వే యాల్సి ఉండగా కేవలం బ దిలీ చేసి చేతులు దులుపు కున్నారు. ఉట్నూర్ డివిజ నల్ మేనేజర్ కార్యాలయా నికి అటాచ్ చేస్తూ బదిలీ చే శారు. మేనేజర్ స్థానంలో నే ఆయనను కొనసాగించారు. అనతి కాలంలోనే అక్కడి నుంచి జన్నారం బ్రాంచ్ కు మేనేజర్ గా బదిలీ చేశారు. అప్పటికే ఇద్దరు ఆది వాసి గిరిజన ఉద్యోగులు అక్కడ పదోన్నతి కోసం వేచి చూ స్తున్నారు. అర్హులైన ఆదివా సి తెగకు చెందిన వారికి మే నేజర్ పోస్ట్ ఇవ్వాల్సి ఉండ గా రీమార్క్ ఉన్న గులాబ్ సింగ్ కు తిరిగి అదే స్థానం కల్పించడం పట్ల పలు అ నుమానాలు వ్యక్తం అవుతు న్నాయి. అంతేకాకుండా గు లాబ్ సింగ్ ను మళ్లీ అనతి కాలంలో నే ఆదిలాబాద్ బ్రాంచ్ మేనేజర్ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చే శారు. గత కాలం నుంచి ఆ దివాసి ఉద్యోగులై న పెం దూర్ జంగు, కొట్నాక్ జం గులకు పదోన్నతి కల్పిస్తూ ఈ మేనేజర్ గా అవకాశం కల్పించాల్సి ఉండగా వారికీ కాదని రిమార్క్ ఉన్న గులా బ్ సింగ్ కు పనిష్మెంట్ ఇవ్వాల్సింది పోయి అదే స్థా నం ను మళ్లీ కల్పించడం ప ట్ల పలు అనుమానాలు వ్య క్తం మవుతున్నాయి. ఆది వాసి గిరిజన ఉద్యోగులకు తీరని అన్యాయం జరిగింద ని వారు ఆరోపిస్తున్నారు. గులాబ్ సింగ్ పై శాఖ పర మైన చర్యలు తీసుకోవాలని ఉట్నూర్ డివిజన్ మేనేజర్ కు రాష్ట్ర ఉన్నతాదికారి నుంచి ఆదేశాలు కూడా వ చ్చినట్లు తెలిసింది. గులాబ్ సింగ్ మేనేజ ర్ పై చర్యలకు అప్పటి సంస్థ చైర్మన్ కొట్నా క్ తిరుపతి కూడా సిఫార్సు చేసినట్లు తెలిసింది. తక్షణ మే ఆ మేనేజర్ పై చర్యలు తీసు కోవాలని ఉట్నూర్ డివిజనల్ మేనేజర్ కు సం స్థ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండి) నుంచి షోకాస్ నోటీసులు జారీ అయినట్లు తెలిసింది. అయితే వాటిని తుంగలో తొక్కిపెట్టి సంస్థ ఎండికి ఏ మాత్రం సమాచారం లేకుం డానే గులాబ్ సింగ్ ను ఉ ట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అ ధికారితో ఆదిలాబాద్ కు బ దిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా సిరికొండ డి ఆర్ డిపోకు చెందిన మహి ళా సేల్స్ మెన్ మహిళా ఉ ద్యోగి ఆమె విధులు భర్తతో కొనసాగిస్తుండగా అనేక పి ర్యాదులు వెళ్లినా వాటిని కప్పిపుచ్చినట్లు తెలిసింది. సేల్స్ మేన్ భర్త ఆ నందరా వు బియ్యం కొరకు వచ్చిన ఒక ఆదివాసీ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా లైంగిక దాడికి య త్నించినట్లు ఫిర్యాదులు వె ళ్లడంతో సిరికొండ పోలీస్ స్టేషన్ లో కేసుసైతం నమో దయింది. దీనిపై ఆదివాసి సంఘాల్లో పెద్ద ఎత్తున దు మారం లేవడం వల్ల భా ర్య కు బదులుగా భర్త విధులు నిర్వహించడం పట్ల ఆ మె ను తక్షణమే విధుల నుండి తొలగిస్తున్నట్లు అప్పట్లో అ ధికారులు ప్రకటించారు. అ యినప్పటికీ అవి కేవలం ప్ర కటనకే పరిమితమయ్యా యి. తిరిగి యధావిధిగా ఆ మెను అనతి కాలంలోనే ఇతర ప్రాంతానికి బదిలీ చే సి అదే పోస్టులో కొన సాగి స్తున్నారు. ఆమె పై సస్పెన్ష న్ వేటు వేయాల్సి ఉండగా ఎలాంటి చర్యలు తీ సుకో కుండా యధావిధిగా వి ధు లు అప్పగించడం పట్ల పలు అను మానాలు వ్యక్తం అవు తున్నాయి. ఇటీవల ఆదిలా బాద్ కు చెందిన ఓఆదివాసి గిరిజన తెగకు చెందిన వ్యక్తి మెస్రం ఇస్తారి ఆదిలాబాద్ బ్రాంచి లో మేనేజర్ గా కొన సాగుతుండగా ఆయన పై కక్ష గట్టి ఓ ప్రవేటు కేసులో ఇరికించి ఏ మాత్రం ఆల స్యం చేయకుండా విధుల నుంచి తప్పించి సస్పెండ్ చేసినట్లు తెలిసింది. ఇటీ వల ఓ ఉన్నతాధికారి సం స్థను తప్పుదోవ పట్టించి గి రిజన వసతి గృహాలకు, పా టశాలలకు సంస్థ ద్వారా నకిలీ కారం పొడి సరఫరా చేయించి లక్షలాది రూపా యలు దండుకున్నాడని పెద్ద ఎత్తున ఆరోపణలు వే ళ్ళు వెత్తాయి. అంతేకా కుం డా ఈ ఘటన పై ఆదివాసి గిరిజన సంఘాలు పెద్ద ఎ త్తున ఆందోళనకు సిద్ధం అ యి ఆ ఉన్నతాది కారి పై చ ర్యలకు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ సంస్థ ఎండి మూడు రోజుల్లోగా సమా ధానమివ్వాలని షో కాస్ నో టీసులు జారీ చేశారు. ఇప్పటివరకు కూడా ఆ అధికారి శోకాజ్ నోటీసులకు




ఇప్పటి వరకు కూడా ఎలాంటి స మాధానం పంపనట్లు తె లి సింది. సంస్థలో లంబాడా-ఆదివాసి ఉద్యోగుల మధ్య వివక్ష పెద్ద ఎత్తున కొనసాగి స్తున్నట్లు ఆరోపణలు ఉన్నా యి. ఆదివాసి గిరిజనులకు చెందిన ఉద్యోగులకు పదో న్నతులు కల్పించడంలో వి వక్ష చూపుతున్నారని, లం బాడ తెగలకు చెందిన ఉ ద్యోగులకు తక్షణమే పదో న్నతులు కల్పిస్తూ ఉద్యోగం లో ఎలాంటి రీమార్కులు వచ్చినా వెసులుబాటు క ల్పిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఏళ్ల తరబడి ప దోన్నతుల కోసం ఎదురు చూస్తున్న ఆదివాసి గిరిజన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించలేకపోతున్నారని ఆరోపిస్తున్నారు. తక్షణమే పాలకులు, ఉన్నతాధి కారు లు ఈ గిరిజన సహకార సం స్థపై దృష్టి సారించాలని, వె ల్లువెత్తుతున్న ఆరోపణ ల పై నిగ్గు తేల్చాలని కోరుతు న్నారు.

# గిరిజన సహకార సంస్థలో జరుగుతున్న వివక్ష, అవినీ తి, అక్రమాలపై తక్షణ మే విచారణ జరిపించండి

## బాధ్యులపై తక్షణమే చర్య లు తీసుకోవాలి

## ఆదివాసి సంక్షేమ ఫరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నైతం బాలు

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 4, (ప్రజా జ్యోతి)

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని ఉట్నూర్ డివిజన్ గిరి జన సహకార సంస్థలో జరు గుతున్న వివక్ష, అవినీతి, అ క్రమాలపై విచారణ జరిపిం చి బాధ్యులపై తక్షణమే చ ర్యలు తీసుకోవాలని ఆది వాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నైతం బా లు డిమాండ్ చేశారు. ఆది వారం ఆయన స్థానికంగా వి లేకరులతో మాట్లాడుతూ గి రిజన సహకార సంస్థలో వి చ్చలవిడిగా అవినీతి అక్ర మాలు జరుగుతున్నా యని అంతేకాకుండా ఆదివాసీ, లంబాడా ల మధ్య వివక్ష కూడా పెద్ద ఎత్తున జరుగు తుందని ఆయన పేర్కొన్నా రు. ఇటీవల జాదవ్ రమేష్ , మేనేజర్ జిసిసి ఇచ్చోడ, ఆ త్రం తిరుపతి జూనియర్ అ సిస్టెంట్ ఇచ్చోడ ప్రభుత్వ అ ధికారులు ప్రభుత్వానికి వ్య తిరేకంగా బి.ఆర్.ఎస్ ఎ మ్మెల్యే తోపాటు బుగ్గారం గ్రామం నేరకొండ మండలం లో ఆన్ డ్యూటీ లో ఉంటూ ఓ ప్రైవేట్



కార్యక్రమంలో అ నాధికారంగా పాల్గొన్నారని, ఇది పొలిటికల్ ప్రోగ్రామ్, అ ఫిషియల్ (ప్రభుత్వ) ప్రో గ్రా మ్ కాదని, విధి నిర్వహ ణ లో ఉన్న ఉద్యోగులు ప్రో గ్రా మ్ లో పాల్గొనడం చట్ట వి రుద్ధం అని అన్నారు. గతం లో రాథోడ్ గులాబ్ సింగ్ మే నేజర్ జిసిసి ఇచ్చోడ ఇ లా గే అనదికార కార్యక్రమంకు హాజరైనందుకు కోట్నాక్ తి రుపతి జిసిసి చైర్మన్ ఎండి కి ఫిర్యాదు చేశారని, అ తని పై కేవలం బదిలీ వేటు మా త్రమే వేశారని అన్నారు. శా ఖ పరమైన క్రమ శిక్షణ చ ర్యలు లేనందున ఎండి జిసి సి హైదరాబాద్ మరో రిపో ర్టు అడిగారని, దానికి గాను డిఎం జిసిసి ఉట్నూర్ జి. సందీప్ కుమార్ ఆ నివేదిక పంపకుండా తొక్కి పెట్టారని ఆరోపించారు. డబ్బులకు కక్కృతి పడి జీసీసీ లో విచ్చ లవిడిగా మార్చంట్ల నుండి, ఇటు మేనేజర్ల నుండి విచ్చ లవిడిగా లక్షల కొద్ది పర్సం టేజ్ లు దొరుకుతున్నాయి కాబట్టి తన యొక్క మాతృ సంస్థ అయిన హార్టికల్చర్ డి పార్ట్మెంట్ కి తక్కువ సమ యం ఇచ్చి జిసిసి వదలడం లేదని ఆరోపించారు. లంబా డా ఉద్యోగస్తులు పై హెడ్ ఆ ఫీస్ నుంచి ఏదైనా విచార ణ రిపోర్ట్ అడిగితే కేవలం లంబాడా తెగ వారిని ఉన్న ది లేనట్టు, లేనిది ఉన్నట్టు తప్పుడు రిపోర్ట్, తప్పుడు సమాచారం ఇవ్వడంలో ఇ ప్పుడున్న డిఎం సందీప్ కు మార్ ప్రతిభావంతుడని వి మర్శించారు. ఇంతకు ముం దు కొట్నాక్ తిరుపతి చైర్మన్ జిసిసి హైదరాబాద్ డి ఆర్ డిపో నిత్యావసర సరుకుల దుకాణం సిరికొండ, సొసైటీ ఆఫీస్ ఇచ్చోడ లో ఒక తోటి గిరిజన అమ్మాయిపై అత్యా చారం యత్నం డిపోలో జరి గిందని, దీంతో పోలీస్ స్టేష న్లో కేసు నమోదు కూడా అయిందని అన్నారు. హైద రాబాద్ లో ఇప్పుడున్న బి. సంతోష్ ( ఐ ఏఎస్) వైస్ చై ర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గిరి జన సహకార సంస్థ హైద రాబాద్, ప్రాజెక్టు ఆఫీసర్ ఐటిడిఏ ఉట్నూర్ కి విచా రణ రిపోర్టు అడిగారని, దా నికి గాను విచారణ అధి కారిగా డి.ఎం జి సిసి ఉ ట్నూర్ సందీప్ కుమార్ ను నియమించి తక్షణమే నివే దిక పంపాలని ఆదేశించగా డబ్బులకు కక్కృతి పడి ఆ ని వేదికను పంపకుండా తుం గలో తొక్కి పెట్టినారని అ న్నారు. ఇచ్చోడ సొసైటీ పై మూడుసార్లు వచ్చిన ఫిర్యా దుల పై ఏమాత్రం స్పందిం చకుండా చర్యలు తీసుకోక పోవడం ఇప్పుడున్న డిఎం ఉట్నూర్ బాధ్యుడని అ న్నారు. గతంలో ఉన్న జి. ఎం. వి సీతారాం సేమ్ లం బాడ కులం కావడంతో కేవ లం బదిలీ మాత్రం చేశారని, ఇలాంటి సంఘటనలు ఇ ప్పటికీ ఇచ్చోడ సొసైటీ లో జరగడం ఇది రెండవసారి అని పేర్కొన్నారు. శాఖ పర మైన క్రమశిక్షణ చర్యలు లే ని కారణంగానే ఇలాంటి సం ఘటణ లు తిరిగి జరుగు తున్నాయని అన్నారు.
జీసీ సీలో బయట ఆ ఫీసర్స్ డ బ్బులకు కక్కుర్తి పడి దాదా పు నాలుగు సంవత్సరాలు కొనసాగుతున్నారని, ఒక అధికారికి మా అంటే మూ డు సంవత్సరాలు కానీ జీసీ సీలో దొరుకుతున్నటు వంటి కోట్ల రూపాయల కమిషన్ కోసం పైరవీలు చేసుకొని వారి మాతృ శాఖ హార్టికల్చ ర్ ను నామమాత్రంగా చూ స్తూ ఇన్చార్జి గా జిసిసిని వదలడం లేదని ఆరోపించా రు. ఇచ్చోడ బ్రాంచి మెనేజ ర్ జాదవ్ రమేష్ తన సతీ మణి గతంలో రెండుసార్లు బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గా మోర్ఖండి, గులాబ్ తాండ బజార్హత్నూర్ మండల్ లో ఎన్నికై పరిపాలించారని, ఇ టీవల జరిగిన సర్పంచ్ ఎ న్నికల్లో ఓడిపో యారని, మ ళ్లీ రాజకీయంగా జడ్పిటిసి, ఎంపీటీసీ టికెట్ కోసం బి ఆ ర్ ఎస్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో సత్ సంబంధా లు పెంచుకోవడం కోసం అ ది కూడా డ్యూటీ టైం లో అ నదికార కార్యకలాపాలలో పాల్గొంటు న్నారని ఆరోపిం చారు. వీరిపై శాఖ పరమైన క్రమశిక్షణ, చట్ట రీత్యా చర్య లు తీసుకోవాలని కోరారు.

## 12 ఏళ్లు పూర్తి చేసుకున్న మన్ కీ బాత్..

2014 అక్టోబర్ 3న విజయదశమి పర్వదినాన ప్రారంభమైన ఈ కార్యక్రమం 2026 అక్టోబర్ 3 నాటికి 12 వసంతాలు పూర్తి చేసుకుంది. 2026 సెప్టెంబర్ 27న ప్రసారమైన ప్రసంగంతో ఈ కార్యక్రమం 138 ఎపిసోడ్లను విజయవంతంగా ముగించింది. రాజకీయ నినాదాలు, ఎన్నికల ప్రచారాలకు ఆస్కారం లేకుండా కేవలం పౌరుల విజయాలు, స్థానిక సేవలు, పర్యావరణ పరిరక్షణ వంటి సామాజిక అంశాలను ప్రధాన వేదికగా ఎంచుకోవడమే దీని ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో జల సంరక్షణ ఎప్పుడూ ఒక ప్రధాన అంశంగా కొనసాగుతోంది. 2016 నుంచే రాజస్థాన్, గుజరాత్ వంటి నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో సాంప్రదాయ మెట్ల బావుల (స్టెప్‌వెల్స్) పునరుద్ధరణను ప్రధాని ప్రస్తావించారు. జాలోర్‌లో స్థానికులు శ్రమదానం, చందాలతో పూడుకుపోయిన పురాతన బావులను బాగు చేసుకోవడం, అలాగే ఉదయ్‌పూర్‌లో యువత కలసి 'సుల్తాన్ కీ బావ్డీ'ని పునరుద్ధరించిన తీరును మోదీ శ్లాఘించారు. జైసల్మేర్‌లో మహిళల బృందం కేవలం ఒక



గంటలోనే 25,000 మొక్కలు నాటడం, అంతరించిపోతున్న 'గోడవాన్' (గ్రేట్ ఇండియన్ బస్టర్డ్) పక్షుల సంరక్షణ గురించి వివరిస్తూ పర్యావరణ పరిరక్షణను ఒక ప్రజా ఉద్యమంగా మార్చారు. 2026 ప్రారంభంలో ప్రసారమైన ఎపిసోడ్లలో ఆజంగఢ్‌లో తమ్సా నది పునరుజ్జీవనం, పన్నాలో అటవీ గార్డు జగదీష్ ప్రసాద్ మూలికా మొక్కలపై చేపట్టిన అధ్యయనం, యువ అథ్లెట్లు గురీందర్‌వీర్ సింగ్, అనిమేష్ కుజూర్‌ల ప్రతిభను దేశానికి పరిచయం చేశారు. అంతేకాకుండా కేరళకు చెందిన పది నెలల చిన్నారి ఆలిన్ షెరిన్ అబ్రహం మరణానంతరం ఆమె తల్లిదండ్రులు అవయవదానం చేసి చూపిన ఔదార్యాన్ని 131వ ఎపిసోడ్‌లో ప్రస్తావించి సామాజిక స్పృహను చాటారు. కేవలం పార్లమెంటు, ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితం కాకుండా పొలాలు, పాఠశాలలు, గ్రామాల నుంచి దేశ నిర్మాణం జరుగుతుందని 'మన్ కీ బాత్' నిరూపించింది. ఆకాశవాణి, దూరదర్శన్‌తో పాటు డిజిటల్ మీడియా ద్వారా దేశ నలుమూలల ప్రజల చిన్న చిన్న ప్రయత్నాలను జాతీయ స్థాయి ఉద్యమాలుగా తీర్చిదిద్దుతూ ఈ ప్రయాణం సాగుతోంది.

# భూమి కోసం ఆగిన పేద గుండె..!

మొదటిపేజీ తరువాయి..

అప్పుడు ప్రభుత్వం 4 ఎకరాల భూమి ఉన్నట్లు గుర్తించారు అధికారులు. కానీ ఇప్పుడు ఎలాంటి భూమి లేనట్లు అధికారులు రికార్డులు చూయిస్తున్నారు. ఈ విషయంపై తన కొడుకు కోడలు పలుమార్లు ఎమ్మార్వో ఆఫీస్ కు ఆర్డిఓ ఆఫీస్ కు తిరిగారు. మాభూమి చూయించండి సార్ అని ఎంత మొరపెట్టుకున్న అధికారులు పట్టించుకోవడం లేదు ఈ విషయంపై మనస్థాపానికి గురైన యాదయ్య రాత్రి గుండెపోటుతో మరణించారు యాదయ్య మరణానికి కారణం అధికారుల నిర్లక్ష్యమే అని తను ఎన్నోసార్లు భూమి విషయమై బాధపడి బాధపడి అన్నం తినక గుండె పగిలి చనిపోయాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు... ఈ విషయంపై గ్రామస్తులు కూడా అధికారుల నిర్లక్ష్యం వల్లే యాదయ్య మృతి చెందినట్లు గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. షాబాద్ ఎమ్మార్వో ఆర్ఐ ఇద్దరు కుమ్మక్కై పేద ప్రజల భూమిని ఉన్న వాళ్లకు




లేనట్టుగా లేని వాళ్లకు ఉన్నట్టుగా చూయించారని ఆరోపిస్తున్నారు.. అలా చూయించినట్లు తమ దగ్గర ఆధారాలు ఉన్నట్టు గ్రామస్తులు తెలుపుతున్నారు... ఆర్ఐ విజయ్ కుమార్ తన బంధువుల పేర్లను కూడా ఈ భూమిలో ఉన్నట్లు చూయిస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు లేనిపక్షంలో మరికొన్ని ప్రాణాలు పోయే అవకాశం ఉన్నట్లు గ్రామ సర్పంచ్ తెలుపుతున్నాడు... ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి నిజమైన రైతులకు భూమిని కేటాయించాలని గ్రామస్తులు కోరుతున్నారు... యాదయ్య మృతితో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. భూమి సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేడుకుంటున్నారు...

# ఉక్రెయిన్‌పై రష్యా దాడి

ఉక్రెయిన్‌లోని భారతీయ ఫార్మా కంపెనీపై రష్యా డ్రోన్లతో దాడికి పాల్పడింది. సుమీ నగరంలోని భారత్‌కు చెందిన 'కుసుమ్ గ్రూప్' నడుపుతోన్న ఫార్మా ప్లాంట్‌పై జరిగిన ఈ దాడిలో ఒకరు ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలంలో భారీగా పొగలు అలుముకున్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఈ దాడి కారణంగా ప్లాంట్ ప్రధాన భవనం చాలా వరకు ధ్వంసమైందని, మృతులు, గాయపడిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. భారతీయుడైన రాజీవ్ గుప్తా ఆధ్వర్యంలో నడుస్తున్న కుసుమ్ గ్రూప్.. 1994లో దేశంలో తయారయ్యే ఔషధాలను ఉక్రెయిన్‌కు ఎగుమతి చేసే డిస్ట్రిబ్యూటర్‌గా ప్రారంభమైంది. 2002 నాటికి ఇతరుల ఉత్పత్తుల పంపిణీ నిలిపివేసి, సొంత బ్రాండ్లను మార్కెటింగ్ చేయడం ప్రారంభించింది. ఆ తర్వాత తయారీ రంగానికి విస్తరించి భారత్‌లో తొలిసారి 2007లో ప్లాంట్ ప్రారంభించింది. తర్వాత 2009లో ఉక్రెయిన్‌లోని సుమీలో ఫ్యాక్టరీ ఏర్పాటు చేసింది. అనంతరం భారత్‌లో మరో రెండు తయారీ కేంద్రాలను ప్రారంభించింది. ఈ సంస్థ 50కి పైగా జెనరిక్ ఉత్పత్తులను తయారు చేస్తూ ఉక్రెయిన్, ఉజ్బెకిస్థాన్, కజకిస్థాన్, ఫిలిప్పీన్స్ వంటి 9కి పైగా దేశాలలో విక్రయిస్తోంది. తమది 'భారతీయ మూలాలు ఉన్న ఉక్రెయిన్ కంపెనీ'గా కుసుమ్ గ్రూప్ చెప్పుకుంటుంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధ సమయంలోనూ సేవలు అందించిన ఈ సుమీ ప్లాంట్... తాజా దాడి వల్ల తీవ్రంగా దెబ్బతింది. ఈ దాడిలో దాదాపు రూ. 400 కోట్లకు పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు. ఇటీవల కొద్ది నెలల నుంచి అత్యంత వేగవంతమైన, చవకైన జెట్-పవర్డ్ ప్లాట్‌ఫామ్‌తో కూడిన 'షాహీద్' డ్రోన్లతో ఉక్రెయిన్‌పై రష్యా దాడులు చేస్తోంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967